ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 37, పేజీలు : 10+4 వెల : 6.50

కొత్త భవనంలోకి అమెరికా కాన్సులేట్ 3లో
త్రిపుర సిఎంగా రెండోసారి మాణిక్ సాహా ప్రమాణం 5లో

# కవితకు నోటీసు

## లిక్కర్ స్కాంలో కదులుతున్న డొంక

## నేడు ఢిల్లీలో విచారణకు రావాలని ఇడి ఆదేశం

## దీక్ష కారణంగా తేదీ మార్చాలని కోరిన కవిత..

## అంగీకరించిన ఇడి, 11కు మార్పు

## తాజా పరిణామాలపై తెలంగాణలో ఉత్కంఠ



బుధవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో కవిత

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బుధవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సిబిఐ ఎఫ్ఐఆర్‌లో నిందితురాలిగా వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీచేసి గురువారం నాడు ఢిల్లీలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కాగా తనకు ఈడీ నుంచి తాఖీదులు అందిన మాట నిజమేనని వెల్లడించిన కవిత గురువారం నాడు విచారణకు రాలేనని, ముందస్తు షెడ్యూల్‌వల్ల ఈ నెల15వ తేదీ తరువాత ఎప్పుడైనా విచారణకు ≫2

## హస్తిన చేరిన కవిత

### రేపు దీక్షకు రెడీ

### ఆందోళన వద్దు.. పార్టీ అండగా ఉంటుంది: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి8:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. కవితతో మాట్లాడేందుకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు బయట మీడియా ప్రతినిధులు ఎదురుచూశారు. మీడియా అడిగినప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్న ≫2



# ఇక కేంద్రంపై ముమ్మర పోరాటం

## పార్టీ శ్రేణులకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం

## రేపు బిఆర్ఎస్ విస్తృత కార్యవర్గ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** తాజా పరిస్థితులపై చర్చించేందుకు బిఆర్ఎస్ ఈనెల 10న సమావేశం కానుంది. పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ,శాసనసభా పక్షం,రాష్ట్ర కార్యవర్గం సంయుక్త సమావేశం జరుగనున్నది. ఈ సంయుక్త సమావేశానికి హాజరు కావాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇప్పటికే ఆహ్వానం పంపారు. ఈ విస్తృత సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం,జిల్లా అధ్యక్షులు,జెడ్పీ,కార్పొరేషన్ల చైర్మన్లు హాజరుకానున్నారు. ఎన్నికల సంవత్సరమైన నేపథ్యంలో ప్రజల్లోకి ప్రభుత్వ కారక్రమాల అమలుతీరు... పార్టీ కార్యకలాపాలు... తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ కార్యాచరణపై నేతలకు అధ్యక్షుడు కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వ,పార్టీ కార్యకలాపాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆహ్వానితులు ప్రతీ ఒక్కరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని నేతలకు ఆదేశాలుఅందాయి. ఒకవేళ ఈడీ నోటీసులు అందుకున్న కవిత ఆరెస్ట్ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్రం విమర్శలు సంధిస్తూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే సమయంలో కేంద్రంలోని బిజెపి పరిపాలనా తీరు, విపక్షాలపై చేస్తున్న దాడులకు నిరసనగా కార్యకమాలు చేపట్టాలని సిఎం స్పష్టం చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేయడం బిఆర్ఎస్ పార్టీలో ≫7

# 'ఆరోగ్య మహిళ' కొత్త గిఫ్ట్



బుధవారం కరీంనగర్‌లో 'ఆరోగ్య మహిళ' పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

## పథకాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు

## మహిళా దినోత్సవం రోజున ఇది సిఎం కెసిఆర్ కానుక

## 100 ఆసుపత్రుల్లో తొలుత ఆరంభం

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యమే.. కుటుంబ ఆరోగ్యమని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహిళా దినోత్సవం రోజు సిఎం కెసిఆర్ మహిళలకు అందిస్తున్న మరో గొప్ప గిఫ్ట్ ఆరోగ్య మహిళ పథకం అని కితాబిచ్చారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని బుట్టి రాజారాం కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని మంత్రి హరీష్‌రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కష్టాలు తీర్చేందుకు అనేక పథకాలు తెచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. ఆడపిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభించామని, గర్భిణుల కోసం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, మహిళల రక్షణ కోసం షీ టీంలు, ఆడపిల్లల పెళ్లి కోసం కళ్యాణలక్ష్మి పథకాలు చేపడుతున్నామన్నారు. మహిళలు తాము పడుతున్న ఆరోగ్య సమస్యలు బయటకు చెప్పుకోవడానికి బిడియపడుతుంటారన్నారు. ఆసుపత్రిలోని మగ డాక్టర్లకు సమస్యలు చెప్పుకోలేక ఆసుపత్రికి వెళ్లడమే మానేశారన్నారు. అలాంటి వారి కోసమే ఆరోగ్య మహిళ పథకం అన్నారు. ఇందులో మహిళలు సాధారణంగా ఎదుర్కొనే 8 రకాల వైద్య సేవలు అందుతాయన్నారు. ఇకపై మహిళా వైద్యులతో, మహిళా సిబ్బందితో ఆరోగ్య మహిళ పేరుతో బుధవారం నుండి 100 ఆసుపత్రుల్లో ప్రారంభిస్తున్నామన్నారు. ఆసుపత్రుల సంఖ్యను దశలవారీగా పెంచుతామన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 100 ఆసుపత్రుల్లో మహిళల కోసం ప్రత్యేక పరీక్షలు చేసి మందులు, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. సర్జరీలు, ఇతర అడ్వాన్స్‌డ్ వైద్య పరీక్షల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సెంటర్ పెడుతున్నామన్నారు. తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్న ఆశయంతో ఈ పథకం ప్రారంభిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్య మహిళ ఆసుపత్రుల సంఖ్యపెంచుతామన్నారు. మహిళలంతా ఈ పథకాన్ని సద్వినియోగం ≫2

# నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల పేర్లు ఖరారు

## ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, పోడు పట్టాలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం గురువారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ప్రగతి భవన్‌లో గురువారం మధ్యాహ్నం కేబినెట్ భేటీ కానుంది. ఇండ్లు,ఇళ్ల స్థలాలకు సంబంధించిన అంశాలు, అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. సొంత జాగా ఉన్నవారు ఇళ్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇచ్చే పథకాన్ని కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన విధి విధానాలపై కేబినెట్‌లో చర్చించి ఖరారు చేయనున్నారు. ఇళ్ల స్థలాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం.... ఇళ్ల స్థలాలు,క్రమబద్దీకరణ, పట్టాల పంపిణీ దిశగా కసరత్తు చేస్తోంది. అవకాశం ఉన్నచోట పట్టాల పంపిణీ కోసం అనువైన స్థలాలు, వాటి వివరాలను గుర్తించారు. దీంతో ≫2




# ప్రభుత్వ ఆస్తులు తరిగి కల్వకుంట్ల ఆస్తులు పెరిగాయి

-కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 8,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు తరిగాయని, కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు పెరిగాయని కేంద్ర సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబానికి ఆపదొస్తే తెలంగాణ సమాజానికి ముడిపెట్టడం ఏంటని ప్రశ్నించారు. తొమ్మిదేండ్లుగా తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్లు ఢిల్లీలో దోస్తీ కట్టి లిక్కర్ కుంభకోణానికి తెరలేపారన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో ఐదేండ్లు మహిళా మంత్రి లేకుండా పాలన కొనసాగించి నేడు మహిళా బిల్లు గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక 2014లో మహిళల జనాభాకంటే పురుషుల జనాభా ≫7

# జననం.. మరణం నకిలీ!



## 21వేల ధ్రువపత్రాల జారీపై మేయర్, కమిషనర్ ఆగ్రహం

## సూత్రధారుల ఏరివేతకు విజిలెన్స్ విచారణ

## రద్దయిన వారికి నోటీసులు



నకిలీ జనన ధ్రువపత్రం

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధి(జిహెచ్ఎంసి)లో నకిలీ జనన, మరణ ధృవపత్రాల జారీపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైంది. కీలక పాత్ర ఎవరు? సూత్రధారులుఎవరు? అన్న అంశంపై అధికారులు దృష్టిసారించారు. అయితే ఈ కేసును ఎంత మేర విచారణ చేస్తారు? ఎంత మందిపై కఠిన చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే. బల్దియాలో ఏ సంఘటన జరిగినా మూడు నాళ్ల ముచ్చటగానే ముగిస్తుంది. గతంలో నాలాల పూడికతీతకు సంబంధించి నకిలీ బిల్లులను డబ్బులు డ్రా చేసుకున్న సంఘటన తెలిసిందే. ద్విచక్ర వాహనాలు, ఆటోలలో పూడిక తీతను తరలించినట్లు బిల్లుల ద్వారా కోట్లాది రూపాయలను ఖజానా నుంచి డ్రా చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తూతూమంత్రంగా విచారణ జరిపి ముగించారు. తాజాగా జనన, మరణ దృవపత్రాల కేసు విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు జిహెచ్ఎంసి పరిధిలో 21వేల ≫2



బుధవారం న్యూఢిల్లీలోని తన నివాసంలో జరిగిన హోలీవేడుకల్లో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

## నిరాండబరంగా డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

# జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన జైన్ సాధ్వీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** మాజీ రాజ్యసభ సభ్యుడు, వార్తా సిఎండీ డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ జన్మదిన వేడుక కార్యక్రమం బుధవారంనాడు సంఘీనగర్‌లో నిరాడంబరంగా జరిగింది. ఈ సందర్భంగా దేశంలోని పలు రాజకీయ నేతలు,కేంద్ర మంత్రులు, రాష్ట్ర నేతలు ఫోన్లు చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సంఘీనగర్‌కు చేరుకున్న జైన్ స్వేతాంబర్ స్వాదీలు డాక్టర్ సాద్వీ శ్రీ మంగళ్ ప్రజ్ఞాజీ, సాద్వీ సుదర్శన్ ప్రభాజీ, సాద్వీ సిద్ధి యషాజీ, సాద్వీ రాజుల్ ప్రభా, సాద్వీ చైతన్య ప్రభాజీ, సాద్వీ శౌర్య ప్రభాజీ గిరీష్ సంఘీని ఆశీర్వదించారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్త,కుంచారపు రాజుగుప్త తదితరులు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ కేబినెట్ భేటీ

≫ పట్టాల పంపిణీకి మంత్రివర్గంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. 58,59 ఉత్తర్వుల కింద క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామకంఠం సహా ఇతరత్రా ఇండ్ల స్థలాల అంశాలను పరిష్కరించి పట్టాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో మొత్తం కోటీ కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. పోడు పట్టాల అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే వైఖరి, రాష్ట్ర ప్రభుత్వంగా అమలు చేయాల్సిన కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఉప్పుడు బియ్యాన్ని తీసుకోబోమని కేంద్రం చెబుతున్న తరుణంలో కొనుగోళ్లకు సంబంధించి ఏం చేయాలన్న విషయమై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

దళితబంధు పథకం అమలుపైనా కేబినెట్‌లో చర్చించనున్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘం గత కొన్నేళ్లుగా కసరత్తు చేస్తోంది. ఈనేపథ్యంలో క్రీడా విధాన ముసాయిదా కేబినెట్ ముందుకు వచ్చే అవకాశం ఉంది. భూముల అమ్మకం, ఇతరత్రా మార్గాల ద్వారా ఖాజానాకు ఆదాయాన్ని పెంచుకోవడం,నిధుల సమీకరణపై కూడా చర్చించే అవకాశం ఉంది. గవర్నర్ కోటాలో శాసనమండలికి నామినేట్ చేయాల్సిన ఇద్దరి పేర్లను కూడా కేబినెట్ ఖరారు చేయనుంది. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసుల అంశం కూడా ప్రస్తావనకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇతర పాలనా పరమైన,రాజకీయపరమైన అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 257426
2nd Prize Rs.7000/- 03280
3rd Prize Rs.3500/-
00272 02800 12200 13728 56169
57218 61909 70479 82181 85540
4th Prize Rs.200/-
2657 4039 5739 6030 6933 8452 8502
8933 9461 9931
5th Prize Rs.100/-
0514 4336 4663 5594 6221 7051 7201
8565 9465 9830
6th Prize Rs.50/-
0068 1605 3676 5244 6623 7874 9116
0258 1875 3716 5404 6785 7920 9134
0365 2001 4055 5414 6891 8015 9263
0420 2067 4074 5580 6978 8105 9335
0469 2102 4117 5692 7040 8151 9349
0544 2260 4153 5729 7079 8186 9356
0712 2448 4402 5915 7184 8353 9378
0780 2702 4449 6073 7209 8365 9687
0895 2837 4792 6122 7307 8511 9892
0898 2850 4875 6143 7385 8625 9976
0902 3006 4892 6264 7569 8645
0954 3287 4997 6473 7606 8686
1124 3371 5035 6491 7633 8993
1142 3522 5037 6522 7675 9082
1553 3670 5128 6569 7703 9088

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 331985
2nd Prize Rs.7000/- 23399
3rd Prize Rs.3500/-
15487 15657 23612 29547 33645
53830 55731 72182 78022 99053
4th Prize Rs.200/-
1401 1549 2567 4917 5063 5100 5334
6809 7756 8583
5th Prize Rs.100/-
1652 1908 2787 2902 3002 3417 4193
6617 7072 9370
6th Prize Rs.50/-
0015 0997 2579 4242 6565 8159 8970
0174 1136 2718 4251 6748 8199 9236
0200 1165 2743 4578 6829 8274 9430
0226 1293 2793 4637 6959 8315 9542
0255 1296 2980 4661 7006 8376 9609
0288 1476 3157 4680 7039 8410 9620
0444 1586 3161 4893 7054 8470 9703
0500 1714 3192 5085 7473 8538 9717
0669 1774 3364 5160 7489 8562 9813
0702 1855 3434 5222 7686 8593 9935
0707 1987 3549 5394 7955 8688
0709 2086 3557 5650 7989 8823
0711 2092 3659 5712 7997 8873
0777 2357 3757 6161 8039 8918
0882 2503 3904 6443 8124 8959

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 716139
2nd Prize Rs.7000/- 29988
3rd Prize Rs.3500/-
01141 02944 06334 23703 33898
69788 78518 84113 92351 98652
4th Prize Rs.200/-
1480 1618 1800 1862 1866 2309 2485
3478 4810 8274
5th Prize Rs.100/-
0356 1189 2495 2554 3723 3886 5061
7667 9716 9804
6th Prize Rs.50/-
0063 1603 3309 4611 5805 7151 8964
0133 1688 3452 4624 5858 7174 8977
0366 1933 3458 4883 5921 7202 9218
0502 1992 3474 4926 5941 7259 9294
0531 2035 3494 4951 6009 7595 9326
0553 2198 3523 4970 6040 7764 9385
0592 2224 3549 4976 6104 7774 9435
0660 2369 3588 5023 6201 7959 9492
0666 2404 3764 5331 6225 8032 9840
0982 2504 3782 5529 6407 8634 9982
0983 2800 3972 5589 6452 8657
1088 3062 4132 5671 6528 8682
1293 3076 4212 5680 6661 8700
1391 3172 4283 5682 6840 8855
1444 3268 4437 5693 6848 8859

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 639691
2nd Prize Rs.7000/- 56720
3rd Prize Rs.3500/-
08393 14148 15087 20129 48971
57694 69877 75714 77578 77845
4th Prize Rs.200/-
1625 2902 2992 3083 3576 4132 4350
4437 5630 9930
5th Prize Rs.100/-
2402 2626 3359 3873 6535 6934 7917
8111 8698 9803
6th Prize Rs.50/-
0079 1833 3285 4819 6345 8128 8823
0137 1867 3468 5187 6568 8230 9104
0156 1875 3577 5290 6641 8316 9270
0503 1896 3835 5322 6656 8356 9399
0699 1960 4209 5391 6666 8376 9589
0735 1972 4258 5478 6800 8387 9706
0787 2204 4297 5484 6884 8529 9882
0863 2298 4327 5713 7028 8542 9902
0990 2586 4413 5769 7188 8642 9940
1368 2734 4426 5929 7360 8704 9947
1627 2783 4625 5969 7379 8723
1633 2806 4640 6044 7484 8746
1636 2943 4658 6045 7574 8781
1755 3179 4679 6300 7799 8785
1784 3200 4779 6320 8004 8800

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 464618
2nd Prize Rs.7000/- 84431
3rd Prize Rs.3500/-
02471 11112 21123 25189 47621
65779 74655 86049 89362 93626
4th Prize Rs.200/-
2845 4044 4111 5878 6400 6512 6793
7870 7986 9688
5th Prize Rs.100/-
0036 0101 1553 1653 2385 2977 4769
6442 6701 9214
6th Prize Rs.50/-
0061 2127 3692 4827 6277 8226 9483
0233 2236 3884 4861 6381 8252 9503
0276 2295 3929 4882 6470 8262 9561
0291 2312 3965 4928 6668 8291 9656
0567 2398 3984 4972 6794 8372 9732
0677 2462 4076 5036 6811 8391 9833
0779 2530 4101 5061 6943 8721 9865
0804 2560 4124 5084 6979 8750 9930
1131 2564 4213 5161 6980 8882 9942
1138 2656 4311 5211 7622 8948 9990
1359 2862 4407 5290 7695 9013
1368 2926 4475 5382 7854 9204
1510 3221 4576 5394 7945 9353
1617 3263 4616 5673 8050 9371
1709 3395 4725 5968 8071 9415

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 825556
2nd Prize Rs.7000/- 12803
3rd Prize Rs.3500/-
16323 30718 30790 43652 44180
44530 74118 76249 86134 99981
4th Prize Rs.200/-
0227 0388 1633 2955 4914 6703 7781
8293 8462 9536
5th Prize Rs.100/-
0438 3831 4142 5095 7018 7077 7388
7470 8578 9647
6th Prize Rs.50/-
0026 1834 3699 5162 7420 8347 9377
0076 2014 3732 5395 7449 8356 9480
0102 2129 3867 5549 7487 8415 9549
0114 2200 4050 5568 7501 8600 9608
0118 2285 4096 5596 7515 8621 9689
0204 2432 4404 5720 7586 8671 9690
0284 2553 4648 6129 7687 8709 9713
0354 2555 4818 6130 7914 8737 9759
0568 2910 4835 6523 7947 8762 9784
0719 3122 4862 6889 7971 8816 9909
0828 3128 4894 6963 8127 8885
0928 3157 4985 6996 8206 8908
1050 3362 5043 7027 8267 8973
1137 3366 5117 7129 8268 9007
1762 3694 5148 7369 8335 9071

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 678250
2nd Prize Rs.7000/- 28004
3rd Prize Rs.3500/-
00505 01183 04688 26962 34387
51995 64974 80756 82846 84929
4th Prize Rs.200/-
1290 1854 3290 3459 7676 7872 8416
8693 9069 9105
5th Prize Rs.100/-
0611 2596 2960 3575 4609 5090 7270
7325 7588 9247
6th Prize Rs.50/-
0248 2102 3210 4967 6173 7926 8929
0463 2336 3646 4973 6233 7947 9095
0705 2379 3684 5012 6246 8052 9119
0881 2391 3721 5083 6303 8124 9160
0907 2524 3790 5272 6516 8233 9185
0908 2666 3998 5453 6628 8257 9202
1012 2766 4531 5553 6861 8455 9213
1158 2833 4550 5559 6937 8595 9488
1308 2984 4565 5587 7007 8599 9545
1493 2986 4665 5676 7104 8614 9655
1653 2998 4674 5686 7179 8682
1880 3058 4737 5689 7217 8702
1890 3062 4811 5769 7279 8750
1943 3087 4894 5836 7612 8814
2092 3150 4959 5995 7724 8883

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 252482
2nd Prize Rs.7000/- 33336
3rd Prize Rs.3500/-
01969 08567 11054 13880 27794
36131 40535 71374 78687 99543
4th Prize Rs.200/-
0416 1067 1977 2913 2921 3398 5540
5794 5963 9816
5th Prize Rs.100/-
0166 0278 0523 0540 3420 5314 6444
6470 6662 7002
6th Prize Rs.50/-
0109 1789 3547 4817 6183 7441 8877
0146 2118 3850 4925 6246 7463 8922
0220 2152 3866 4932 6333 7686 9243
0439 2246 3895 5084 6439 7715 9387
0457 2338 3961 5149 6580 7780 9427
0505 2519 4022 5352 6680 7803 9667
0590 2543 4025 5486 6705 8054 9720
0665 2855 4222 5597 6981 8165 9873
0966 2939 4285 5598 6988 8227 9952
1011 2944 4292 5764 7151 8229 9963
1187 2947 4351 5811 7154 8259
1384 2968 4405 5980 7183 8264
1393 3133 4452 6017 7205 8751
1553 3219 4529 6090 7246 8760
1772 3281 4590 6108 7311 8840

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 947535
2nd Prize Rs.7000/- 27149
3rd Prize Rs.3500/-
03246 05358 10185 25803 30569
32664 43782 78058 78910 93062
4th Prize Rs.200/-
0712 2555 3488 3686 6980 7146 7490
8642 9632 9897
5th Prize Rs.100/-
4380 4534 5216 5668 6460 6786 7554
7631 8236 8960
6th Prize Rs.50/-
0038 1206 2634 4463 5850 7296 8848
0039 1223 2668 4575 5899 7344 8877
0093 1365 2747 4976 5909 7376 9039
0102 1366 2894 5003 5975 7665 9044
0169 1423 2987 5031 6021 7673 9218
0226 1442 3227 5139 6027 7978 9523
0348 1520 3245 5143 6050 7986 9576
0443 1587 3585 5184 6098 8046 9631
0561 1704 3652 5263 6189 8100 9745
0583 2072 3808 5497 6438 8275 9859
0589 2089 3887 5542 6511 8322
0828 2272 3995 5549 6888 8373
0948 2319 4042 5550 6988 8473
1002 2595 4057 5689 6989 8636
1176 2611 4286 5788 7022 8731

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 138474
2nd Prize Rs.7000/- 36328
3rd Prize Rs.3500/-
21349 29668 41170 45607 49076
50649 57657 72034 82869 83923
4th Prize Rs.200/-
2401 2475 3334 3436 4539 6205 6412
6923 7440 9356
5th Prize Rs.100/-
2008 2437 2536 2933 2975 3587 4572
5006 5231 9562
6th Prize Rs.50/-
0039 1958 3407 4830 6225 8074 9187
0253 2271 3474 5128 6360 8142 9399
0452 2328 3477 5210 6378 8180 9407
0519 2335 3518 5372 6396 8216 9414
0572 2375 3666 5439 6546 8249 9543
0734 2543 3762 5466 6642 8340 9617
0739 2626 3835 5509 6779 8399 9798
1030 2677 3919 5553 6792 8456 9866
1351 2726 3961 5647 7001 8512 9872
1402 2807 4025 5673 7298 8783 9946
1590 2857 4149 5695 7311 8797
1728 2930 4289 5762 7623 9006
1738 3197 4465 5961 7666 9031
1757 3204 4537 6072 7909 9127
1865 3333 4588 6180 8054 9167

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 948956
2nd Prize Rs.7000/- 61309
3rd Prize Rs.3500/-
15524 26105 26805 37348 48415
59708 61939 72649 83213 94444
4th Prize Rs.200/-
1380 1389 1639 4498 5021 5719 6586
8232 8665 9315
5th Prize Rs.100/-
1025 1477 1597 2677 3295 3750 7017
7170 8070 9416
6th Prize Rs.50/-
0080 1317 2930 4184 5416 7464 8936
0199 1368 2931 4262 5604 7484 8980
0225 1765 2954 4290 5642 7491 9102
0435 1789 2963 4345 5713 7517 9156
0527 1843 3048 4394 5984 7557 9160
0649 2216 3171 4424 6186 7573 9236
0776 2271 3228 4448 6291 7658 9259
0834 2317 3249 4610 6321 7792 9440
0903 2360 3370 4728 6426 8088 9632
0907 2416 3466 4803 6507 8292 9680
0912 2731 3471 4956 6693 8333
0944 2787 3710 5046 7137 8647
1074 2825 3728 5231 7354 8743
1290 2829 3777 5251 7418 8843
1304 2839 4053 5401 7447 8935

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 193969
2nd Prize Rs.7000/- 58152
3rd Prize Rs.3500/-
14503 25375 36442 47311 58939
69373 71449 71766 82815 93611
4th Prize Rs.200/-
1946 2932 5188 5732 5897 6218 6359
7263 8577 9125
5th Prize Rs.100/-
0662 2301 2766 3061 5546 7428 7531
7578 9101 9363
6th Prize Rs.50/-
0017 1355 3422 4156 5631 7012 8918
0179 1555 3449 4350 5644 7018 9112
0304 1656 3462 4361 5654 7081 9301
0336 2051 3488 4570 5672 7123 9478
0366 2066 3567 4744 5889 7194 9550
0610 2117 3582 4774 6064 7542 9563
0761 2232 3727 4830 6126 7634 9624
0861 2360 3818 4851 6181 7866 9694
0877 2371 3859 4916 6239 7990 9862
0967 2658 3896 5289 6253 8328 9909
1132 2841 3952 5417 6323 8371
1186 2939 3957 5430 6435 8729
1241 2961 3959 5453 6554 8766
1308 3019 3974 5485 6717 8788
1352 3116 4103 5507 6910 8825

# కవితకు నోటీసు

≫ వస్తానని ఈడీకి సమాచారం పంపారు. కవిత విజ్ఞప్తికి అంగీకరించిన ఈడీ ఈ నెల 11వ తేదీన విచారణకు రావాలని కోరగా అందుకు ఆమె అంగీకరించారని తెలుస్తోంది.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో సిబిఐ, ఈడీ దూకుడు కొనసాగుతూనే వుంది. రెండు కేంద్ర దర్యాప్తు సంస్థలు వరుసగా అరెస్టులతో పాటు నిందితులు, అనుమానితుల విచారణ కొనసాగిస్తుండడం తెలిసిందే. ఇందులో భాగంగా మొన్నటి వరకు 39 సార్లు విచారించిన అరుణ్ రామచంద్ర పిళ్లైను సోమవారం రాత్రి సుదీర్ఘ విచారణ త రువాత ఈడీ అరెస్టు చేయడం విదితమే. పిళ్లై విచారణ సమయంలో వెలుగు చూసిన వివరాల ఆధారంగా ఈడీ అధికారులు తాజాగా బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు నో టీసులు జారీ చేశారు. సిబిఐ గత ఏడాది ఆగస్టు నెల 17వ తేదీన లిక్కర్ స్కాంకు సంబంధించి నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లోని 177ఎ, 120బి అవినీతి నిరోధక చట్ట ం సెక్షన్ 7 ప్రకారం కవితకు నోటీసులు ఇచ్చినట్లు ఢిల్లీలోని ఈడీ అధికారులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ నెలలో కవితకు సిఆర్‌పిసి 160 కింద నోటీసులు ఇచ్చి న సిబిఐ హైదరాబాద్‌కు వచ్చి కవిత ఇంట్లో ఏడు గంటలకు పైగా సుదీర్ఘంగా విచారించడం విదితమే. ఈ విచారణ తరువాత అవసరం అయితే మరోసారి కవితను విచారిస్తామని అప్పట్లో సిబిఐ పేర్కొంది. అయితే ఇదే సమయంలో లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ కోణంలో విచారిస్తున్న ఈడీ అధికారులు ఎపి వైకాపా ఎంపి మా గుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు రాఘవ రెడ్డి, హైదరాబాద్ వాసి అరుణ్ రామచ ంద్ర పిళ్లైల అరెస్టు తరువాత వెలుగుచూసిన ఆధారాల నేపథ్యంలో కవితను విచా రించేందుకు ఈ విభాగం అధికారులు నిర్ణయించారు. ముఖ్యంగా రామచంద్ర పిళ్లై అరెస్టు తరువాత అతను వెల్లడించిన వివరాలలో తాను కవితకు బినామీగా చెప్పడం తెలిసిందే. లిక్కర్ స్కాంలో తాను కీలక పాత్ర వహించానని, కవిత తరపున తాను ఇదంతా చేశానని చెప్పడం విదితమే. కవిత ప్రయోజనాలను కాపాడేందుకు తాను లిక్కర్ స్కాంలో దక్షిణాది రాష్ట్రాల గ్రూపు తరపున ముఖ్య భూమిక వహించినట్లు పిళ్లై అంగీకరించాడు. ఈ స్కాంలో 12 శాతం లాభం వుండేలా పాలసీని రూపొం దించారని, ఇందులో ఆరు శాతం ఆప్ నేతలకు ముడుపుల రూపంలో ఇచ్చేలా దక్షిణాది గ్రూప్ నేతలు ఆప్ నేతలతో ఒప్పందం కుదుర్చుకున్నారని పిళ్లై ఈడీ విచారణ లో అంగీకరించాడు. ఇండో స్పిరిట్, బ్రిండ్ కో మహాదేవ్ లిక్కర్స్ సంస్థలు ఏటా 3500 కోట్ల రూపాయల లిక్కర్ వ్యాపారం చేసేలా ఒప్పందం వుందని, ఇందులో 12 శాతం లాభాల్లో భాగంగా ఏడాదికి 400 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేలా చూసుకుని, వీటిలో 210 కోట్ల రూపాయలు ఆప్ నేతలకు అందేలా ఒప్పందం కు దిరిందని పిళ్లై వెల్లడించాడు. ఇదే సమయంలో పిళ్లై నేరపూరితంగా కోట్ల రూపాయలు ఆర్జించినట్లు ఈడీ తేల్చింది. ఇలా వచ్చిన డబ్బులతో అతను ఆస్తులు కొన్నట్లు ఈ డీ గుర్తించింది. పిళ్లై రిమాండు రిపోర్టులో వున్న అంశాలను ఈడీ అధికారులు మంగళవారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించారు. అనంతరం ఈ కే సులో పిళ్లైను మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును అడిగి అనుమతి కూడా తీసుకున్నారు. పిళ్లై తమ కస్టడీలో వున్నందున ఇదే సమయంలో కవితను కూడా ఢిల్లీకి పిలిపించి ఇద్దరిని ఎదురెదురుగా వుంచి విచారణ చేయాలని భావించిన ఈడీ అందుకు తగినట్లుగానే కవితకు నోటీసులు జారీ చేసిం ది.

**11వ తేదీన ఈడీ విచారణకు హాజరుకానున్న కవిత**


ఇదిలావుండగా గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు పంపిన లేఖకు ఎంఎల్‌సి కవిత స్పందించారు. తనకు ఈడీ నుంచి లేఖ అందిన మాట నిజమేనని బుధవారం నాడు ఆమె మీడియాకు తెలిపారు. తనకు ముందస్తు షెడ్యూల్ వుండడం వల్ల గురువారం నాటి విచారణకు రాలేనని ఈడీకి ఆమె వెల్ల డించారు. రాజకీయ రంగంలో మహిళలకు తగిన ప్రాతినిథ్యం కల్పించేందుకు సంబంధించి పార్లమెంట్‌లో చట్టాన్ని చేయాలనే నినాదంతో ఈ నెల 10వ తేదీన జంతర్ మంతర్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష నిర్వహించేందుకు తాను సిద్ధమవుతున్న వేళ ఈడీ అధికారులు తనకు ఆకస్మికంగా తాఖీదులు జారీ చేయడం వెనుక పెద్ద కుట్ర వుందని ఆమె అభివర్ణించారు. ఇందులో భాగంగా తాను గురువారం నాటి విచారణకు రాలేనని, 15వ తేదీ తరువాత ఎప్పుడైనా వస్తానని ఆమె తెలిపారు. భారత పౌ రురాలిగా, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా తాను దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహ కరిస్తానని కవిత వెల్లడించారు. ఈడీ విచారణకు తాను హాజరయ్యే విషయంలో న్యా యవాదుల సలహాలు తీసుకుంటానని ఆమె తెలిపారు. దీని తరువాత కవిత హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇదే సమయంలో ఈడీ తనకు పంపిన నోటీసులపై న్యాయవాదులతో చర్చించినట్లు సమాచారం. కాగా కవిత లేఖపై ఈడీ అధికారులు బుధవారం సాయంత్రం స్పందించారు. తొమ్మిదవ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు రావాలని కవితను ఈడీ అధికారులు కోరగా అందుకు ఆమె సమ్మతించారు.

**కవిత ఇంటి వద్ద భారీ భద్రత**

కాగా లిక్కర్ స్కాంలో ఈడీ అధికారుల తాఖీదుల నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని ఎంఎల్‌సి కవిత ఇంటి వద్ద పోలీసులు భారీ భద్రతను చేబట్టారు. కవిత ఇంటికి వెళ్లే మార్గాలను బారీకేడ్లతో మూసివేశారు. కవిత ఇంటికి ఎవరూ రావద్దని పోలీసులు ఆదేశించారు. కవితకు ఈడీ నోటీసులు జారీ చేసినట్లు మీడియాలో వచ్చిన తరువాత తెలంగాణ జాగృతి సంస్థకు చెందిన కార్యకర్తలు పలువురు ఆమె ఇంటికి రాగా పోలీసులు వారిని బలవంతంగా వెనక్కు పంపించారు.

## దర్యాప్తు పేరిట రాజకీయం: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** తనకు జారీ అయిన నోటీసులకు సంబంధించి ఈ నెల 11న విచారణకు హాజరవుతానని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారంనాడు ఆమె ఈడీ జాయింట్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ముందస్తు అప్పాయింట్‌మెంట్లు, కార్యక్రమాలు ఉన్నందున 9న విచారణకు హాజరు కాలేనని తేల్చి చెప్పారు. హడావిడిగా దర్యాప్తు చేయడం ఏంటని ఈడీని కవిత నిలదీశారు. ఇంత స్వల్పకాలంలో విచారణకు రావాలని నోటీసులు జారీ చేయడం ఏంటో అర్థం కావడం లేదని లేఖలో పేర్కొన్నారు.



అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమంలో బుధవారం గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బేన్స్

# 'ఆరోగ్య మహిళ' కొత్త గిఫ్ట్

≫ చేసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఓ సర్వే ప్రకారం 40 నుండి శాతం మంది మహిళలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వ్యాధి తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలన్నారు. శ్రీరామ నవమి తర్వాత మహిళల కోసం న్యూట్రిషన్ కిట్ పథకం ప్రారంభిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రసవించిన మహిళలకు కెసిఆర్ కిట్ అందజేస్తున్నామన్నారు. పోషకాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్ గర్భిణీలకు ఇవ్వబోతు న్నామన్నారు. మహిళలు అడగకపోయినా అనేక పథకాలను సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్నారన్నారు. మహి ళల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మంత్రి హరీష్‌రావు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 3.14 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆరోగ్య మహిళ ప్రాంగణం, పిసిఓడి, ఫ్యామిలీ ప్లానింగ్ ఇన్ ఫెర్టిలిటీ వార్డు, 80 లక్షలతో డయాగ్నస్టిక్ రేడియాలజీ, మాతా శిశు సంరక్షణ కేంద్రం మూడవ అంతస్థులో 6 కోట్ల 25 లక్షలతో ఏర్పాటు చేసిన అదనపు పడకలు, 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఆడబిడ్డలు కన్నీరు పెట్టుకుంటే అరిష్టమని భావించి, ఆడబిడ్డల ఆరోగ్యం కోసం మహిళా ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం.. కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని కరీంనగర్ నుండి ప్రారంభించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆడబిడ్డల రక్షణ, సంక్షేమం, ఆరోగ్యం కోసం ఇప్పటివరకూ ఏ సిఎం ఆలోచించలేదన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ ఇళ్లు ఆరోగ్యంగా ఉంటుందని భావించి సిఎం కెసిఆర్ ఆరోగ్య మహిళా పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఇలాంటి పథకం ఇటు దేశంలోనే కాదు ప్రపంచంలోని ఏ దేశంలో కూడా లేదన్నారు. గొప్ప గొప్ప పథకాలన్నీ తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్ రవీందర్ సింగ్, నగర మేయర్ యాదగిరి సునిల్‌రావు, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, శ్యాం ప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జువేరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ రత్నమాల, నగర పాలక సంస్థ కమిషనర్ సేవా ఇస్లావత్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జననం.. మరణం నకిలీ!

≫ ధృవపత్రాలు జారీ అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ ధృవపత్రాలను మరింత క్షుణ్ణంగా పరిశీలిస్తే మరిన్ని పత్రాలు బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఆర్‌డిఓ నుంచి ఎలాంటి అనుమతులు రాకపోయినప్పటికీ ధృవపత్రాల ఎలా జారీ చేస్తారని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 21వేల నకిలీ జనన, మరణ ధృవపత్రాలన్నింటిని కమిషనర్ రద్దు చేశారు. అంతేకాకుండా వీరికి నోటీసులు జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అయితే సరైన ధృవపత్రాలు ఉన్న వారు అప్‌లోడ్ చేస్తే వారికి పత్రాలను జారీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

**నకిలీ ధృవపత్రాలపై మేయర్, కమిషనర్ ఆగ్రహం**

కాగా నకిలీ ధృవపత్రాల జారీపై మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ లోకేష్‌కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ వ్యహారంలో ఏం జరుగుతుందని అధికారులనున ప్రశ్నించారు. దాదాపు రెండున్నర గంటల పాటు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషరన్ మాట్లాడుతూ ఆర్‌డిఓ ప్రోసీడింగ్స్ లేకుండా మంజూరైన 21వేల జనన, మరణ పత్రాల గుర్తించామని, వాటిని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ సర్టిఫికెట్ దారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. వీరందరికి త్వరలోనే మొబైల్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. వారు తమ దరఖాస్తులను మళ్లీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. నగరంలో మొత్తం 15 మీ సేవా కేంద్రాలలో ఈ విధమైన సర్టిఫికెట్‌లను అప్‌లో చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై మీ సేవా విభాగంతో పాటు పోలీసు శాఖకు ఫిర్యాదు చేస్తామన్నారు. జనన, మరణ ధృవ్వతాలను జారీ విభాగంలో 12 మంది ఆపరేటర్ల నియామకం రోస్టర్ విధానం జరగలేదన్నారు. సిఎంహెచ్ఓ, స్టాటిస్టికల్ అధికారులకు ఇంటర్వ్యూలు చేసే అధికారం లేదన్నారు. దానిపై విచారణ చేస్తామన్నారు. 2021 నుంచి ఆన్‌లైన్ విధానం ప్రారంభించిన తరువాత 4.30లక్షలకు పైగా జనన, మరణ ధృవపత్రాలను జారీచేసినట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

**9-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
విదియ రా.07-57; హస్త తె.05-12
వర్జ్యం మ.12-15 ల 02-26
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది.

**వృషభం:** దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది. వాహన యోగం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు పోటీ.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృశ్చికం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. పుణ్యకార్యాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** మానసిక ఆందోళనకు లోనవుతారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**మకరం:** దుర్వ్యసనాలకు ఖర్చు చేస్తారు. వ్యాపారులకు ఆశాజనకం.

**కుంభం:** వ్యాపారులు రుణాలు చేస్తారు. ఇతరులకు సామాన్యం.

**మీనం:** వ్యాపారులకు యథాతథం. శుభ కార్య చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## హస్తిన చేరిన కవిత

≫ డిమాండ్‌తో ఈనెల 10న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద భారత జాగృతి ఆధ్వర్యంలో కవిత నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ప్రధానంగా ఈనెల 13 నుంచి జరిగే సమావేశాల్లోనే బిల్లు తీసుకురావాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ దీక్షలో అన్ని పార్టీలు, సంఘాలకు ఆహ్వానాలు పంపారు.అందుకే ఒక రోజు ముందే దీక్ష కార్యక్రమం ఏర్పాట్ల కోసం కవిత ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ వెళ్లే ముందు తన తండ్రి సిఎం కెసిఆర్‌తో భేటీ అవ్వాలని భావించారు. కానీ సమయం లేకపోవడంతో కవిత ప్రగతి భవన్‌కు ఫోన్ చేయగా, కెసిఆర్ సుమారు 15 నిమిషాల పాటు మాట్లాడారు. ఈడీ నోటీసుల నేపథ్యంలో తన కూతురుకు సిఎం కెసిఆర్ ధైర్యం చెప్పారు. ఆందోళన చెందొద్దని, బిజెపి అకృత్యాలపై న్యాయపరంగా పోరాడదామని ఆయన భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఢిల్లీలో నీవు తలపెట్టిన కార్యక్రమాన్ని కొనసాగించు, పార్టీ అండగా ఉంటుందని కెసిఆర్ భరోసా ఇచ్చారని తెలుస్తోంది. ఈడీ నోటీసులు,న్యాయ సలహాలపై చర్చించాకే కవిత ఢిల్లీకి బయదేరారని తెలుస్తోంది.కవిత తలపెట్టిన దీక్షకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి తదితర నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరికి వారి జనాభా ప్రకారం రాజ్యాంగబద్ధంగా ఉప కోటా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని, జనాభాలో సగం ఉన్న మహిళలకు రిజర్వేషన్‌ను కచ్చితంగా వర్తింపచేయాలని కవిత కోరుతున్నారు. పార్లమెంట్‌లో మూడు రైతు వ్యతిరేక చట్టాలను ఆమోదించిన బిజెపి సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని అనేకసార్లు కవిత ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్లలో కనీసం జనగణన కూడా చేయలేదని, దీంతో పాటు,ఓబీసీ గణన సైతం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సహా 21 రాష్ట్రాలు మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాయని... బిజెపి పాలిత యూపీలో మాత్రం 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారని కవిత విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా నిలుస్తామని సిఎం కెసిఆర్ గతంలోనే ప్రకటించారని గుర్తు చేశారు.

**శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ నోటీసుల నేపథ్యంలో కవిత బుధవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. తొలుత బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్తున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఆమె బేగంపేట నుంచి కాకుండా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి విస్తారా ఎయిర్‌లైన్స్ విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎఫ్ఐఆర్ నుంచి కవితకు నోటీసు దాకా..

## ఢిల్లీ లిక్కర్ స్కాం నడిచిందిలా..

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాఖీదులు జారీ చేయడంతో ఈ స్కాం మరోసారి తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా ఈ కేసులో ఓవైపు సిబిఐ మరోవైపు ఈడీ ఎవరో ఒకరిని విచారించడం లేదా అరెస్టు చేయడం తెలిసిందే. దీంతో నెల రోజులుగా దేశంలోని అన్ని మీడియాలో ఈ స్కాం గురించి వార్తలు వస్తుండడం విదితమే. ఈ క్రమంలో ఈ స్కాంలో సిబిఐ మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది మొదలుకొని కవితకు ఈడీ తాఖీదులు జారీ చేసేవరకు ఏం జరిగిందనే వివరాలు ఓసారి పరిశీలిస్తే. 2022 ఆగస్టు 17వ తేదీన ఢిల్లీ లెఫ్టినంట్ గవర్నర్ సక్సేనా ఫిర్యాదు మేరకు సిబిఐ లిక్కర్ స్కాంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అనంతరం సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసిఐఆర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టు) నమోదు చేసింది. ఇక ఈ కేసులో ఈడీ అధికా రులు గత ఏడాది సెప్టెంబర్ 28వ తేదీన ఇండో స్పిరిట్ అనే సంస్థ యజమాని సమీర్ మహేంద్రు అరెస్ట య్యాడు. గత ఏడాది నవంబర్ 11వ తేదీన అరబిందో ఫార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి అరెస్టయ్యారు. అదే రోజున పెర్నార్డ్ రిచర్డ్ కంపెనీ అధినేత బినోయ్ బాబు అరెస్టయ్యాడు. నవంబర్ 13వ తేదీన హైదరాబాద్‌కు చెందిన అభిషేక్ బో యినపల్లి, ఢిల్లీకి చెందిన విజయ్ నాయర్‌లు అరెస్టయ్యారు. నవంబర్ 29వ తేదీన బడ్డీ రిటైల్ సంస్థ డైరక్టర్ అమిత్ అరోరా అరెస్టయ్యాడు. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన పంజాబ్‌కు చెందిన ఎంఎల్ఏ తనయుడు గౌతం మల్హోత్రా, ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన ఢిల్లీకి చెందిన చారి యట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ అధినేత రాజేష్ జోషి, ఫిబ్రవరి 11వ తేదీన ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనవాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి అరెస్టయ్యారు. మార్చి రెండవ తేదీన ఢిల్లీకి చెందిన అమన్‌దీప్ దల్ సింగ్, ఆరవ తేదీన హైదరాబాద్ వాసి అరుణ్ రామ చంద్ర పిళ్లై అరెస్టయ్యారు. ఇక ఇదే కేసులో సిబిఐ అరెస్టు చేసిన వారు వేరుగా వున్నారు. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి ఈ ఏడాది జనవరి నెల ఆరవ తేదీన ఈడీ స్పెషల్ కోర్టులో రెండవ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో సమీర్ మహేం ద్రు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో మాట్లాడినట్లుగా ఈడీ అభియోగాలు మోపింది. ఇదే కేసులో ఫిబ్రవ రి ఎనిమిదవ తేదీన కవిత మాజీ ఆడిటర్ హైదరాబాద్ వాసి అయిన గోరంట్ల బుచ్చిబాబును సిబిఐ అరెస్టు చేసింది. కాగా ఫిబ్రవరి 25వ తేదీన సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్, దినేష్ అరోరా, అరుణ్ రామచంద్ర పిళ్లై, అమిత్ అరోరా తదితరుల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇదే కేసులో ఫిబ్రవరి 26వ తేదీన హైడ్రామా మధ్య అప్పటి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడి యాను సిబిఐ ఎనిమిది గంటల సుధీర్ఘ విచారణ తరువాత అరెస్టు చేసింది.



**ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన ముఖ్య వివరాలు**

2020 సెప్టెంబర్ నాలుగవ తేదీన ఢిల్లీ కొత్త లిక్కర్ పాలసీ తయారు కోసం అబ్కారీ శాఖ కమిషనర్ నేతృత్వంలోని కమిటీకి డిప్యూటీ సిఎం సిసోడియా ఆదేశాలు.

2021 జనవరి ఐదవ తేదీన లిక్కర్ పాలసీపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. దీని తరువాత సిసోడియా, సత్యేంద్ర జైన్ కైలాష్ గెహ్లాట్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం.

2021 మార్చి 22వ తేదీన రెండు నెలల తరువాత లిక్కర్ పాలసీపై నివేదిక సిద్ధం చేసిన కమి టీ. దీని తరువాత కేబినెట్ సమావేశంలో నివేదిక సమర్పించారు. దీని ప్రకారం 2021..2022 లిక్కర్ పాలసీ తయారు చేయాలని ఢిల్లీ అబ్కారీ శాఖకు సర్కారు ఆదేశాలు జారీ.

2021మే 21వ తేదీన ఢిల్లీ లిక్కర్ పాలసీకి కేజ్రీవాల్ కేబినెట్ ఆమోదం.

**లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా జోక్యంతో అంతా తారుమారు**

కాగా ఢిల్లీ లిక్కర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిన తరువాత దీనిని పరిశీలించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా జోక్యంతో అంతా తారుమారయ్యింది. 2021 నవంబర్ ఎనిమిదవ తేదీన సక్సేనా దీనిపై అభ్యంతరం తెలిపారు. ముఖ్యంగా విదేశీ మద్యం విషయంలో సంబంధిత అథారిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే కేజ్రీవాల్ సర్కారు ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని సక్సేనా ఆరోపించారు.

2022 జూలై 20వ తేదీన ఢిల్లీ లిక్కర్ పాలసీలో గోల్‌మాల్ వుందని, దీనివల్ల ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతుందని, కేంద్రహోంశాఖ కార్యదర్శి అజయ్‌బల్లాకుసక్సేనాలేఖ రాశారు.

2022 జూలై 22వ తేదీన సక్సేనా లేఖను కేంద్ర హోం శాఖ పరిగణలోకి తీసుకుని దీనిపై విచారించాలని సిబిఐకి లేఖ రాసింది.

2022 ఆగస్టు 17వ తేదీన ఢిల్లీ లిక్కర్ పాలసీలో గోల్‌మాల్ జరిగిందని సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

2022 ఆగస్టు 19వ తేదీన సిబిఐ అధికారులు ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయంతో పాటు మరో 25 చోట్ల సిబిఐ సోదాలు నిర్వహించింది.

2022 ఆగస్టు 22వ తేదీనఈడీ రంగంలో దిగి కేసు నమోదు చేసింది.

2022 సెప్టెంబర్ ఆరవ తేదీన లిక్కర్ స్కాంలో ఆరోపణలు రావడంతో హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైకి చెందిన రాబిన్ డిస్టిలరీస్, రాబిన్ డిస్ట్రిబ్యూటర్స్ కంపెనీలు, నివాసాలతో పాటు ఆరుచోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

2022 సెప్టెంబర్ 17వ తేదీన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత వద్ద ఆడిటర్‌గా పనిచేసిన గోరంట్ల బుచ్చిబాబు నివాసం, కార్యాలయంలో ఈడీ సోదాలు నిర్వహించింది.

2022 సెప్టెంబర్ 22వ తేదీన మనీలాండరింగ్ ఆరోపణలపై అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్ చంద్రా రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు.

2022 అక్టోబర్ ఏడవ తేదీన హైదరాబాద్‌కు చెందిన ఓ ఛానల్ ఎండి ముత్తా గౌతంను ఈడీ అధికారులు విచారించడంతో పాటుకార్యాలయంలో సోదాలు నిర్వహించారు.

2022 అక్టోబర్ 10వ తేదీన లిక్కర్ స్కాంలో సంబంధాలున్న కారణంగా హైదరాబాద్ వాసి బోయినపల్లి అభిషేక్‌ను సిబిఐ అరెస్టు చేసింది.

2022అక్టోబర్ 17వ తేదీన పంజాబ్‌కు చెందిన గౌతం మల్హోత్రా అరెస్టు

2022అక్టోబర్ 17వ తేదీన సిసోడియాను సిబిఐ అధికారులు విచారించారు.

2022 నవంబర్ 10వ తేదీన అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డిని ఈడీ అరెస్టు చేసింది.

2022 నవంబర్ 14వ తేదీన విజయ్ నాయర్‌ను అరెస్టు చేసిన సిబిఐ.

2022 నవంబర్ 25వ తేదీన రౌస్ అవెన్యూ కోర్టులో లిక్కర్ స్కాంలో10వేల పేజీలతోసిబిఐతొలిఛార్జిషీట్ దాఖలు చేసింది.

2022 నవంబర్ 26వ తేదీన ఇదే కేసుపై ఈడీ మొదటి ఛార్జిషీట్ దాఖలు.

2022 నవంబర్ 29వ తేదీన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత పేరు తొలిసారిగా వెలుగులోకి వచ్చింది.

2022డిసెంబర్ ఆరవతేదీన కవితకు సిబిఐ నోటీసులు జారీ.

2022 డిసెంబర్ 11వ తేదీన కవితను విచారించిన సిబిఐ.

2023ఫిబ్రవరి 26వ తేదీన సిసోడియాను సిబిఐ అరెస్టు చేసింది.

2023 మార్చి ఎనిమిదవ తేదీన ఈడీ ఎంఎల్‌సి కవితకు నోటీసులు జారీ చేసింది.

# భక్తులను దోచుకోవడమే సంపాదనా?

## నకిలీ నేతి దీపాల వ్యాపారులపై చైర్మన్ ఆగ్రహం

**శ్రీకాళహస్తి, మార్చి 8ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరా లయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న భక్తులను మోసం చేసి దోచుకోవటమే అజెండాగా వ్యాపారాలు చేస్తున్నారా? ఇక్కడ అక్రమంగా సంపాదించిన వారి దుస్థితి, పరిస్థితి చూస్తూ కూడా మీరు మారరా? అంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. బుధవారం ఆయన వార్త దినపత్రికలో ప్రచురితమైన 'నకిలి నేతి దీపాలపై నిఘా' అనే వార్తకు స్పందించి బిక్షాల గాలిగోపురం నుంచి రంగుల గోపురం వరకు ఉన్న దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్న దీపాలను, అందులో ఉపయోగిస్తున్న నకిలి నేతిని పరిశీలించి చీవాట్లు పెట్టారు. వ్యాపారులు వ్యాపారం చేసుకోవటానికి తాము వ్యతిరేకంకాదని అయితే భక్తిభావంతో ఇక్కడకు వచ్చే భక్తులను మోసం చేయటం సరికాదని సున్నితంగా హెచ్చరించారు.

**ఎవ్వరు కూడా డాల్డ,నకిలి నేతి దీపాలు విక్రయించరాదు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులను మభ్యపెట్టి వారికి పాతిక రూపాయలు కూడా విలువ చేయని నేతి దీపాలనే దీపాలను చేతిలో పెట్టి వారి నుంచి వందల రూపాయలు గుంజే యటం తగదన్నారు. దీని వల్ల మీకు లాభాలు రావచ్చు కానీ ఆలయానికి చెడ్డపేరు వస్తుంది. అలాగే శ్రీకాళహస్తి పట్టణానికి చెడ్డ పేరు వస్తుంది. పాలకులకు అప్రతిష్ఠ కల్గుతుందని చైర్మెన్ దుకాణదారులను హెచ్చరించారు.అయితే కొందరు ఆయన హెచ్చరించటాన్ని తిరగబడి మాట్లాడారు. దాంతో చైర్మెన్ అసహనం వ్యక్తం చేస్తూ 'ధర్మనమ్మ తంగా సంపాదించే పైసాకూడా రూపాయి అవుతుంది. మోసాలు చేసి సంపాదించే సంపాద నను శివయ్య అనుమతించడనే సత్యం' మీకు తెలియనిది కాదు.కాబట్టి భక్తులను దోచుకునే విధానాలకు స్వస్తి చెప్పాలని న్యాయసమ్మతంగా వ్యాపారాలు చేసుకుంటూ లాభాలు సంపాదించుకోవాలని సూచించారు.

**భక్తుల దారికి సరిహద్దు గోడ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు బస్సుల్లో వచ్చే వారు స్వర్ణముఖి నది సమీపంలోని కృష్ణారెడ్డి మండపం నుంచి తేరువీధి భిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశిస్తారు.ఇది పురాతనమైన దారి.ఈ ఆలయానికి అప్రదక్షిణ క్షేత్రంగా పేరురావటానికి ఈ దారి కూడా ఒక కారణం.అయితే ఈ మార్గంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది కాబట్టి వ్యాపారస్తులు తమ దుకాణాలను దారికడ్డంగా ఏర్పాటు చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందిగా మారింది. దారికడ్డంగా దుకాణాలు ఏర్పాటుచేసి భక్తులకు అవసరం కాని పూజా సామగ్రి అంటూ మభ్యపెట్టి దోచుకుంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వ్యాపారులను కట్టడి చేయటానికి ఇటు అటు గోడను కట్టిస్తున్నారు.మధ్యలో సుమారు 30 నుంచి 40 అడుగుల దారినిఏర్పాటు చేసారు. కొత్తగా నిర్మించిన గోడ దాటి ఎవ్వరూ దుకాణాలు ఏర్పాటు చేసుకోకూడదు.

హద్దు దాటి రాకూడదని నిర్ణయించారు. ఇక్కడకు వచ్చే భక్తులను ఇబ్బంది పెట్టకుండా యువ చైర్మెన్ చర్యలు తీసుకుంటున్నారు.



## ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు స్వచ్ఛతా అవార్డు

### ఆసియా పసిఫిక్ రీజియన్‌లో ఉత్తమం

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు అత్యంత పరిశుభ్రమైన ఎయిర్‌పోర్టుగా గుర్తింపును సాధించింది. ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఈమేరకు వార్షిక సర్వీస్ క్వాలిటీ అవార్డును ప్రకటించింది. ప్యాసింజర్ సర్వేల ఆధారంగా ఎయిర్‌పోర్టులకు ఎసిఐ రేటింగ్ ఇస్తుంది. కస్టమర్ల సంతృప్తిని బేరీజువేస్తుంది. మొత్తం 30పారామీటర్లను వేదికగా చేసుకుని ప్రయాణీకులకు ఎయిర్‌పోర్టు అనుభవంపై ఆరాతీస్తుంది. ఎసిఐ ప్రకారం 144 అవార్డులను 75ఎయిర్‌పోర్టులకు అందినట్లు తేలింది. సుమారుగా 4.65 లక్షల మంది ప్రయాణీకులను సర్వేచేసి అభిప్రాయాలను సేకరించింది. ఎయిర్‌పోర్టుల పరిమాణం, ప్రాంతీయత, మరో నాలుగు కొత్తకేటగిరీలను కూడా ప్రవేశపెట్టారు. సిబ్బంది అంకితభావం, సులువైన ఎయిర్‌పోర్టుప్ర యాణం, అత్యంత వినోదభరితమైన ఎయిర్‌పోర్టు, పరిశుభ్రమైన ఎయిర్‌పోర్టు కేటగిరీలను ఎసిఐ ప్రకటించింది. ఈ ర్యాంకుల్లో స్వచ్ఛతా పరంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు ఉత్తమ అవార్డు లభించింది. కస్టమర్లకు ప్రపంచ స్థాయి సేవలందించడంలో తమ ఎయిర్‌పోర్టు ముందున్నదనడానికి ఈ అవార్డు ఒక నిదర్శనమని ఎయిర్‌పోర్టు సిఇఒ విదేహ్‌కుమార్ జైపూరియర్ తెలిపారు.

## బస్సుల్లో మహిళలకు కర్ణాటక ఆర్టీసీ ఉచిత ప్రయాణం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించింది కర్ణాటక ఆర్టీసీ. మహిళా దినోత్సవం రోజు బుధవారం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే మొదటిసారి. ప్రధానంగా కర్ణాటక రాజధాని బెంగుళూరులో బెంగుళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ) మహిళలకు సాధారణ బస్సులతో పాటు, నగర పరిధిలోని ప్రీమియర్ ఏసీ బస్సులోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించింది. మహిళలు ఏ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించవచ్చని బీఎంటీసీ ప్రకటించింది. మహిళలు ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ వాడే బదులు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సర్వీసు వాడాల్సిందిగా బీఎంటీసీ అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. దీని వల్ల ట్రాఫిక్ తగ్గుతుందని, ఇది సురక్షితమైన ప్రయాణమని అవగాహన కల్పించారు. కెంపెగౌడ నుండి ఎయిర్ పోర్టు వరకూ నడిపే వజ్ర, వాయు వజ్ర సర్వీసుల్లోనూ టిక్కెట్ లేకుండానే ప్రయాణించేందుకు తీసుకున్న నిర్ణయంతో మహిళలు పోటీ పడ్డారు.




## పిఆర్‌టియు కార్యాలయంలో మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పిఆర్‌టియు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్నారు. ఆత్మన్యూనతా భావాన్ని వీడి పోరాట పటిమను పెంచుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రాంతం మహిళా చైతన్యానికి ప్రతీక అన్నారు. నిజాంలను ఎదరించిన చాకలి ఐలమ్మ వంటి వీర వనితల గాథలను విద్యార్థులకు బోధించి ఉపాధ్యాయినులు బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాల్లో విజేతలకు ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు బహుమతులను అంద చేశారు. మహిళా ఉపాధ్యాయినులకు ప్రసూతి సెలవులు, అదనంగా 5 సిఎల్‌లు, 90 రోజుల చైల్డ్ కేర్ లీవు, హిస్ట్రక్టమీ సర్జరీ కోసం 45రోజుల సెలవులు తదితర వాటిని తమ సంఘం సాధించి మహిళా పక్షపాతిగా నిలిచిందని రాష్ట్ర అధ్యక్షులు పి పాల్‌రెడ్డి, మహిళా ప్రతినిధులు విజయలక్ష్మి, గీత, మాధవి, చైతన్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనంలోకి యుఎస్ కాన్సులేట్

## 20వ తేదీ నుంచి సేవలు ప్రారంభం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి8:** యుఎస్ కాన్సులేట్ తమ కార్యకలాపాలను ఇక నుంచి నానక్‌రామ్ గూడ నుంచి నిర్వహించనుంది. ఈనెల 20న నూతన కాన్సులేట్ భవనం ప్రారంభం కానుంది. 340 మిలియన్ డాలర్ల పెట్టుబడితో నిర్మించిన ఈ అత్యాధునిక భవనం అమెరికా-భారత్‌ల మధ్య బలపడుతోన్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనమని, ఈ సందర్భంగా అందించే వివిధ సేవల వివరాలను యుఎస్ కాన్సులేట్ జనరల్ ప్రకటించింది. బేగంపేట్ పైగా ప్యాలెస్‌లో ఈనెల 15 వరకూ సేవలు కొనసాగనున్నాయి. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 20వ తేదీ ఉదయం 8-30 గంటల వరకు కార్యకలాపాలను నిలిపివేస్తున్నామని కాన్సులేట్ జనరల్ వెల్లడించింది. అయితే, మార్చి 20 ఉదయం 8-30 గంటల వరకు అత్యవసర సేవలకు అమెరికా పౌరులు 040-40338300 నంబర్‌పై సంప్రదించాలని యుఎస్ కాన్సులేట్ పేర్కొంది. మార్చి 20 ఉదయం 8-30 తర్వాత,అత్యవసర సేవలకు అమెరికా పౌరులు 040-69328000 నంబర్‌పై సంప్రదించాలని తెలిపింది. అత్యవసర సేవలకు అమెరికా పౌరులు హెచ్‌వైడిఏసీఎస్‌ఎట్‌దిరేట్‌ఆఫ్‌స్టేట్‌డాట్‌గవ్‌కి ఈమెయిల్ కూడా చేయవచ్చని పేర్కొంది. మార్చి 15 వరకు వీసా ఇంటర్వ్యూ ఉన్న దరఖాస్తుదారులు బేగంపేట్‌లోని పైగా ప్యాలెస్‌లో సంప్రదించాలని,మార్చి 23 నుంచి వీసా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ కోసం నానక్‌రామ్‌గూడలోని నూతన కార్యాలయానికి వెళ్లాలని కాన్సులేట్ జనరల్ సూచించింది. బయోమెట్రిక్స్ అపాయింట్‌మెంట్‌లు, 'డ్రాప్‌బాక్స్' అపాయింట్‌మెంట్‌లు(ఇంటర్వ్యూ మినహాయింపు ఉన్నవారు),పాస్‌పోర్ట్ పికప్ సహా ఇతర వీసా సేవలు-లోయర్ కాంకోర్స్,హైటెక్ సిటీ మెట్రో స్టేషన్, మాదాపూర్‌లో ఉన్న వీసా అప్లికేషన్ సెంటర్(విఏసీ)లో కొనసాగుతాయి. కాన్సులేట్ మార్పు ప్రక్రియ వల్ల వీసా అప్లికేషన్ సెంటర్ సేవలపై ఎలాంటి ప్రభావం ఉండదని కాన్సులేట్ జనరల్ వివరించింది. వీసా సేవలకి సంబంధించి మీకేమైనా సందేహాలుంటే, పైన పేర్కొన్న నెంబర్లకు కాల్ చేయాలని, నానక్‌రామ్‌గూడ కాన్సులేట్ బదిలీ సమాచారం కోసం కాన్సులేట్ సోషల్ మీడియా అకౌంట్లను ఫాలో అవ్వాలని కాన్సులేట్ జనరల్ పేర్కొంది.

# స్థిరంగా విద్యుత్ ధరలు

## 5.56 శాతం పెరగనున్న కరెంట్ డిమాండ్

## స్వల్ప కాల రేట్లలో 151 శాతం పెరుగుదల

## తక్కువ ఖర్చుతో 1.5 గిగావాట్ల పవర్ సరఫరా

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పెరిగిన డిమాండ్‌తో వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూడా విద్యుత్ ధరలు స్థిరంగా ఉంటాయని అంచనా. ఇప్పటికే స్వల్ప కాల విద్యుత్ కొనుగోలు ధరలు 151 శాతం పెరిగినట్లు అంచనా. గత నెలలో విద్యుత్ ధరలు 42 శాతం పెరుగుదల నమోదైంది. ఈ మేరకు అనాలస్టిక్, పరిశోధన, రేటింగ్ అండ్ పాలసీ అడ్వైజరీ సర్వీస్‌కు చెందిన ప్రముఖ లీడింగ్‌లో ఉన్న అమెరికన్ సంస్థకు చెందిన క్రిసిల్ తన నివేదికలో వెల్లడించింది. ఈ వేసవిలో ఉత్తర, మధ్య ప్రాంతాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉందని, ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ డిమాండ్‌లో పెరుగుదల చోటు చేసుకుంటుందని పేర్కొంది. ఇప్పటికే 5.56 శాతం పెరిగిన డిమాండ్‌కు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ కొనుగోలు స్థిరంగా ఉండే వీలుందని స్పష్టం చేసింది. గత వేసవి కాలంలో 8.2 శాతం నుండి 9.510 శాతం వరకూ విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడిందని వివరించింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, పారిశ్రామిక, ఉత్పాదక కార్యకలాపాల కారణంగా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలోని 11 నెలలకు విద్యుత్ డిమాండ్ వృద్ధి 7.7 శాతం కలిగి ఉందని తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సగటు ధర 6.66 రూపాయలుగా ఉంటుందని అంచనా. ప్రస్తుత 2023-24లో 10 శాతం సగటు కలిగి ఉంటుందని వెల్లడించింది. వేసవి నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా దేశ వ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ 5.56 శాతం పెరుగుతుందని క్రిసిల్ డైరక్టర్ హీటల్ గాంధీ అంచనా వేశారు. అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక వనరులు 11 శాతం ఉన్నాయని పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సోలార్, విండ్ ద్వారా 13 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం 11 శాతం హైడ్రో పవర్ ఉందని, కానీ పరిమిత నిల్వ సామర్థ్యాలతో, హైడ్రో ప్రాజెక్టుల్లో నీటి నిల్వ స్థాయి పడిపోయినప్పుడు డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదలను, ముఖ్యంగావేసవిలోఉష్ణసామర్థ్యం భారంప్రభావం ఉంటుంది. గత ఏడాది ఇదే కాలంలో జల విద్యుత్ వాటా 11 శాతం నుండి 8శాతానికి పడిపోయింది. దీనికి తగినట్లుగా దిగుమతి చేసుకున్న బొగ్గు, 17గిగావాట్ల వరకూ మొత్తం థర్మల్ సామర్థ్యంలో 8 శాతం విద్యుత్ ప్లాంట్లు గత నెల నాటికి తక్కువ ప్లాంట్‌లోడ్ ఫ్యాక్టర్ వద్ద 21శాతం పనిచేస్తున్నాయని తెలిపారు. కాగా 1.5గిగావాట్ల విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఇప్పటికే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ టెండర్ ప్రక్రియను పూర్తిచేసింది.ఈ విధంగాసేకరించిన విద్యుత్‌ను తక్కువ ఖర్చుతో మార్కెట్‌కు పంపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దిగుమతి చేసుకున్న బొగ్గు ప్లాంట్లు స్థిర టారిఫ్‌పై 5.34 రూపాయల వద్ద అందుబాటులో ఉంచుతూ నిర్ణయం తీసుకుంది. విద్యుత్‌చట్టం సెక్షన్ 11 ప్రకారం దిగుమతి చేసుకున్న బొగ్గును ఉపయో గించి అన్ని ప్లాంట్లను పూర్తి సామర్థ్యంతో పనిచేయడం వల్ల వేసవి విద్యుత్ డిమాండ్‌ను అధిగమించవచ్చని కేంద్ర విద్యుతన మంత్రిత్వశాఖ భావిస్తోంది. గత 35 నెలల్లో బొగ్గునిల్వలు 14రోజులుఉండగా,అన్నివిద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జన్‌కోలు బొగ్గుసరఫరాపై దృష్టిసారిం చాయి. అయితే స్వల్పకాల మార్కెట్లలో 6గిగావాట్ల చొప్పున బిడ్లను విక్రయించేందుకు ఈ పరిస్థితులు దారితీశాయి. ఇండి యన్ ఎనర్జీఎక్స్ఛేంజ్‌లోమార్కెట్‌క్లియరింగ్ ధరగతనెలలో రూ.6.5లు దాటిపోయిందని ఎనర్జీఎక్స్ఛేంజ్ వర్గాలు వెల్లడించాయి.

# తిండిపెట్టకుండా వెయ్యి శునకాలను చంపిన కిరాతకుడు

## దక్షిణకొరియా సంఘటనపై ప్రభుత్వం సీరియస్

**సియోల్, మార్చి 8:** దక్షిణ కొరియా పోలీస్ యంత్రాంగం ఒక అనూహ్యమైన కేసును దర్యాప్తు చేస్తోంది. 60ఏళ్ల వృద్ధుడు ఒకరు వీధుల్లో తిరుగాడే సుమారు వెయ్యికిపైగా శునకాలను చంపివేసిన సంఘటనపై జంతువధ నిషేధం కింద ఆతనిపై చర్యలకు ఉపక్రమించారు. అరెస్టు చేసిన నిందితుడు తాను వాటిని చంపినట్లు అంగీకరించాడు. చనిపోయేంతవరకూ వాటికి ఆహారం పెట్టలేదని అంగీకరించాడు. ఆకలి చావులకు గురిచేసినట్లు చిరునవ్వుతో చెప్పిన సమాధానం పోలీసులను ఆగ్రహానికి గురిచేసింది. జంతు హక్కుల కార్యకర్తలు ఇదే విషయమై మాట్లాడుతూ కుక్కల యజమానులే ఈ వ్యక్తికి సొమ్ములిచ్చి ఈ ఘాతుకానికి పాల్పడేలా చేసారని ఆరోపించారు. ఇవి బ్రీడింగ్‌కు పనికిరావని, అందువల్ల వాణిజ్యపరంగా ఎంతమాత్రం గిట్టుబాటు కావని ఎంచుకున్న యజమానులు ఈ వ్యక్తికి సొమ్ములిచ్చి ఇలా వాటిని హత మార్చినట్లు చెప్పారు. దక్షిణ కొరియా కరెన్సీ వాన్‌ల ప్రకారం ఆ వ్యక్తికి ఒక్కొక్క శునకానికి పదివేల వాన్‌లు చెల్లించారని, 2020నుంచి వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. వాటిని ఒక పంజరం లాంటి గదిలో నిర్బంధించి అవి చనిపోయేంతవరకూ వదిలిపెట్టలేదని జంతుహక్కుల ప్రతినిధులు చెపుతున్నారు. దక్షిణ కొరియాలోని అత్యధిక జనసాంద్రత కలిగిన ప్రాంతం గ్యేయంగ్గిప్రావిన్స్‌లోనియాంగ్‌ప్యేయింగ్‌లో ఈ సంఘటన జరిగింది. చనిపోయిన ఈ శునకాలను ఒకదానిపై ఒకటి చొప్పున ఉంచి వాటిని పూడ్చిపెడుతున్నట్లు తేలింది. కొన్నింటిని పంజరాల్లోను, రబ్బరు బాక్సుల్లోను ఉంచి పూడ్చివేస్తున్నట్లు గుర్తించారు. అయితే ప్రాదేశిక అధికారులు మాత్రం చని పోయిన శునకాలను అక్కడినుంచి తొల గించి వేస్తామన్నారు. వాస్తవానికి దక్షిణ కొరియాలో కఠినమైన జంతురక్షణ చట్టాలు న్నాయి. ఎవరైనా విఫలం అయినట్లు తేలితే వారికి మూడేళ్ల జైలు లేదా 30మిలియన్ లవాన్ కరెన్సీ జరిమానాలుఉంటాయి.తొ మ్మిదేళ్ల కాలంలో జంతు వధకింద మొత్తం 914 కేసులు నమోదయ్యాయి. అలాగే జంతువులను వదిలివేస్తున్న సంఘటన లున్న కేసులు కూడా 40వేలకుపైగా పెరిగాయి.



## స్మోకింగ్‌రూమ్‌లను తొలగించే ఉత్తర్వులు ఇవ్వాలి

### కేంద్రానికి హోటళ్లు,రెస్టారెంట్లప్రతినిధుల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న నోస్మోకింగ్‌డే సందర్భంగా వైద్యులు, కేన్సర్ బాధితులు, హోటల్ సంఘాలు తమతమ పరిధిలో ఏర్పాటుచేసిన స్మోకింగ్ గదులను తొలగించాలని సూచించారు. ప్రజలను ఈ ధూమపాన ప్రియులనుంచి వచ్చే పొగనుంచి పరిరక్షించేందుకుగాను ప్రభుత్వం ఇలాంటి గదుల ఏర్పాటును తొలగించాలని సూచించారు. అలాగే హోటళ్లు, రెస్టారెంట్లు, ఎయిర్‌పోర్టుల్లో కూడా ఈ విధానం అమలుచేయాలన్నారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం అమలుచేయడం పట్ల హర్షం ప్రక టించిన ఈ సంఘాల ప్రతినిధులు ఆనాడు దూమపాన రహితప్రాంతాలుగా చేసేందుకు 100శాతం అమలుచేసారని, నిర్దేశిత ప్రాంతాల్లో ధూమపానం నిషేధం అమలుచేసినట్లు గుర్తుచేసాయి. దూమపానం వల్ల ఊపరితిత్తులను మరింతగా క్షీణింపచేస్తాయని, రోగనిరోధకశక్తిని క్షీణింపచేసి ప్రాణాలకు ముప్పును తెస్తుందని అన్నారు. కోట్పా చట్టం ప్రకారం సకండ్ హ్యాండ్ సోమక్ వల్లకూడా ఎంతో నష్టం ఉందని కేన్సర్ వైద్యనిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం ప్రత్యేక రూమ్‌లు ఏర్పాటువల్లకూడా ఈ గదులనుంచి వచ్చే సిగరెట్‌పొగసైతం ప్రాణాలకు ముప్పుతెస్తుందని అందువల్ల వెనువెంటనే వాటిని తొల గించే ఉత్తర్వులు జారీచేయాలని హోటళ్లు, రెస్టారెంట్లు సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# రిజర్వు బ్యాంకు నుంచి ఎపికి రూ.958కోట్లు రుణం

**విజయవాడ, మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి మరో రూ.958 కోట్ల రుణం తీసుకుంది. రిజర్వు బ్యాంకు నిర్వహిం చిన సెక్యూరిటీ బ్యాండ్లు వేలంలో ఏపీ ప్రభుత్వం పాల్గొంది.ఈ వేలంలో ఆరేళ్ల కాల పరిమితితో 7.70 శాతం వడ్డీ రేటుపై చెల్లించే విధంగా రూ.958 కోట్లు రుణం తీసుకుంది.విద్యుత్తు సంస్కరణల పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో కొత్తగా అప్పులు తీసుకునేందుకు అనుమతినిచ్చింది. దీంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు సెక్యూరిటీల వేలంలో కొత్తగా రుణం తీసుకునేందుకు వీలు చిక్కింది.లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో తాజా అప్పుతో కలిపి ఎపి ప్రభుత్వం రూ.55వేల కోట్ల వరకు రుణంగా తీసుకుంది.

## ఉద్యోగసంఘాలను మళ్లీ మోసం చేస్తున్న ఎపి సిఎం జగన్

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కావాలి కాబట్టే ఉద్యోగ సంఘాలను నాలుగు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ మోసం చేస్తున్నాడని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలవాలని, టిడిపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థులు గెలుపునకు వెంకన్న ఆశీస్సులు కోరానని అన్నారు.

వార్త

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి.

-సిమ్మన్స్

# ప్రజారోగ్య రక్షణ అందరి బాధ్యత!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే కొందరు నేతలు రాజకీయాల్లో మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తెలుగు రాష్ట్రాలతోసహా అనేక ప్రాంతాల్లో హెచ్3ఎం2 అనే కొత్తరకం వ్యాధి విస్తరిస్తున్నది. విష జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో కొన్ని వారాలపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. కొవిడ్ తరహాలోనే ఇదికూడా తుంపర్ల ద్వారా వ్యాపించే వైరస్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వల్పస్థాయిలో మ్యుటేషన్‌లు జరగడంతో కేసులు వస్తున్నాయని ప్రధానంగా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఇది సోకే ప్రమాదం ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే స్వైన్‌ఫ్లూ ఇతర వ్యాధులతోపోలిస్తే ఈ వ్యాధి ప్రభావం ఎక్కువని నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, విరేచనాలు దీనిలక్షణాలని వారు పేర్కొంటున్నారు. కొవిడ్ తీవ్రతతగ్గడంతో దేశంలో అధికశాతం ప్రజలు మాస్కులు వాడడం లేదని ఈ కారణంగా ఈవ్యాధి వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని వారంటున్నారు. ఇక కొవిడ్ తగ్గినట్టుగా కన్పించినా క్రమేపీ విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గత మూడు వారాలుగా కొవిడ్ కేసులు పెరిగినట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. గత మూడు వారాలుగా దేశంలో కొవిడ్ కేసులు దాదాపు పంతొమ్మిదివందలకు పైగా నమోదైనట్లు అధికార రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వారవారానికి పెరుగుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల పదినుండి వెయ్యి జ్వర నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని రెండువందలమొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. కేన్సర్ విస్తరణ ఆందోళనకరంగా తయారవుతున్నది. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరూ అని తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అన్నిటికంటే ఇటీవల పెరిగిపోతున్న హృద్రోగ సమస్యలు ఇరవైఏళ్ల యువకుల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. కొవిడ్‌ను తగ్గించుకోవడానికి వాడిన మందుల ప్రభావంతో ఈ గుండెజబ్బులు వస్తున్నాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో, ఎలావస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇక సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల రోగాలు ప్రబలిపోతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలావున్నా మధ్య తరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఒకటి, రెండు రోజులు కాదు. వారాలా తరబడి ఇంటికే పరిమితం కావాల్సి వస్తున్నది. ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్3ఎం2 వ్యాధి జ్వరం, గొంతునొప్పులతో అల్లాడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందు, మందు బిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కొంతమేరకు మెరుగ్గా కన్పించినా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఆందోళనకరంగానే ఉంది. అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఉండరు. సమీక్షలు లేవు. పర్యవేక్షణలు లేవు. దీనికితోడు పారామెడికల్ సిబ్బంది కొరత అన్నీ కలిపి గ్రామీణ రంగంలో ప్రజారోగ్యాన్ని పతనాంచుకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని స్థితిలో పాలకులు ఉన్నారనేదివాస్తవం. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్యవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నట్లు వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకు, వాటి పరిసర ప్రాంతాలకు పరిమితమయ్యారు. అందుకే వ్యాధుల తీవ్రత గూర్చి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ జ్వరాలకు మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుద్ధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అంతేకాదు ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత పాలకులపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

> సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

> పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయెలీ

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ)చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతనసవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వం ప్రకటించినట్టు రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### సెట్ పరీక్షలను వాయిదా వేయాలి

ఇటీవలికాలంలో ఒకే తేదీలలో అనేక రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విధానం వల్ల అష్టకష్టాలు పడి దరఖాస్తులకు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరు కాలేక ఏదో ఒకపరీక్షకు మాత్రమే హాజరవుతూ విభిన్న అవకాశాలను ఉన్నపలంగా కోల్పోతున్నారు. ముఖ్యంగా జాతీయస్థాయి పరీక్షలకు తేదీలు ప్రకటించక ముందే రాష్ట్రస్థాయి పరీక్షల తేదీలను ఆయా సంస్థలు ప్రకటించడం వల్ల ఒకే తేదీలలో అనేక పరీక్షలు నిర్వహించాల్సి రావడం అనేది ఆయా పరీక్షల నిర్వహణకు ప్రధాన అవరోధంగా సుస్పష్టంగా కనిపిస్తుంది. ఈ కోవలోనే ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలతేదీలను జాతీయస్థాయిలో నిర్వహించే జాతీయ అర్హతా పరీక్ష నిర్వహణ తేదీలు వెలువడక ముందే ప్రకటించడం వల్ల నేడు సెట్, నెట్‌ఐదవ ఫేస్ పరీక్షలు సరిగ్గా ఈ నెల 14, 15 తేదీలలో ఏకకాలంలో జరగనున్నాయి.

-జె.జె.సి.పి. బాబూరావు, హైదరాబాద్

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం.

సి.రాధాకృష్ణ, కర్నూలు

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటుచేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థజలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హోళ్లు వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్లు వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి. అందుకు ప్రభుత్వాలుతగినంత నిధులు కేటాయించాలి. అలాగే సఫాయి కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలాఅంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేనా?

**ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం**

మల్లాడి శ్రీనగేష్

బాలల భవిష్యత్తు, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మిచబడుతుంది. కనుక దానికి సంబంధించిన నైపుణ్యాలను ఉపాధ్యాయులకు ఏర్పరచాలని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. బాలల్లో పెంపొందించాల్సిన శారీరక మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ప్రక్రియలు రూపొందించడం, దీనికితోడు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో విద్యతోపాటు వినోదం, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థి సంచరించడానికి, విద్యను అభ్యసించడానికి కావాల్సిన మరిన్ని భద్రత అంశాలు జోడించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, భవిష్యత్తరాల బాగోగులు సమాజంపైనే ఆధారపడి ఉంటుందని అందరికీ తెలుసు. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు అన్ని విషయాలలో కేంద్రీకరించడం కష్టతరం. ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి, పాఠశాలలు, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగించేలా చూడడానికి ముందస్తు ప్రణాళికలు, అదనపు నిధులు చాలా అవసరం. ఇవన్నీ సమపాళ్లల్లో సమాకూరితే, పిల్లల్లో ప్రజ్ఞ వికాసం, చింతన , సాంఘిక, ఉద్వేగ వికాసం వంటి విషయాలలో ప్రేరణ ప్రభావంతోపాటు మార్గదర్శకత్వంలో పిల్లల సామర్థ్యాలను, అభిరుచులను గుర్తించి వారి సామర్థ్యాలను వెలికి తీయడానికి తగిన వ్యూహాలను పాఠశాల యాజమాన్యాలు రచించుకోవాలి. బడిఈడు పిల్లలనందరిని బడివైపు మళ్లించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, ఆడపిల్లలు, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వసతులుఏర్పాటుకు కృషి చేయడం అందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం వంటి ముఖ్యమైన అంశాలు పాఠశాల యాజమాన్యమే కాదు సమాజంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పిల్లల ఆరోగ్యసంక్షేమం, పాఠశాలలో ఎక్కువ వనరులను సమకూర్చి అన్ని పాఠశాలల అభ్యసనా సామర్థ్యాలను పరిపుష్టి చేయడానికి ఒక చక్కని వాతావరణం ఏర్పాటు చేయడం. అనగా అన్ని పాఠశాలల చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలలుగా తీర్చి దిద్దబడడానికి సమాజం బాధ్యత ప్రధానమైనది. అంతేకాక చదువు విషయంలో బాలురు లేదా బాలికలు అనే వివక్ష లేకుండా అందరికీ పాఠశాల విద్య అందేలా తల్లిదండ్రులను ఒప్పించడంలో, బాలల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడంలో సమాజంలో అందరితోపాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ప్రధానమైనది. దీనితోపాటు పిల్లలు పాఠశాలలో చేరిన తర్వాత వారు తప్పక పాఠశాలకు వెళ్లేలా అజమాయిషీ చేయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, సురక్షిత వాతావరణాన్ని సమకూర్చడం అందరి బాధ్యత. పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అందరూ ఉమ్మడిగా కలిసి పనిచేయాలి. పిల్లలను పాఠశాలకు పంపించడమేకాదు వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పిల్లల అభ్యసన కూడా ప్రధాన బాధ్యతగా గుర్తించి పాఠశాల ప్రతి విద్యార్థి తగరతి వారీ విద్యా సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులతోపాటు వారి కృషికి తల్లిదండ్రులు, సమాజం, యువత తమవంతు సాయాన్ని, పాత్రను తప్పక పోషించాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల తరగతివారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి సమాజం, తల్లిదండ్రుల పాత్ర చాలాప్రధానమైనది. ఎందుకనగా నాణ్యమైన విద్యఅంటే అందరికీ సమాన స్థాయిలో ఎటువంటి వివక్ష లేకుండా అనగా కుల, మత, వర్గ, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం,



దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడం కోసం ప్రతిపాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికతో కృషిచేయాలి. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలో భాగస్వాములైన తల్లిదండ్రులు, సమాజం కూడా తమప్రాంత పిల్లల చదువుపట్ల, పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి తప్పనిసరి చేయాలి. ఎందుకనగా పిల్లల భవిష్యత్తు పాఠశాల సమాజంపైననే ఆధారపడి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బాలల విద్యలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని, దానికి పాఠశాలయాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల, స్థానిక సంస్థలు ఒక ప్రధాన భూమిక వహించాలని ఇది చట్టపరమైన నిబంధనగా చట్టంలో సెక్షన్ 21, 22లో ప్రధానంగా పొందుపరిచారు. విద్యాహక్కు చట్టం పాఠశాల యాజమాన్య కమిటీలో పాఠశాల అధికారులు, పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని వారిలో 50 శాతం మంది మహిళలు, తల్లిదండ్రులు , బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలఅభివృద్ధికి కృషిచేయాలని, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వెచ్చించడం వంటి విషయాలు ప్రధాన బాధ్యతగా చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక పాఠశాలను, పిల్లలకు స్నేహపూరిత వాతావరణంలో ఉండేలా ప్రయత్నించడం, నాణ్యమైన విద్యనందించేలా పాఠశాల యాజమాన్యంతో కలిసి పనిచేయడం తద్వారా పిల్లలకు తరగతి, వయసు వారీ విద్యాసామార్థ్యాలను సాధించేలా తల్లిదండ్రుల పాత్రచాలా కీలకమైనది. అందుకు అందరూ తమతమ పాత్రలను సమతూకంతో పోషించినప్పుడే పాఠశాలలు అనుకున్న ఫలితాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆడపిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను అరికట్టడం, ప్రతి బడిఈడు గల బాలుడు, బాలిక తప్పక పాఠశాలలో చేరేలా చేయడం, అందరూ చదువు సంపదలను సరి సమానంగా అందుకునేలా సమాజం తనప్రధాన బాధ్యతగాగుర్తించి తగిన కృషిచేయడం సమాజం బాధ్యతగా గుర్తించాలి. పాఠశాలల్లో చేరిన విద్యార్థులు బడిమానకుండా పాఠశాలకు హాజరు అవుతున్నారా లేదా అన్న విషయాన్నీ సమాజ పెద్దలు గ్రామపంచాయతీ, యువత పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి పర్యవేక్షించాలి. హాజరుతోబాటు విద్యార్థుల చదువు, ఆరోగ్యం, వారి భద్రత కూడా పర్యవేక్షించాలి. ఇదే కాకుండా పాఠశాల పరిశుభ్రత, మంచినీరు, కావలసిన వసతులున్నాయా అనే విషయాలను పర్యవేక్షించాలి. తద్వారా పిల్లల హాజరు పెరగడం, చదువు నిరంతరంగా సాగించడం వలన సమాజ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి అజమాయిషీ చేయడం వలన పాఠశాల ఒక నాణ్యతా దృక్కోణంలో పయనించడానికి దోహదపడుతుంది. పాఠశాల ప్రగతి సాధించడానికి కావలసిన భౌతికపరమైన వసతుల ఏర్పాటు అందుకు ప్రభుత్వ యాజమాన్యాలతో నిరంతరం చర్చించడం, పాఠశాల వార్షిక అభివృద్ధి ప్రణాళిక ద్వారా సరిపడినన్ని వనరులను సమకూర్చడం, గ్రామంలో ఉన్న పిల్లల రక్షణ ఒక ప్రధాన బాధ్యతగా గుర్తించి తమవంతు సహకారాన్ని అందించాలి. సమాజం బాలలకు ఓ రక్షణ వలయంగా ప్రతిక్షణం కాచి కాపాడాలి. సామాజిక గ్రంథాలయాలను ఏర్పరచి అనగా పుస్తక పఠన, డిజిటల్ గ్రంథాలయాలను వినియోగించుకునేలా యువతను, పిల్లలను ప్రోత్సహించాలి. పాఠశాల నిర్వహణలో, పిల్లలకు అందించే చదువు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం. ●

# అవినీతి, అభివృద్ధి కవల పిల్లలా?

ఐ.పి.రావు

బ్రిటిష్‌వారుపోయి, దేశంలోప్రజలు సంతోషంగా, సమాన అభివృద్ధి చెందుతారు అని ఆశించిన మన స్వాతంత్య్ర సమర యోధుల ఆశయం తొలి రెండు దశాబ్దాల కాలంలో ఆడియాశలు అయ్యాయి. తొలితరం పాలకులు కాలంలోనే అవినీతి పురుడుపోసుకుని, నేడు బుసలు కొడుతూ భారతదేశ భవిష్యత్తును బెంబేలెత్తిస్తుంది. దేశ సంపద సమానంగా దేశ పౌరులకు అందాలని, సమసమాజ స్థాపన జరగాలని, సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని మనరాజ్యాంగ నిర్మాతలు కలలుకంటే, నేడు కేవలం ఒక శాతంవ్యక్తుల చేతుల్లో దాదాపు సగం సంపద కేంద్రీకృతమై ఉండుట దేనికి సంకేతమో నేటిపౌరులు, పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. పారదర్శకంగా ఎన్నికలు జరిగి, స్వచ్ఛమైన సేవాదృక్పథం కల వారు నాయకులుగా ఎన్నికై, ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందివ్వాలి. అదిపోయి స్వార్థం, లాభం కోసం నేడు రాజకీయాలు వ్యాపారమయం అయిపోయాయి. చివరికి సంపాదనే ధ్యేయంగా రాజకీయాలు మారుతున్నాయి. లాలూప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, చౌతాల ఇలాఅనేక మంది రాజకీయ నాయకులు పీకల్లోతు అవినీతి కేసుల్లో ఇర్కున్నవారే. నేటి పార్లమెంటు, వివిధ శాసనసభ, మండలి సభ్యులు, మంత్రులు అనేకులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. దీనిలో భాగంగా అన్ని సంస్థలు శాఖలు రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తినికోల్పోయి, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారుతూ, అనేక అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. సమస్త వ్యవస్థలను అధికార పార్టీలు, నేతలు తమకు అనుకూలంగా మార్చుకొనుట గమనార్హం. శాసన, కార్యనిర్వాహణశాఖలు అవినీతిలో గత దశాబ్దాలుగా అవినీతిలో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలు, పేద, మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇక వివిధ రంగాల అభివృద్ధి చేసే క్రమంలో రోడ్లు, రవాణా, పోర్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి సందర్భంలో రాజకీయ నాయకులు విపరీతమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్థిక అవినీతి అనకొండలుగా మారుతూ అభివృద్ధి మాటున అవినీతికి పాల్పడుతున్నారు. వీరికి కొంతమంది అధికారులు కూడా కొమ్ముకాస్తున్న వైనం మనలను విస్తుపోయేటట్లుచేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్‌లో నూటికి దాదాపు సగం మంది పేద మధ్యతరగతి ప్రజల బతుకుల పరిస్థితి ఏమిటిఅనేది బిలియన్ల డాలర్ల ప్రశ్న. ఒకవిధంగా చెప్పాలంటే భారత ప్రజల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆశయాలు, ప్రభుత్వాలు విధి విధానాలను పరిరక్షించే బాధ్యత దాదాపు న్యాయస్థానాలే పరి శీలించేస్థాయి కొనసాగుతుంది. అనగా ప్రజల సమస్యలను తీర్చ వలసిన కోర్టులు, ఇటీవల ప్రభుత్వాలు, పనితీరును సమీక్షించే పనిలో ఉన్నాయి. అనగా ప్రభుత్వాధినేతలు తమకు ఇష్టమైన రీతిలోపరిపాలన చేయడం, నియంతలుగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ, వివిధ వ్యవస్థలు అవినీతి నిలయాలుగా మారి, ప్రజలను, ప్రకృతిని పట్టిపీడిస్తున్నారు. ఇదే అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారికి చైనా, దక్షిణ కొరియా, హంగేరి వంటి దేశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. 2010లో బ్రిటన్‌వచ్చిన అవినీతి చట్టం చక్కని ఫలితాలు ఇస్తుంది. మనదేశంలో అనేక చట్టాలు, నిఘా సంస్థలు ఉన్నా, చట్టాల్లోని కొన్ని సదుపాయాలను ఆసరాగా తీసుకుని అవినీతిపరులు కాలర్ ఎగరేసుకుంటూ బహిరంగంగా తిరుగు తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు, బెయిల్‌పై బయటకు వస్తుంటే ఊరేగింపుగా ఆహ్వానం పలకడం పట్ల సర్వత్రా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ సమాజం ఎటుపోతుందో అనే ప్రశ్న ప్రజాస్వామ్యవాదులకు అంతుబట్టడం లేదు. ముఖ్యంగా ఈ అవినీతి జాడ్యం పారద్రోలాలంటే ప్రజల్లో విద్య, చైతన్యస్థాయిలు పెరగాలి. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. కఠినంగా శిక్షలు వేయాలి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి. వ్యక్తిపూజకు స్వస్తిపలకాలి. అప్పుడు మాత్రమే ఈ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించగలం. పారదర్శకంగా పాలన అందించాలి. జవాబుదారీతనం పెరగాలి. కార్యనిర్వాహక శాఖలు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఎలక్షన్ కమిషన్ అంటే శేషన్ అనే పదం ఎలాగుర్తుందో ఆ మాదిరిగా అన్నివ్యవస్థలు పని చేయాలి. శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా వంటి శాఖలు రాజ్యాంగ బద్ధంగా, మంచి ఆశయాలతో పనిచేసినప్పుడే మనదేశం లో ప్రజల బతుకులు మారి, ఆదర్శ భారతావని మనముందు సాక్షాత్కరిస్తుంది. ఆ రోజు కోసం అందరూ కలిసి పనిచేయడమే మన భుజస్కంధాల మీద ఉన్న ప్రస్తుత కర్తవ్యం. ●

# ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా!

ఫిరోజ్‌ఖాన్

బ్యాటరీల తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్ ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనులశాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండోస్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయాప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథిమయ్ అయినా, ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికితీయాలంటే ప్రకృతి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తే జోషిమట్ లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బనఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభ, నష్టాలను బేరీజువేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలివియా వంటిదేశాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనులశాఖ అంచనా వేసినట్లు జమ్మూకాశ్మీర్‌లో 59లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏమేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురునిల్వలను కొనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్‌పాట్ కొట్టినట్లే భారతదేశం పరిస్థితి ఉండబోతున్నదనే వాదన ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్దఎత్తున సహజ నిక్షేపాలను కొనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్నిచూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా సరైన ప్రణాళికలు లేకుండా మరి కొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేకరంగాల్లో వెనుకబాటుకు గురయ్యాయి.



గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, బోత్సువాన, రువాండ లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కొనుగొన్నారు. వీటివల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో అనేక వ్యతిరేక ఉదాహరణలు సైతం కనిపిస్తాయి. సహజ ఖనిజ నిక్షేపాలే కొన్నిదేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్నది వాస్తవం 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణంగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా, అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్దఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక దశాబ్దం తర్వాత అంటే 1970-77మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకుముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతమవడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో 1922లో వెనిజులాలో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. ఈ రెండు దేశాల్లోనూ ఇతర రంగాలు అభివృద్ధి చెంది ఉండకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ ఆయిల్ రంగంవైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తిస్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో డచ్ డిసీజ్ లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి డచ్‌డిసీజ్ లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యూఏఈ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా పూర్తిస్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారమివ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి. ●

# భారత ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకం: ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, మార్చి 8:** భారత ప్రగతి అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా నిరంతరం పనిచేస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారిశక్తి విజయాలను మరోసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రగతిలో మహిళల పాత్రను ఎప్పటికీ మరువలేమని అన్నారు. నవీనభారతావనికి నారీశక్తి ఎంతో కీలకమని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో అవిరళ కృషిచేసిన మహిళా మహనీయుల పేర్లను, వారి జీవిత ప్రయాణాలను ఈసందర్భంగా పేర్కొన్నారు. మన్‌కీ బాత్‌లోకూడా ఈ మహిళా మణుల జీవితగాధలను ప్రస్తావించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు.

# త్రిపుర సిఎంగా రెండోసారి మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం



## కేబినెట్‌లోకి తొమ్మిది మంది మంత్రులు

**అగర్తలా, మార్చి 8:** ఈశాన్యంలోని అత్యంత సున్నిత సరిహద్దు కలిగిన రాష్ట్రం త్రిపురలో రెండోసారి ముఖ్యమంత్రిగా మాణిక్‌సాహా బుధవారం ప్రమాణస్వీకారంచేసారు. 70 ఏళ్ల సాహాతోపాటు ఎనిమిది మంది మంత్రులు కూడాప్రమాణం చేసారు. వారిలో రతన్‌లాల్‌నాథ్; పరంజిత్ సింఘరాయ్, శాంతన చక్మా, బికాస్ దెబ్‌బర్మ, శుక్లాచరణ్ నోవాటియాలు ప్రమాణ స్వీకారంచేసినవారిలో ఉన్నారు. రాష్ట్ర గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్య వీరందరిచేత ప్రమాణంచేయించారు. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్‌లు కూడా మాణిక్‌సాహా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ఎనిమిది మంది మంత్రులు బిజెపినుంచి కాగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టినుంచి కూడా ఒకరికి స్థానం కల్పించారు. వారే నోవాటియా. తొమ్మిది మంది మంత్రుల కేబినెట్‌లో నలుగురు కొత్తవారుకాగా ఐదుగురు మంత్రులు అంతకుముందు కేబినెట్‌లో పనిచేసినవారే. భగబాన్‌దాస్, మనోజ్‌కాంతిదేబ్; రామ్‌ప్రసాద్‌పాల్, రామాదా జమాతియాలు గత ప్రభుత్వంలో పనిచేసారు. ఇపుడు వీరందరినీ కొత్తకేబినెట్‌లో స్థానం కల్పించలేదు. ముగ్గురు గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో బెర్తులు లభించాయి. కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ ఈ ఎన్నికల్లో ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఆమె మాత్రంప్రమాణంచేయలేదు. మరో మూడు మంత్రుల స్థానాలు కూడా భర్తీచేయాల్సి ఉరంది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేసాయి. ఎన్నికలనంతర హింసపై వారు నిరసన తెలిపారు. పిసిసి అధ్యక్షుడు బిరజిత్ సిన్హా మాట్లాడుతూ మాణిక్‌సాహా ప్రమాణస్వీకారం బాయ్‌కాట్‌చేస్తున్నట్లు ప్రకటించారు. తిప్రా మోతానుంచి ఎన్నికయిన 13 మంది ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. అయితే పార్టీ సుప్రీమో ప్రద్యోత్‌కిశోర్ మాణిక్య దేబ్‌బర్మ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ టిప్రా ఎప్పటికీ వేచిచూసే ధోరణికి అంగీకరించదని పేర్కొన్నారు. మా రాజ్యాంగపరమైన సమస్య పరిష్కారానికి కేంద్రంతో సంప్రదింపులు కోరుతున్నామని, 14 లక్షల మందిటిప్రా ప్రజల భవిష్యత్తును కోరుతున్నట్లు తెలిపారు.

త్రిపురలోని అసెంబీన లెన్నికల్లో బిజెపి 32 స్థానాలు గెలుచుకోగా మిత్రపక్షం ఐపిఎఫ్‌టి ఒకస్థానం దక్కించుకుంది. గతంలో 2022లో కూడా మాణిక్‌సాహా ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆనాటి సిఎం బిప్లబ్‌కుమార్‌దేవ్‌ను మార్చి ఆయనస్థానంలో సాహాను నియమించారు. త్రిపురలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నందున బిప్లబ్‌దేబ్ ప్రభావం తగ్గుతున్నందున బిజెపి వెంటనే ఆతడిని మార్చి సాహాను నియమించింది.

## హోలీ వేడుకల్లో సందడి చేసిన యుఎస్ అత్యున్నత అధికారి

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీలోని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధికారిక నివాసంలో బుధవారం హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రులు జైశంకర్, కిరణ్ జిజుతో పాటు యుఎస్ అత్యున్నత అధికారి గినా రైమోండో పాల్గొన్నారు. ఆమె ముఖానికి రంగులు పులుముకుని, ఓ దండ ధరించి డ్రమ్ బీట్‌లకు లయబద్ధంగా స్టెప్‌లు వేసి సందడి చేశారు. ఆ వేడుకలో కృష్ణుడి వేషధారణలో ఒక కళాకారుడు అక్కడున్న ప్రేక్షకులను బాగా అలరించాడు. కాగా ఇండో యుఎస్ సిఇఒ ఫోరమ్‌లో పాల్గొనేందుకు యుఎస్ వాణిజ్య కార్యదర్శి రైమోండో న్యూఢిల్లీ వచ్చారు. ఆమె మార్చి 7 నుంచి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆమె భారత్ యుఎస్‌ల మధ్య కొత్త వాణిజ్య, పెట్టుబడి అవకాశాలకు మార్గం సుగమం చేసేలా వివిధ రంగాల సహకారంపై చర్చిస్తారు. గతేడాది యుఎస్ ఇండియా సిఇఒ ఫోరమ్‌ను కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ఎంఎస్ రైమోండో గత నవంబర్‌లోనే ప్రారంభించారని యుఎస్ వాణిజ్య విభాగం పేర్కొంది.



## పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే
### ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంభోజ్ విమర్శలు



**న్యూయార్క్, మార్చి8:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితిలో మహిళల భద్రతపై చర్చ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాక్‌కు భారత్ గట్టి సమాధానమిచ్చింది. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని దుయ్యబట్టింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో మహిళ, శాంత, భద్రత అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మరోసారి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఐక్యరాజ్యసమితికి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ చర్చ ఆవశ్యకతను మేం గుర్తించి దానికి పూర్తి గౌరవిస్తున్నాం. దానిపైనే మా దృష్టంతా. ఈ సమయంలో జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని ఆమె మండిపడ్డారు. కశ్మీర్ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ పూర్తిగా భారత్‌లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. పొరుగు దేశంతో తాము సాధారణ సంబంధాలనే కోరుకుంటున్నామని న్యూఢిల్లీ మరోసారి స్పష్టం చేసింది. అయితే ఆ బంధం కొనసాగాలంటే భీభత్సం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పైనే ఉందని నొక్కి చెప్పింది.

## బాద్‌షా మేకప్‌రూమ్‌లో నక్కిఉన్న ఆగంతకులు

**ముంబయి, మార్చి 8:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడిన ఆగంతకులు పోలీసులనుంచి తప్పించుకోవడంకోసం బాద్‌షా మేకప్‌రూమ్‌లోనే ఎనిమిది గంటలపాటు నక్కి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గత వారంలో కొందరు గుర్తుతెలిని వ్యక్తులు షారూక్‌ఖాన్ ఇంట్లోకి చొరబడ్డారు. ఇద్దరు యువకులు పఠాన్ సాహిల్ సలీమ్‌ఖాన్, రామ్ సరాఫ్ కుష్వాహాలుగా పోలీసులు వీరిని గుర్తించారు. గుజరాత్‌లోని బారుచ్‌ప్రాంతంనుంచి వచ్చినవీరు పఠాన్ హీరోను కలిసేందుకు వచ్చారు. అయితే సెక్యూరిటీ గార్డులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. చొరబాటుకు యత్నించిన అభియోగాలకింద వీరిపై ఐపిసి కింద కేసులునమోదుచేసారు. షారూఖ్‌ఖాన్ భవనంలోని మూడో అంతస్తులో ఉన్న మేకప్‌రూమ్‌లో వీరు దాక్కున్నట్లు గుర్తించారు. ఇద్దరు నిందితులు కూడా ఖాన్‌ను కలిసేందుకు ఆయన నివాసం మన్నత్‌లోకి చొరబడ్డారు. ఆయన మేకప్‌రూమ్‌లోకి వెళ్లి ఖాన్ వస్తాడని ఎనిమిది గంటలపాటు వేచి ఉన్నారు. తెల్ల వారుఝామున మూడు గంటలకు ప్రవేశించిన వీరిని పోలీసులు మరుసటిరోజు ఉదయం పదిన్నర గంటలకు పట్టుకున్నారు. బంగ్లా మేనేజర్ కల్లీన్ డి సౌజా మాట్లాడుతూ ఇద్దరి చొరబాటుపై ఫిర్యాదుచేసారన్నారు.

## అతివ ఆలోచన.. సంపన్న దేశాన్ని సృష్టించగలదు

**న్యూఢిల్లీ, మార్చి 8:** మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నప్పటికీ, లింగ సమానత్వం కోసం ఇంకా కృషి చేయాల్సిన అవసరముందని భారత ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె దేశ మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఆడపిల్లలు ఇంటికే కాదు, యావత్ దేఆనికి గర్వకారణమని తెలిపారు. అటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ ప్రముఖులు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా నారీశక్తిని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. నేడు మహిళలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మునుపెన్నడూ లేని రికార్డులు సాధిస్తున్నారు. నాయకత్వ స్థానాల్లోనూ ప్రతిభ చాటుతున్నారు. వారి ఆలోచనలు, విలువలు, సంతోషకరమైన కుటుంబాన్ని, ఆదర్శవంతమైన సమాజాన్ని, సంపన్న దేశాన్ని తయారుచేయగలవు. లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడానికి మనం ఇంకా కృషి చేయాల్సిన అవసరముంది. నాణ్యమైన విద్య ద్వారా మన ఆడ బిడ్డలను మరింత శక్తిమంతం చేసేందుకు దేశం కట్టుబడి ఉంది. మన ఆడపిల్లలు మన కుటుంబాలకు కాదు, యావత్ దేశానికే గర్వకారనం. అతివల భవిష్యత్తు మరింత సంతోషకరంగా ఉండాలని, వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మన జీవితంలో అతివల సహకారాన్ని గుర్తించడానికి ఇది ఒక సందర్భం. మహిళా సాధికారతతోనే సమాజ సాధికారత. మెరుగైన ప్రపంచ నిర్మాణం కోసం మన సోదరీమణులు, కుమార్తెలకు అండగా నిలబడాలనే సంకల్పంతో ముందుకెళ్దాం అని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన నారీ శక్తి సాధించిన విజయాలకు అభినందనలు. దేశ పురోభివృద్ధిలో మహిళల పాత్రకు మేం ఎంతో గర్విస్తున్నాం. మహిళా సాధికారత కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నారీ శక్తికి యావత్ భారతం గర్విస్తోంది. దేశ నిర్మాణంలో వారి త్యాగాలు అనంతరం. వారి ధైర్యం, సాహసం, దృఢ సంకల్పం మనలో ఎంతో స్ఫూర్తి నింపుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ సెల్యూట్ అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.




## ముంబయి తీరంలో నేవీ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

**ముంబయి, మార్చి 8:** భారత నౌకాదళానికి చెందిన తేలికపాటి హెలికాప్టర్ రోజువారి విధినిర్వహణలో ఉండగానే ఆకస్మికంగా విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ అయింది. అయితే హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు నావికాదళ సిబ్బంది పైలట్లకు ఎలాంటిప్రమాదం లేదు. వెనువెంటనే నావికాదళం పెట్రోలింగ్ విమానం వారిని సురక్షితంగా బయటకి తరలించింది. వెంటనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అల్లంత ఎత్తున ప్రయాణించే హెలికాప్టర్ వెంటనే దూసుకుంటూ సముద్రజలాల్లోకి వచ్చేసింది. జలాలపైనే తేలియాడేవిధంగా పైలట్ ప్రయత్నిస్తున్న తరుణంలో నౌకాదళం రక్షక వాహనం అక్కడికి చేరుకుని అందరినీ రక్షించింది. ఐఎన్ఎస్ శిక్రాలో నేవి హెలికాప్టర్‌లోనే వారిని వైద్యపరీక్షలకు తరలించినట్లు తెలిపారు. ముగ్గురు ప్రస్తుతం ఎలాంటి హాని లేకుండా సురక్షితంగా ఉన్నారన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు కూడా నౌకాదళం అధికారులు ఆదేశించారు. ముంబయి కోస్తా తీరప్రాంతంలో తరచూ నావికాదళం హెలికాప్టర్లు తనిఖీలకు గస్తీలు తిరుగుతుంటాయి. అదేపనిలో ఈ హెలికాప్టర్ చక్కర్లు కొడుతున్న సమయంలోనే విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. పైలట్ నేర్పుతో కొంతమేర ప్రమాదంనుంచి బయటపడినట్లు నావికాదళంప్రకటన విడుదలచేసింది.

## మనీష్ సిసోడియా హత్యకు కుట్ర: ఆప్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయి జ్యుడిసియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలుకు వెళ్లిన ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య నేత మనీష్ సిసోడియా భద్రత విషయంలో ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యకతం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన నేరస్తులను ఉంచే తీహార్ జైలుకు సిసోడియాను పంపించడంతో ఆయనభద్రత పట్ల ఆందోళన చెందుతున్నట్లు ఆప్ నేత సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. మొదటి సారి ఖైదీని ఎవరినైనా అలాంటి నేరస్తుల మధ్య లోగడ ఉంచారా? అని ప్రశ్నించారు. విచారణలో ఖైదీని తీహార్‌జైలు ఒకటో సెల్‌కు పంపిచడం ఇదే మొదటిసారి అని ఆప్‌నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. ఒకటో సెల్‌లో ప్రమాదకర నేరస్తుల మధ్య ఉంచినట్లు ఆరోపించారు. విచారణలో ఉన్న వ్యక్తిని సెల్ నంబర్‌లో ఒకటిలో ఉంచ లేదు. హత్యలకు పాల్పడినవారు అక్కడ ఉన్నారు. మనీష్ సిసోడియాకు విపాసన సెల్‌లో ఉంచాలని కోర్టు నుంచి ఆదేశాలున్నాయి. మేము రాజకీయ ప్రత్యర్థులం. కేంద్రం రాజకీయహత్య లకు పాల్పడుతుందా? అని సౌరభ్ పేర్కొన్నారు.

## ప్రపంచదేశాల్లో 68 కోట్లు దాటేసిన వైరస్ కేసులు
### 68.06 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, మార్చి 8: ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.06 లక్షలమంది చని పోయారు. మరో 40,518 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 65.38 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమందిచనిపోయారు. మరో 6484 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.66 లక్షలమంది ఇప్పటికి మృత్యువుతోపోరాటంచేస్తు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.13 లక్షలమంది చనిపోయారు. మరో 7733 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.01కోట్లవరకూ నమోదుకాగా మరో 30.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.46 కోట్లకుపైగా కేసులురాగా 15.37 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,186 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి 2,58,603 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,62,747 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 26,221 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 1,39,703 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

## భారత్‌లో అమెరికా రాయబారిగా గార్సెట్టి నియామకం
### సెనేట్ ఓటింగ్‌కు అధ్యక్షుడు బైడెన్ ప్రతిపాదన

**వాషింగ్టన్, మార్చి 8:** భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టి నియామకానికి అమెరికా సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంది. అధ్యక్షుడు జోబైడెన్ లాస్ ఏంజెల్స్ మాజీ మేయర్ ఎరిక్ గార్సెట్టిని భారత రాయబారిగా నియమిస్తున్నట్లుప్రకటించారు.



అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఆమోదించాలిసన ఉంది. అయితే 52 ఏళ్ల గార్సెట్టిపై లైంగిక అనైతిక ప్రవర్తన వంటివి ఉన్నాయి. మేయర్ కార్యాలయంలోని సిబ్బందిపట్ల అనుచితంగా వ్యవహరించేవారన్న ఆరోపనలున్నాయి. భారత్‌లో గడచిన రెండేళ్లుగా అమెరికా రాయబారి పదవి ఖాళీగానే ఉంది. బైడెన్ యంత్రాంగం గత ఏడాది ఎలిజెబెత్ జోన్స్‌ను ఛార్జ్‌డి అఫైర్స్‌గా తాత్కాలికంగా నియామకంచేసారు. గార్సెట్టిని జోబైడెన్ గత 2021 జులైలోనే నియమించారు. అయితే ఆయన నియామకాన్ని సెనేట్ ఓటింగ్‌కెఉ తెచ్చారు. అధికార డెమొక్రాట్లు ఆయనకు సానుకూలంగా మెజార్టీ సభ్యులు రాలేదు. రిపబ్లికన్లు, మరికొందరు గార్సెట్టిపార్టీ ప్రతినిధులు ఆతని నామినేషన్‌ను తిరస్కరించారు. ప్రత్యేకించి లాస్‌ఏంజెల్స్ మేయర్ కార్యాలయ సిబ్బందిపై లైంగిక హింసకు పాల్పడిన ఆరోపణలే ఆయనకు అడ్డంకిగా మారాయి. ఆయనపై ఉన్న అనిశ్చితి తొలగిపోయినా కాంగ్రెస్‌ప్రతినిదుల సభ ఆమోఎదం పొందలేదు. బైడెన్ మరోసారి గార్సెట్టిని ఈ జనవరిలో ప్రతిపాదించారు. సెనేట్ విదేశీ వ్యవహారాలకమిటీ ఓటింగ్ విధిగా పూర్తిచేయాల్సి ఉంది. ఇప్పటివరకూ ఓటింగ్ వాయిదాపడుతూ వచ్చింది. రిపబ్లికన్ సెనేటర్ చక్ గ్రాస్లీ గార్సెట్టి నామినేషన్ స్తంభింపచేయడంలో కీలకంగా వ్యవహరించారు. సెనేట్‌సభ్యులు ఆతనికి వ్యతిరేకంగా ఓటువేయాలని కోరారు. మేయర్‌గా ఉన్న కాలంలో ఉన్న ఆరోపణలపై గార్సెట్టి ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకున్నారని ఆయన ఆరోపించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 326
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,693

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 326 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,693కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,842 మంది కోలుకోగా 3076 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా, 79,89,207 మంది వరకు కోలుకున్నారు.

## మహిళావాక్కుల అణిచివేతలో ప్రపంచంలో అధ్వాన్నదేశం అఫ్ఘానిస్థాన్
### ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ నివేదిక



**ఐక్యరాజ్యసమితి,మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచదేశాల్లో మహిళల హక్కులనను హరించివేస్తున్న దేశాలపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగందృష్టిపెట్టింది. ప్రపంచ వ్యాప్తంగా మహిళా సంరక్షణలో అత్యంత అధ్వాన్నమైన దేశంగా ఆఫ్ఘనిస్తాన్‌ను పేర్కొంది. తాలిబన్ల పాలన చేపట్టిన తర్వాత మహిళలపై విధించిన ఆంక్షలు, ఉన్నతవిద్యపై నిషేధం, బురఖా ధారణ వంటివి అమలుచేస్తోంది. అంతేకాకుండా మహిళలు ఇల్లు విడిచి బయటకు రాకూడదన్న ఆంక్షలు కూడా అక్కడ ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి ఆఫ్ఘనిస్తాన్‌మిషన్ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదలచేస్తూ ఆఫ్ఘన్‌లోని తాలిబన్ పాలకులు ఇప్పటికీ ఏకపక్ష విధానంతో మహిళలను చూస్తున్నారని, వారిని ఇంటికేపరిమితంచేస్తున్నారని వెల్లడించింది. మహిళా హక్కులపరంగాచూస్తే తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచంలోనే అధ్వాన్నదేశంగా నిలుస్తోందని స్పష్టంచేసింది. ప్రజాబాహుళ్యంలోకి ఆఫ్ఘన్ మహిళలు, యువతులను రానీయడంలేదని, యుఎన్ మిషన్ ప్రతినిది రోజా ఒతున్‌బయేవా పేర్కొన్నారు. 2021 ఆగస్టులో పాలన పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఆఫ్ఘన్‌లోని కొత్త నాయకులు బాలికలు, మహిళలకు ఉన్నతవిద్యను నిషేధించారు. జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేయడాన్ని నిషేధించారు. తలనుంచి కిందిభాగంవరకూ కప్పుకునే తిరగాలని ఆదేశించారు. ఇళ్లనుంచి బయటకు రాకూడదని, ప్రభుత్వ నిర్ణయాల్లోకూడా వీరి పాత్ర ఉండకూడదని ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ కార్మికసంస్థ గణాంకాలప్రకారం ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల ఉపాధి 25శాతం తగ్గింది. తాలిబన్లు తమ ఆంక్షలను సమర్థించుకుంటున్నారు. మహిళలకు ఒక డ్రెస్‌కోడ్ అవసరమని, ఇంజనలరింగ్, వ్యవసాయం చదివేవారికి కూడా ఈ డ్రెస్‌కోడ్ వర్తిస్తుందన్నారు. అయితే ఈ ఆంక్షలు తాత్కాలికమేనని చెపుతున్నారు. అయితే ఈ ఆంక్షలకారణంగా ఆఫ్ఘన్‌లో అనేకమంది మహిళలు యువతులు ఆత్మహత్యల పాలవుతున్నారు.

బాలికా వివాహాలు, నిర్ణీత వయసుకుముందే గర్భధారణ వంటివి కొనసాగుతున్నాయి. పేదరికం తాండవిస్తున్నది. గృహహింస, లైంగిక హింస మహిళలపై పెచ్చుమీరిందని సమితి మానవహక్కుల మిషన్ అభిప్రాయపడింది. తాలిబన్ పాలకులపై అమెరికా వీసా ఆంక్షలను కూడా ప్రకటించింది.

## గ్యాస్ పైపులైన్‌ను ఉక్రెయిన్ మద్దతుదారులే పేల్చివేసి ఉండొచ్చు: అమెరికా

**వాషింగ్టన్, మార్చి 8:** జర్మనీ సహా ఇతర ఐరోపా దేశాలకు గ్యాస్ సరఫరా చేసే నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతపై అమెరికా సరికొత్త వాదనను తెరపైకి తెచ్చింది. తమకు వచ్చిన ఇంటెలిజెన్స్ ఆధారంగా ఉక్రెయిన్ అనుకూల గ్రూపు ఈ పని చేసి ఉండొచ్చని పేర్కొంది. అమెరికా దర్యాప్తు బృందాలు సంపాదించిన సరికొత్త ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఈ దాడిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ లేదా ఆయన సహాయకుల హస్తం లేదని వెల్లడించింది. రష్యా నుంచి పశ్చిమ ఐరోపాలోని దేశాలకు అనుసంధానిస్తూ నిర్మించిన నార్డ్‌స్ట్రీమ్ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగింది. దీనికి ఓ దేశం బాధ్యత తీసుకోలేదు. ఉక్రెయిన్ గత కొన్నేళ్లుగా ఈ గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈనేపథ్యంలో కీవ్ హస్తం ఉండొచ్చన్న అనుమానాలు వెల్లడైనా, ఆ తర్వాత ప్రభుత్వం, సైన్యం తమకు సంబంధం లేదని వెల్లడించాయి. ఆ తర్వాత ఏకంగా అమెరికా ప్రత్యేక దళాలే ఈ గ్యాస్ పైపులైన్‌ను పేల్చివేశాయని, తద్వారా ఐరోపా రష్యాపై ఆధారపడే పరిస్థితి నుంచి దూరం చేసిందని ప్రముఖ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ సిమోర్ హెర్ష్ కొన్నాళ్ల కిందట ఓ కథనం విడుదల చేశారు. దీనికి అప్పట్లో అమెరికా ఖండించింది. తాజాగా అమెరికా సరికొత్త ఇంటెలిజెన్స్ రిపోర్టులో పుతిన్ వ్యతిరేకులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు వెల్లడించారు. కానీ, వారెవరనే విషయాన్ని పేర్కొనలేదు. తమ వద్ద ఉన్నది ఎటువంటి ఇంటెలిజెన్స్ సమాచారమో వివరించేందుకు అమెరికా నిరాకరించింది. ఉక్రెయిన్‌తో సంబంధం ఉన్న పరోక్ష దళాలు దీనిలో పాల్గొన్నాయని మాత్రం వెల్లడిస్తోంది. వాస్తవానికి ఈ గ్యాస్ పైపులైన్‌పై దాడి జరిగిన సమయంలో తొలుత రష్యానే ఈ పనిచేసి ఉంటుందని అమెరికా సహా పలు దేశాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. కానీ తాజాగా రష్యా ప్రభుత్వానికి ఈ దాడితో సంబంధం ఉందనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదని అమెరికా అధికారులు వెల్లడించారు. మరోవైపు అమెరికా లేదా బ్రిటన్ జాతీయులకు ఈ దాడితో ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. మాకు ఎలాంటి సంబంధం లేదు: ఉక్రెయిన్ నార్డ్‌స్ట్రీమ్ పైపులైన్ పేల్చివేతలో తమ అనుకూల గ్రూపు హస్తం ఉందని అమెరికా మీడియాలో విడుదలైన నివేదికలపై ఉక్రెయిన్ స్పందించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడి సలహాదారు దీనిపై స్పందిస్తూ మా ప్రభుత్వంపై వచ్చే కుట్ర కోణాలను తెలుసుకోవడాన్ని ఎంజాయ్ చేస్తాను.



## కవితను చూసి తెలంగాణ సిగ్గుతో తలవంచుకుంటోంది: ఎంపి అరవింద్

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ మొదటి, ఆఖరి ఉద్యమంలో ఎవరికి తలవంచలేదని, కానీ ఇప్పుడు మీ ప్రమేయం చూసి దేశం ముందు సిగ్గుతో తెలంగాణ తలవంచుతోందని ఎంపి అరవింద్ అన్నారు. బుధవారం ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేయడంపై ఎంపి అరవింద్ ట్విట్టర్ వేదికగా పలు వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం 2014-2018 వరకు ఒక్క మహిళా కూడా మంత్రిగా లేదన్నారు. అప్పుడు నిజామాబాద్ నుంచి ఎంపిగా ఉన్న కవిత పార్టీలో ఆధిపత్యానికి స్పష్టమైన కారణాల వల్ల మహిళలకు కేబినెట్‌లో అవకాశం లేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చేతిలో ఓడిపోయి, ఆ తరువాత నెపోటిజం కోటాలో కవిత ఎమ్మెల్సీ అయ్యారన్నారు. ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలకసూత్రధారుగా రూపుదిద్దుకున్న తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడాలని ఆమె హఠాత్తుగా భావించడం, ప్రజల దృష్టిని మరల్చడానికి ఆమె చేసిన వ్యర్థప్రయత్నం మాత్రమే అన్నారు.

## దర్యాప్తు సంస్థలకు, బిజెపికి ఏం సంబంధం?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబంలో ఎవరిపై ఆరోపణలు వచ్చినా అది మొత్తం తెలంగాణ సమాజంపై వచ్చినట్లు చిత్రీకరించడం సబబుకాదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కవితకు నోటీసులు వస్తేనే ఈ విషయం ముందే తెలిసి, మహిళా చట్టంపై ధర్నా అని కొత్త రాగం అందుకున్నట్లు ఉం దన్నారు. దర్యాప్తు సంస్థలు వారి పని వారు చేసుకుంటారని, దానికి బిజెపికి ఏమీ సంబంధం ఉండదన్నారు. కక్షసాధింపు చర్యలకు మీరు పాల్పడుతారు కాబట్టి అందరూ మీ లాగే ఉంటారని అను కుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు అన్ని కక్ష సాధింపేనా అని అన్నారు.

## 250 మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలి

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ఆర్డర్ కాపీ లేదని 250 మంది హోంగార్డులను తొలగించారని, వారిని విధుల్లోకి తీసుకోవాలని సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. తొలగించిన నాటి వరకు వారు 10 సంవత్సరాలు వివిధ జిల్లాల్లో హోంగార్డులుగా విధులు నిర్వహించారన్నారు. ఆర్డర్ కాపీ లేదని విధుల నుంచి తొలగించడం దారుణం అన్నారు. 10 సంవత్సరాల నుంచి ఉద్యోగాలు లేక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ ఈ 250 మందిని విధుల్లోకి తీసుకుంటామని అసెంబ్లీలో హామీ ఇచ్చా ర న్నారు. కానీ వారిని విధుల్లోకి తీసుకోవడంలో జాప్యం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 250 హోంగార్డులను విధుల్లోకి తీసుకుంటామని మాట ఇచ్చారని, వారిని తీసుకోవాలన్నారు. కేబినెట్ సమావేశంలో ఈ 250 మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదు

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌లో మహిళలకు ప్రాధాన్యత లేదని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. బిఆర్ఎస్ (అప్పుడు బిఆర్ఎస్ పార్టీ) పార్టీలో 2014 నుంచి 2018 వరకు మహిళలకు పార్టీ పదవి కానీ మంత్రి పదవి కానీ ఇవ్వలేదన్నారు. ఇదేనా మీ మహిళా ప్రాధాన్యత అంటూ ప్రశ్నించారు. సోనియాగాంధీ ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేశారన్నారు. అదేవిధంగా యుపిఏ ఛైర్ పర్సన్‌గా పని చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ, ఏఐసిసి అధ్యక్షురాలు, భారత ప్రధానిగా పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ అత్యున్నత పదవిని అధిరోహించారన్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే, ప్రభుత్వానిదే అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంవల్లే ఎంతోమంది మహిళలు రాజకీయంగా చైతన్యవంతులు అయ్యారన్నారు. సాంకేతిక రంగంలో మహిళలు అభివృద్ధి చెందిన వారి కాళ్ల మీదవాళ్ళు నిలబడ్డారంటే అది రాజీవ్‌గాంధీ కృషి ఫలితమేనన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ రాహుల్‌గాంధీకే నక్సలైట్ భావాలు ఉన్నాయని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యం చేయడానికి కన్యకుమారిని నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీది శాంతియుత విధానం, సిద్ధాంతం అన్నారు. కవితకు ఈడి నోటీసులిస్తే విచారణ జరుగుతున్న నేపథ్యంలో తాను ఎలాంటి కామెంట్స్ చేయన్నారు. గతంలో టిడిపిలో ఉన్న సుజనచౌదరి లాంటి వారికి ఇలాంటి నోటీసులు ఇచ్చారన్నారు. బిజెపిలో జాయిన్ అవ్వగానే ఆకేసు ఏమైందో అందరికి తెలుసన్నారు. బిజెపిరాజకీయం కోసం ఏమైనా చేస్తుందన్నారు. ప్రతిపక్షాలపై ఈడి, సిబిఐ దాడులు బిజెపికి అలవాటే అన్నారు.

## ఇడి, సిబిఐ, ఐటి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలు

### తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఇడి, సిబిఐ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులపై మంత్రి స్పందించి మీడియాతో మాట్లాడారు. కేంద్ర సంస్థలన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. వాటిని ఉపయోగించి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. విపక్షాలను నిలువరించేందుకు నాయకులను బ్లాక్ మెయిల్ చేసేందుకు కేంద్ర వ్యవస్థలైన సిబిఐ, ఈడి, ఐటిలను బిజెపి వాడుకుంటుందన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కోసం ఈనెల 10వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష చేయాలని నిర్ణయించారని, ఈ నేపథ్యంలో నోటీసులు జారీ చేయడం బిజెపి కక్ష సాధింపు రాజకీయాలకు ఇది నిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపి ఆటలు సాగవని, సిఎం కెసిఆర్ ఎవరికి తలవంచే రకం కాదని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్‌కు ఎదుర్కొనే ధైర్యం లేకనే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతున్నందునే ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాల నాయకులను టార్గెట్‌గా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారన్నారు. మరి బిజెపి నేతల్లో ఎందుకు దాడులు జరగడం లేదని, వారందరూ నీతిమంతులేనా అని ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులు కక్ష సాధింపే: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం ఒక కక్ష సాధింపు చర్య అని, ఇది దుర్మార్గపు చర్య అని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. బుధవారం మేయర్ మాట్లాడుతూ లిక్కర్ స్కాం పేరుతో బిజెపి నాటకాలు ఆడుతుందన్నారు. మోడి విధానాలు ఎమ్మెల్సీ కంటే దారుణంగా ఉన్నాయన్నారు. బిజెపి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను వేధించేందుకు వాడుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. కవిత బిఆర్ఎస్ పార్టీ విస్తరణలో క్రియాశీలకంగా ఉన్నందునే బిజెపి క్రక్ష కట్టిందన్నారు. సిబిఐ, ఈడిల విచారణ తీరు సరిగా లేదని, తప్పుడు కేసులు బనాయిస్తున్న బిజెపికి తెలంగాణలో తగిన గుణపాటం చెబుతుందని, కవితకు అందరూ అండగా ఉంటారన్నారు. ఢిల్లీలో మహిళ హక్కుల రక్షణ, రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్న సమయంలో ఇటువంటి చర్యలు దురదృష్టకరమన్నారు.

# వైద్యరంగానికి పెద్దపీట: మంత్రి కెటిఆర్

### ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్యకేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించిన కెటిఆర్



బుధవారం వరంగల్ జిల్లాఎనుగల్ గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

**పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసి పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య కేన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసిఆర్‌తో మాట్లాడి ఏనుగల్లు గ్రామానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఈ గ్రామం చుట్టూ ఉన్న తండా ప్రజల కోసం గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా గడ్డపార తండాకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పిస్తామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్య మని కరోనా వల్ల ఎంతో మంది ఎన్నో నరకాల ఇబ్బందులు పడ్డారని, విద్య, వైద్య రంగాలకి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లాకు ఒకటి మెడికల్ ఆసుపత్రి కట్టిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రతిమ పౌండేషన్ మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం గొప్ప విషయమని, డబ్బును అందరు సంపాదిం చాలని, కానీ కొందరు మాత్రమే దానిని మంచి పనులు కోసం ఖర్చు చేస్తారని, పుట్టిన ప్రాంతం మీద ఉన్న మక్కువతోని ప్రతిమ ఫౌండేషన్ వారు ఇంత మంచి కార్యక్రమం చేపట్ట డం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. స్వచ్ఛమైన నీరు,గాలి,ఆహారం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా గోదావరి, కృష్ణ, నీరు ప్రతీ ఇంటికి అందిస్తున్నామన్నారు. హరిత హారంలో 240 కోట్ల మొక్కలను పెట్టి స్వచ్ఛమైన గాలి ని అందిస్తున్నామన్నారు. ఎండాకలంలో కూడా చెరు వులు, కాలవలు, నిండుగా ఉన్నాయి. ప్రతీవాగు మీద చెక్ డ్యాము కనిపిస్తుందని కేసీఆర్ అంటే కేఅంటే కాలు వలు, సీఅంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు మొత్తం జయలమయం చేయి రైతన్నలకు అండగా నిల బడీ రైతుబంధు ఇచ్చి రైతు బీమా ఇచ్చిన గొప్పవ్యక్తి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలకు నేను ఎంత సేవ చేసిన తక్కువే అని ఈ గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానన్నారు. మీ అందరికి రుణపడి ఉంటామన్నారు. ఎవరి సాయం లేకున్నాబాగా ఎదిగి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న బోయినపల్లి కుటుంబ సభ్యులను అందరు అభినందించాలన్నారు. నా శక్తి కొద్ది ఈ గ్రామం కోసం రోడ్డు సదుపాయాలను కల్పించామన్నారు. మహిళల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా ఎక్కువ గ్రామాల్లో మహిళలకు ఎక్కువ అవగాహన లేకపోవడం ల్ల టెస్టులు చేయించుకోవడం లేదు. బయట ప్రైవేటుగా ఏయించుకోవాలంటే చాలా ఖర్చు అవుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా క్యాన్సర్ శిబిరం మీకు ఉపయోగపడుతుందన్నారు. మీరు అందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ ఛైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. హరిణి, ప్రతీక్, బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వంగల్ రూర్బు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీలు పసునూరి దయాకర్, ఒద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, డీసీసీబీ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ జడ్జిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం?

### మహిళా దినోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్ మార్చి 8 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ బిడ్డ దొంగ దందాలతో ప్రజలకు ఏం సంబంధం? కవిత దొంగ దందాను ప్రజల కోసం చేస్తున్నారా? రుణ మాఫీకి చేస్తున్నారా? జీతాలు ఇస్తున్నారా? నిరుద్యోగ భృతి ఇస్తున్నారా అం టూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. లిక్కర్ స్కాంతో బిఆర్ఎస్ వికెట్ క్లీన్‌బౌల్డ్ కాబోతుందన్నారు. ఈ స్కాంలో దోషులెవరిని మోడీ ప్రభుత్వం వదలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బండి సంజయ్‌తో పాటు మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి, కార్యదర్శి జయశ్రీ, జాతీయ మహిళా మోర్చా నాయకులు నళిని, కరుణాగోపాల్, తుల ఉమలు పాల్గొన్నారు. మహిళల గురించి ఆలోచించి, గౌరవించి, ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సాహించే పార్టీ బిజెపి మహిళలు శక్తి స్వరూపలు, దేవతలుగా కొలిచే సంస్కృతి మనదన్నారు. మహిళా ఇంకా వంట గదికే పరిమి తం కావాలనుకోవద్దన్నారు. అయినప్పటికీ వంటకే పరిమితమైన వాళ్లెందురో ఒకవైపు కుటుం బాన్ని పోషిస్తూనే, మరోవైపు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. వంటు చేసే యాదమ్మ మోదీగారికే వంటి పెట్టిందన్నారు. గంగమ్మ వంటి వాళ్లు ఈ రోజు టీవీల్లో యువతతో పోటీ పడుతున్నారన్నారు. తెలంగాణలో మహిళలకు అడుగడుగునా అవమానాలే, ప్రీతి హత్య జరిగితే కెసిఆర్ కొడుకుకు పరామర్శించే టైం లేదని, కానీ సానియా మీర్జా వద్దకు మాత్రం వెళతాడన్నారు. నరేంద్ర మోడి మహిళల గొప్పతనాన్ని అమెరికాలో చెప్పారన్నారు. బిజెపి సంస్థాగత పదవుల్లో 30శాతం మహిళలకు అవకాశం కల్పిస్తున్నాం అన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి మహిళలు కీలక పాత్ర పోషించాలని, మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలన్నారు.



బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీచర్లు

## స్పౌజ్ బదలీలను వెంటనే చేపట్టండి

### సిఎం కెసిఆర్‌కు మహిళా టీచర్ల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** 2100 దరఖాస్తుల్లో కేవలం 30శాతం మాత్రమే స్పౌజ్ బదిలీలు చేపట్టి పూర్తిగా అవకాశం ఉన్న క్యాడర్లను పక్కకు పెట్టం వల్ల బదిలీల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆవేదన మిగిలిందని మహిళా ఉపాధ్యాయులు వాపోయారు. మిగిలిన 70శాతం స్పౌజ్ బదిలీలలను వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మహిళా టీచర్లు విజ్ఞప్తి చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మహిళల అవేదన తీర్చండి -స్పౌజ్ బదిలీలతో దంపతుల ను కలపండి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. దంపతులుగా వేరువేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుండటంతో ఇటు కుటుంబానికి సరైన న్యాయం చేయలేకపోతున్నామని తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని వాపోయారు. చిన్నచిన్న పిల్లలకు కలిగిన ఉపాధ్యాయుల పరిస్థితి ఒకరకంగా ఉంటే వృద్ధాప్యంతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన టీచర్ల పరిస్థితి మరోరకంగా ఉందని అన్నారు. సుమారు 2100మంది దరఖాస్తు చేసుకోగా అధికారులు కేవలం 650మందినే బదిలీ చేశారని, మిగిలిన వారంతా బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నో క్లిష్ట సమస్యలను పరిష్కరించి సిఎం కెసిఆర్ తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీచర్లు విజయలక్ష్మీ, రమాదేవి, షబానాలతోపాటు వివిధ జిల్లాలను నుంచి వచ్చిన టీచర్లు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. భారత రాష్ట్రపతిగా మహిళ ప్రాతినిధ్యం వహించడం ద్వారా దేశ సమాజం ఎదుగుదలలో పాలుపంచుకోవడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా సిజిఎం అమిత్‌జింగ్రాన్ అన్నారు. ఎస్‌బిఐలో వివిధ స్థాయిలో అత్యధిక పోసుల్లో మహిళలు ఉన్నారని చెప్పారు.తమ సంస్థలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ ఎండి గౌరీ, సీనియర్ రిపోర్టర్ కట్టా కవిత, హోప్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ హిమజ, ఎస్‌బిఐ పదవీ విరమణ చేసిన మహారాఅలీలను అభినందించారు. అలాగే ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ నుపుర్‌జింగ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో డిజిపి భేటీ



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జర్నలిస్టులతో భేటీ అయిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులతో బుధవారం నాడు డిజిపి అంజనీ కుమార్ భేటీ అయ్యారు. లక్‌డికాపూల్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మహిళా జర్నలిస్టుల సాధక బాధకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు పోలీసు శాఖలో మహిళలకు పెరిగిన ప్రాధాన్యతను ఆయన వివరించారు. పోలీసు శాఖ అందిస్తున్న ఉత్తమ సేవలను, పురుషుల తో పోటీపడి మహిళా పోలీసులు అందిస్తున్న సేవలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కోవిడ్ సమయంలో పోలీసు శాఖ చేబట్టిన చర్యలను వివరించే చిన్నపాటి పుస్తకాన్ని మహిళా జర్నలి స్టులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐడి అదనపు డిజి మహేష్ భగవత్, శాంతి భద్ర తల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, తరుణ్ జోషి, డిఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక న్యాయమేది?

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా బిసిలకే అవకాశం ఇవ్వాలి

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనలో ముగ్గురు అగ్రకుల సామాజిక వర్గాల వారికి కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 50శాతం పదవులు బడుగు, బలహీనవర్గాలకు ఇస్తామని పార్టీ రాజ్యాంగంలో రాసుకున్నామని చెప్పిన సిఎం కెసిఆర్ గతంలో జరిగిన ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో, అదేవిధంగా రాజ్యసభ పదవుల్లో,మళ్ళీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాలకే పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పక్కరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి తమ రాష్ట్రంలో 18ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ,ఎస్టీ ,బిసిలకు 14పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే...కెసిఆర్ మాత్రం అగ్రకులాల వారికి అగ్రతాంబూలం ఇస్తున్నాడమన్నారు. గతంలో ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మెల్సీల్లో ఒకరైన గంగాధర్‌గౌడ్ బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని పక్కకు పెట్టి ,వెలమ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కుమార్‌కు మాత్రం మళ్ళీ అవకాశం కల్పించడం వెనక ఉన్న మతలబేంటని ప్రశ్నించారు. జెండాలు మోసి, జిందాబాదులు కొట్టేది బిసిలైతే పదవులు మానరతం అగ్రకులాలకు ఇస్తారా అని ప్రశ్నించారు. ఇదే వైఖరి అవలంభిస్తే బిఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో మనుగడ సాధించడం కష్టమవుతుందని ఆయన అన్నారు. త్వరలో ప్రకటించే గర్నర్‌కోటాలైనా ఇద్దరు బిసిలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ వి రవిందర్, ఆయన సతీమణి నిర్మల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగినులను సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పి ఇందిర, ప్రవీణుత, కల్యాణి, భవాని, పద్మా వతి, విద్య, పావని, సునీత, సంపతి, అన్నపూర్ణలను సన్మానించగా, పోటీల్లో గెలుపొందిన లీగల్ సెల్ విభాగ టైపిస్ట్ దివ్యాంగురాలైన నమితను ప్రత్యేకంగా అభినందించారు.

## బాసర అమ్మవారి సన్నిధిలో మహిళా ట్రైనీ ఐఎఎస్‌లు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** బాసర అమ్మవారిని ట్రైనీ ఐఏఎస్‌లు సందర్శించుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బాసర అమ్మవారి సన్నిధికి దేశంలోని వివిధ రాష్ట్రాల క్యాడర్లకు చెందిన 15 మంది మహిళా ట్రైనీ ఐఏఎస్‌లు బాసరలోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ ఆనవాయితీ మర్యాదలతో మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకకుంకుమార్చన పూజా కార్యక్రమాల తదుపరి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరిని పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఆలయ చిత్ర విశిష్టతను గూర్చి వీరికి వివరించారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -25

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి8:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగాతగ్గాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో 25పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,855 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3996మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,30,054 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,608మంది కోలుకోగా (99.50శాతం) బుధ వారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 136 కు చేరింది. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ను బెదిరించిన పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నల్ల గొండ జిల్లాల్లో బడుగు, బలహీనవర్గాలను రాజకీయాలలో, ప్రధాన పార్టీ నేతలుగా ఉండకుండా అడ్డుపడుతూ తమ ఆధిపత్యం కోసం ఇలాంటి బెదిరింపులు, హత్యా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అవినీతి సొమ్ముతో అక్రమ కాంట్రాక్టర్లతో రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న కోమటిరెడ్డి అహంకారంతో ఈ విధంగా బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మహాసభను నిర్వహించి నాటి నుంచి నేటివరకు అనేక పోరాటాలు నిర్వహించిన చెరుకు సుధాకర్‌గౌడ్‌ను చంపుతానని బెదిరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. కోమటిరెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి నిలబడినా చిత్తుచిత్తుగా ఓడించకతప్పదని, ఆయన పతనం నేటితో ప్రారంభమైందని హెచ్చరించారు. ఈ సంఘటనలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీనుంచి బహిష్కరించాలని, చెరుకు సుధాకర్ గౌడ్ ప్రాణానికి హానీ జరగకుండా పూర్తి బాధ్యత కోమటిరెడ్డి వహించాలని, అంతేకాకుండా సుధాకర్‌కు పూర్తి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ కుమార్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పోతగాని ఐలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్ తదితరులు

## వాగులో పడి తాత, మనవడు మృతి

**ములుగు, మార్చి 8 ప్రభాతవార్త:** మనవడికి ఈత నేర్పడానికి వెళ్లి వాగులో పడి తాత, మనవడు మృతిచెందిన సంఘటన అడవిమజీద్ గ్రామంలో చోటు చేసుకుంది. ములుగు ఎస్ఐ రంగాకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలపరిధిలోని అడవిమజీద్‌గ్రామానికి చెందిన పిట్టల వెం కటయ్య(60), మనవడు జశ్వంత్(12) ఇద్దరు కలిసి మంగళవారం మధ్యా హ్నం పొలం వద్దకు వెళ్ళొస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు. రాత్రి 7అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్ళి చూడగా అక్కడ కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు అంతా వెతికినప్పటికీ కనిపించకపోగా కొండపోచమ్మ సాగర్ కాలువ సమీపంలో మృతుని టివిఎస్ వాహనం, బట్టలు, చెప్పులు కనిపించాయి. దీంతో వెం టనే కాలువలో వెతికిన ఫలితం లేకపోగా పక్కనే ఉన్న కుడిగుంట్ల వాగు గుంతలో వెతకగా అందులో తాత, మనవడి శవాలు దొరికాయి. మనవడికి ఈత నేర్పించడం కోసం తాత వాగు వద్దకు వెళ్ళగా వాగుగుంత లోతుగా ఉండడంతో అదుపుతప్పి గుంతలో పడిపోయారని బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కుటుం బసభ్యులు ఫిర్యాదు చేశారు. వీరి మరణానికి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాత, మనవడి మృతితో గ్రామంలో విషా దఛాయలు అలుముకున్నాయి. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పిట్టల వెంకటయ్య, జశ్వంత్ (ఫైల్)

# ఉమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీకి హ్యాట్రిక్ ఓటమి

## 11 పరుగుల తేడాతో గెలిచిన గుజరాత్ టైటాన్స్



గుజరాత్ జెయింట్స్ భారీ స్కోరునమోదుచేసింది. ఓపెనర్ సోఫియా డంక్లీ 28 బంతుల్లో 65 పరుగులు

**ముంబయి:** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహిళా ప్రీమియర్‌లీగ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు తొలిగెలుపు సాధించింది. ఆర్సీబీకి వరుసగా మూడో ఓటమితో లీగ్‌లో హ్యాట్రిక్ ఓటమి నమోదుచేసింది. 202 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆర్సీబి మహిళాజట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 190 పరుగులుచేసి 11 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. సోఫీ డివైన్ 45 బంతుల్లో 66 పరుగులు, హెథర్‌నైట్ 11 బంతుల్లో 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచి రాణించినా చేయాల్సిన స్కోరు ఎక్కువగా ఉండటం మిగిలిన క్రికెటర్లు విఫలం కావడంతో ఆర్సీబీకి ఓటమి ఎదురయిందిజ. గుజరాత్ బౌలర్లలో ఆష్లే గార్డనర్ మూడు వికెట్లు తీస్తే అన్నాబెల్ సదర్‌ల్యాండ్ రెండు, మాన్సీజోషి ఒక వికెట్‌తీసారు. అంతకు ముందు చేసి విధ్వంసంచేసింది. హర్లిన్‌డియోల్ 45 బంతుల్లో 67 పరుగులుచేసి ఆమెసైతం అర్థసెంచరీలు నమోదుచేసింది. దీనితో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 201 పరుగులుచేసింది. ఆర్సీబీ బౌలర్లలో శ్రేయాంక పాటిల్, హెథర్‌నైట్‌లు చెరో రెండు వికెట్లుతీసారు. ఈమ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ భారీ స్కోరు నమోదుచేసింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో శ్రేయాంక్‌పాటిల్ బౌలింగ్ విజృంభించడంతో గుజరాత్ స్కోరు కాస్త కట్టడి అయింది. ముఖ్యంగా ఓపెనర్ సోఫియా డంక్లీ ఆకాశమే హద్దుగా చెలరేగింది. ఆర్సీబీ బౌలర్లను ఆరంభంనుంచే ఉతికి ఆరేసింది. 18 బంతుల్లోనే అర్థసెంచరీ నమోదుచేసి వుమన్స్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత వేగంగా అర్థసెంచరీ రికార్డును సృష్టించింది. మొత్తంగా మహిళా టి20 క్రికెట్‌లో ఇది నాలుగో వేగవంతమైన అర్థసెంచరీ కావడం గమనార్హం. కాగా ఈ టోర్నీలో బెంగళూరు, గుజరాత్ జట్లు రెండు మ్యాచ్‌లు ఆడితే రెండింటిలోనూ ఓడిపోయాయి. దాంతో బోణీకోసం చూస్తున్న ఈరెండు టీమ్స్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఊరటలభించింది.

## ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదుల అరెస్టు



**శ్రీనగర్, మార్చి 8:** జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. వారి వద్ద నుంచి ఆయుధాలు, పెద్దఎత్తున మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే, లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు మిలిటెంట్లు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఉత్తరకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా కుంబర్ వద్ద అరెస్టు చేసినట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. రెండు ఏకే 47 తుపాకులు, బుల్లెట్లు, 15 ఏకే 47 రౌండ్లు, నిషేధదిత లష్కరే తోయిబా (టిఆర్ఎఫ్) 20 బ్లాంక్ పోస్టర్లు సహా పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బారాముల్లా పోలీసులు, 176 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కుంబర్‌లోని మోంచ్ ఖుద్ గ్రామంలో ఉగ్రవాదులు ఉన్నారన్న పక్కా సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో జంద్ పాల్ కుంజర్‌కు చెందిన ఖుర్షీద్ అహ్మద్ ఖాన్, రియాజ్ అహ్మద్ ఖాన్ అనే ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరేతోయిబాలో ఉగ్రవాద సహచరులుగా పనిచేస్తున్నట్లు విచారణలో ఇద్దరు నిందితులు వెల్లడించారు. వెంటనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కుంజర్, పరిసర ప్రాంతాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఉగ్రవాద సహచరులు ఈ అక్రమ మందుగుండు సామగ్రిని పొందారని పోలీసులు వెల్లడించారు. కుంజర్ పోలీసు స్టేషన్‌లో ఆర్మ్స్ అండ్ యుఎ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ ఆస్తులు తరిగి కల్వకుంట్ల ఆస్తులు పెరిగాయి

≫ ఎక్కువుందనే బేటీ బచావో బేటీ పడావో పథకం తీసుకొచ్చారని గుర్తుచేశారు. మోడీ హయాంలో కేంద్రంలో మహిళా మంత్రుల సంఖ్య పెరిగిందన్నారు. అట్టడుగు వర్గాలను సైతం గుర్తించి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేశారన్నారు. కేసీఆర్ మాత్రం గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని గుర్తుచేశారు. మొదటి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని చెప్పి దళిత సమాజానికి వెన్నుపోటు పొడిచారన్నారు. దళిత బంధు నేడు టీఆర్ఎస్ బంధుగా మారిందన్నారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రధానిని తిట్టడానికే బీఆర్ఎస్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని విమర్శించారు. కల్వకుంట్ల పాలన నుంచి విముక్తి కల్పించి గుణాత్మకమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య పాలన బీజేపీ అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐఏఎస్,ఐపీఎస్‌లకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. గవర్నర్ వ్యవస్థనే అవమానం చేస్తూ మంత్రులు మాట్లాడడం బాధాకరమన్నారు. పేదోడికి రోగం వస్తే మరణమే శాసనం అయిందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5లక్షల వైద్య సదుపాయాలు పొందే అవకాశం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు.కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అర్హులైన పేదలకు రేషన్ అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత తప్పు చేయకుంటే ఎందుకు తన సెల్‌ఫోన్లు పగులగొట్టిందో చెప్పాలన్నారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, నాయకులు ఎగ్గని నర్సింహులు,ఎన్‌పీ వెంకటేశం,శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



బుధవారం ప్రీతి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతిరాథోడ్

## ఇక కేంద్రంపై ముమ్మర పోరాటం

≫ కలకలం రేపింది. గురువారం విచారణకు రావాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. హైదరాబాద్ వ్యాపారి అరుణ్ రామచంద్ర పిళ్లైతో కలిపి కవితను ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో రామచంద్ర పిళ్లై కవితకు బినామీ అని ఈడీ మంగళవారం సిబీఐ ప్రత్యేక న్యాయస్థానం తెలిపింది. మద్యం వ్యాపారులు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు రూ.100 కోట్ల ముడుపులు ముట్టజెప్పిన సౌత్‌గ్రూప్‌లో కవిత పాత్ర కూడా ఉందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆమెకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీ మద్యం కేసులోనే గతేడాది డిసెంబర్ 11న కవితను ఆమె ఇంటివద్దే సిబిఐ అధికారులు విచారించారు. దాదాపు ఏడున్నర గంటలపాటు వివిధ అంశాలపై కవితను ప్రశ్నించారు. తాజాగా ఈడీ ఆమెకు నోటీసులు జారీ చేసింది.

**కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచదు**

కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచదని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి కుట్రలకు ఆస్కారం లేదని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ముమ్మాటికీ ఇది రాజకీయ కుట్రేనని, బురదజల్లే ప్రయత్నంలో భాగమేనని వెల్లడించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న బిఆర్ఎస్ ఎవ్వరికీ భయపడబోదని, కుతంత్రాలను తిప్పికొట్టే సమయం త్వరలోనే ఉందని హెచ్చరించారు. ఇకనైనా చిల్లర రాజకీయాలకు స్వస్తి పలకాలని కవిత హితవు పలికారు. ఈ క్రమంలో విచారణకు విధిగా హాజరవుతానని, చట్టాలను గౌరవించే వ్యక్తిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ఈడీ విచారణకు హాజరు కావడంతో పాటు ఎమ్మెల్సీ కవిత షెడ్యూల్ కార్యక్రమాలన్నీ యధావిధిగా ఉంటాయని భారత జాగృతి వర్గాలు వెల్లడించాయి.

## హోలీ సంబరాల్లో విషాదం

### హంద్రీనీవాలో గల్లంతైన రైల్వే ఎఎల్‌పి అమిత్‌ఖేర్

**గుంతకల్లు రైల్వే, మార్చి 8 ప్రభాతవార్త:** రంగుల పండుగ సందర్భంగా పలు రకాల రంగులను చల్లు కుంటూ ఆనందోత్సాహాలతో ఆనందంగా జరుపు కునే హోలీ పండుగ సంబరాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కడుపుచేత పట్టుకుని కూటి కోసం తన వారందరినీ వదులుకుని ఎక్కడో వేలాది కిలో మీటర్ల సుదూర ప్రాంతాల నుంచి అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజన్‌కు ఉద్యోగ రీత్యా వచ్చిన ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అంకిత్ ఖేర్ అనే ఇరవై ఎనిమిదేళ్లరైల్వే సీనియర్ సహాయ లోకో పైలెట్, తన సహచర మిత్రులతో కలిసి హోలీ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకునే సందర్భంలో స్థానిక పడమటి గుంతకల్లు సమీపంలోని హంద్రీనీవా కాలువలో హఠాట్టుగా పడిపోయాడు. కాలువలో నీటి ప్రవాహం తీవ్రంగా ఉండటంతో అంకిత్‌ఖేర్ హంద్రీనీవా కాలువలో గల్లంతు కావడం గుంతకల్లు రైల్వే వర్గాల్లో, కుటుంబాల్లో తీవ్ర విషాధాన్ని కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బందా ప్రాంతానికి చెందిన అంకిత్‌ఖేర్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్ష ద్వారా ఎఎల్‌పిగా ఎంపికయ్యాడు. 2020 మార్చి 02న మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు చీఫ్ క్ర్య కంట్రోలర్ డిపోలో ఎఎల్‌పిగా విధుల్లోకి చేరారు. బుధవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో తన సహచర మిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలను జరుపుకుటూ స్థానిక పడమటి గుంతకల్లురైల్వే స్టేషన్ ప్రాంతానికి స్నేహితులతో సరదాగా ఈత కోసం వెళ్లారు. ఈతకై ముగ్గురు కాలువలో దిగారు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ముగ్గురు కాలవలో కొట్టుకుపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు ఇద్దరిని రక్షించారు. అంకిత్ ఖేర్ కోసం స్థానికులు, అగ్ని మాపక సిబ్బంది, రైల్వే వర్గాలు, రూరల్ పోలీసులు గాలించినా చికటిపడే వరకు కూడా అతని జాడ కనిపించకపోవడంతో రైల్వే వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

# భారత్-ఆస్ట్రేలియా మధ్య 50 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం

### మూడు రోజుల పర్యటనకు భారత్ వచ్చిన ఆసీస్ ప్రధాని ఆల్బనీస్



బుధవారం గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంవద్ద గాంధీజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్

**న్యూఢిల్లీ,మార్చి 10:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య ద్వైపాక్షికబంధం మరింత పటిష్టంచేసుకునేదిశగా రెండుదేశాలు పనిచేస్తున్నాయి. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని ఆల్బనీస్ మూడురోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు బుధవారం విచ్చేసారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణసంబంధిత రంగాల్లో మొత్తం రెండుదేశాలు సంయుక్తంగాపనిచేయాలని నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. 2017 తర్వాత ఆస్ట్రేలియా ప్రధాని భారత్ పర్యటనకు రావడం ఇదే మొదటిసారి. ఆల్బనీస్ తర్వాత జపాన్‌ప్రధాని ఫుమియో కిషిడా కూడా రానున్నారు. క్వాడ్‌దేశాల కూటమి ప్రతినిదులు భారత్‌లోపర్యటించడం చర్చనీయాంశంగా మారింది. క్వాడ్‌లో భారత్, జపాన్, ఆస్ట్రేలియాతోపాటు అమెరికాకూడా సభ్యదేశంగా ఉంది. ఈ క్వాడ్‌కూటమి సమావేశం ఈ ఏడాది సిడ్నీలో భేటీ అవుతోంది. ప్రజాస్వామ్య సూత్రాలు, సిద్ధాంతాలపై రెండు దేశాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తాయని ఈ సందర్భంగా భారత్‌ప్రకటించింది. వ్యూహాత్మక భాగస్వామ్యం రెండుదేశాలమధ్య కొనసాగుతుంది. రెండు దేశాలుమధ్య గతేడాదే స్వేఛ్ఛా వాణిజ్యఒప్పందం జరిగింది. ఆర్థిక పరస్పరసహకారం వాణిజ్య ఒప్పందంగా ఈ ఒప్పందాన్ని పేర్కొన్నారు. దశాబ్దకాలంలో భారత్ ఒక అభివృద్ధిచెందిన దేశంతో ఎక్టా ఒప్పందం చేసుకోవడం ఇదే మొదటిసారి అని తెలుస్తోంది. దీనివల్ల భారత్ నుంచి ఆస్ట్రేలియాకు కొనసాగే 96శాతం ఎగుమతుల్లో ఎలాంటి సుంకాలు ఉండవు. అలాగే 85శాతం ఆస్ట్రేలియానుంచి వచ్చే దిగుమతులపైనా భారత్‌లో సుంకాలు ఉండవు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గత ఏడాది 27.5 బిలియన్ డాలర్లుగా ఉంది. రానున్న ఐదేళ్లలో ఎక్టా ద్వారా రెట్టింపు సంఖ్యకు అంటే 50 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనావేస్తున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌నుంచి ఆల్బనీస్‌పర్యటన ప్రారంభం అవుతుంది. అలాగే రెండుదేశాలమధ్య జరిగే క్రికెట్‌మ్యాచ్‌ను కూడా వీక్షిస్తారు. అక్కడినుంచి సబర్మతి ఆశ్రమానికి చేరుకుని ఆనాటి గుర్తులు సందర్శిస్తారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై విమానం ల్యాండింగ్ అవుతుంది. అక్కడినుంచి మోడీతో ఆస్ట్రేలియా ప్రధాని ఎక్టాపరిధిలో విస్తృత స్థాయి చర్చలుజరుపుతారు.

## బక్ముత్ నగరాన్ని ఆక్రమిస్తే రష్యాకు అడ్డులేనట్లే

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన



**కీవ్, మార్చి 8:** బక్ముత్ నగరాన్ని ఆక్రమిస్తే తూర్పు ఉక్రెయిన్‌లోని కీలక నగరాల్లో దూసుకెళ్లడానికి ఒక రష్యాకు అడ్డుఉండదని యుఎస్ మీడియా కథనం పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ఉటంకిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. బక్ముత్ తర్వాత రష్యా బలగాలు ఇతర ప్రాంతాల్లోకి దూసుకెళ్లగలవని మాకు అర్థమైంది. దొనెట్స్క్ దిశగా బక్ముత్ నుంచి ఇతర నగరాలకు చొచ్చుకొనిపోవడానికి వారికి సులువవుతుంది అని జెలెన్‌స్కీ అంచనా వేశారు. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతమైన బక్ముత్‌ను స్వాధీనం చేసుకోవాలని రష్యా ఆర్మీ గట్టిపట్టుతో ఉంది. ప్రస్తుతం ఈ నగరం పుతిన్ సేనల ముట్టడిలో ఉంది. రష్యాకు చెందిన ప్రైవేట్ సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోందని ఇదివరకు వార్తలు వచ్చాయి. దాంతో పెద్దసంఖ్యలో ప్రజలు వలస వెళ్లిపోతున్నారని తెలుస్తోంది. ఇటీవల నేను భద్రతా బలగాల చీఫ్‌తో సమావేశమయ్యాను. బక్ముత్ వద్ద దృఢంగా నిలబడాల్సి ఉందని ఆ సమావేశంలో సైన్యం వెల్లడించింది. కానీ మేం మా సైనికుల ప్రాణాల గురించి ఆలోచించాలి. అలాగే ఎదురుదాడికి సిద్ధంగా ఉండాలి. అక్కడి నుంచి రష్యా ఏం కోరుకుంటుందో మొదట అర్థం చేసుకోవాలి. రష్యా ఒక చిన్న విజయమైనా సాధించాలని కోరుకుంటోంది. బక్ముత్‌లో అంతా నాశనం చేసి సామాన్య ప్రజలందరిని చంపేసి దానికి దక్కించుకోవాలనుకుంటోంది అని జెలెన్‌స్కీ అన్నారు. రష్యా ఏడాది కాలంగా ఉక్రెయిన్‌పై దాడి కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఇరువర్గాల్లో ఎవరికీ విజయం దక్కే సూచనలు కనిపించడం లేదు. ఈ క్రమంలో పుతిన్ సైన్యం నుంచి దాడులు మరింత తీవ్రం అవుతాయనే ఆందోళనలు వినిపిస్తున్నాయి.

# 'జన ఔషధి' కేంద్రాలలో నాణ్యమైన మందులు

### జనరిక్ ఔషధాలే సరఫరా

### అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా

### ఎపి ఆరోగ్య మంత్రి విడదల రజనీ



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషది కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన మందులే అందుతాయని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు.ఈ కేంద్రాల్లో లభించే మందులన్ని జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు.ఈ మందులను వైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు.వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు.ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు.కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే, వాటిని మెడికల్ షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ తన కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనల రాష్ట్రంలో 145 జన ఔషది కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు. నిర్మలా ఫార్మసీ కళా శాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనఔషది దివస్‌ని నిర్వహిం చినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి అందు బాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను, పట్టణాలు,నగరాల్లోను క్షేత్రస్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/ వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటు లోకి తీసుకుని వచ్చామన్నారు. వైద్య సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్ర స్దాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చా యన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికా రులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు.

కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు..ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధి లోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది.

కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటు వంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు. ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగిందన్నారు.మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్దితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూ హెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామ న్నారు. భారీ మార్పులను ఆశించి,దానికి అనుగు ణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు. అనుభవం, సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

## యువతకు ఉపాధి వైఎస్సార్సీతోనే సాధ్యం: శిద్దా రాఘవరావు

**గుంటూరు, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి, వైకాపా నేత శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని మొదటి ప్రాధ్యాత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాఘవరావు పిలుపునిచ్చారు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్ , టీజర్ ఓటర్లను కోరారు. చట్ట సభల్లో యువత, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బలమైన వాణి వినిపించేందుకు సమర్థవంత నాయకులు కావాలని అందుకు వైకాపా అభ్యర్థులు చంద్రశేఖర్‌రెడ్డి, పెర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నివిధాలా అర్హులని పేర్కొన్నారు. సిఎం వైఎస్‌జగన్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు.. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో అక్షరాలా 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు మన రాష్ట్రానికి రావటం ఒక చరిత్ర అని అన్నారు. పారిశ్రామిక ప్రగతి ద్వారా వేల మంది యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

## అక్రమంగా ప్రవేశిస్తే రువాండాకు తరలిస్తాం!

### చొరబాటుదారులను హెచ్చరించిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్



**లండన్, మార్చి 8:** దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారిపై ఇక కఠినంగా వ్యవహరిస్తామని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ హెచ్చరించారు. అక్రమ మార్గాల ద్వారా చొరబడే వారిని శరణార్థిగా పరిగణిందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు. బోట్ల ద్వారా అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారికి అడ్డుకట్ట వేసేందుకు బ్రిటన్ కొత్తగా తీసుకువచ్చిన విధానానికి సంబంధించిన వివరాలను రిషి సునాక్ మీడియా ముందు వెల్లడించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తే ఇక మీరు శరణార్థిగా ఆశ్రయం పొందలేరు. ఆధునిక బానిసత్వం రక్షణ ప్రయోజనాలను కూడా అందుకోలేరు. నకిలీ మానవ హక్కుల దావాలు కూడా వేయలేరు. మొత్తానికి ఇక్కడ ఉండలేరు అని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ వెల్లడించారు. అక్రమంగా వచ్చిన వారిని నిర్బంధించి కొన్ని వారాల్లోనే వారిని సొంత దేశానికి పం పిస్తాం. లేదా అటువంటి వారిని రువాండా వంటి ఇతర దేశాలకు తరలిస్తాం. ఒకసారి ఇలా వెనక్కి పంపినవారిని అమెరికా, ఆస్ట్రేలియా మాదిరిగా తిరిగి బ్రిటన్‌లోకి అడుగుపెట్టకుండా నిషేధిస్తాం అని రిషి సునాక్ స్పష్టం చేశారు. చిన్న పడవల ద్వారా ఇంగ్లీష్ ఛానల్‌ను దాటుకుని వచ్చే అక్రమ చొరబాట్లకు తాజాగా తీసుకువచ్చిన బిల్లు అడ్డుకట్ట వేస్తుందని బ్రిటన్ ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్రమ వలసలను అరికట్టడం తన ప్రాధానాంశాల్లో మొదటిదని చెబుతోన్న రిషి సునాక్ ఇందుకు సంబంధించిన ముసాయిదా చట్టాన్ని ప్రకటించారు. చట్టపరంగా దేశంలోకి ప్రవేశించే వారితో పాటు స్థానికులకు ఇలా అక్రమంగా వలసవచ్చే గ్యాంగుల వల్ల ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితి నైతికమైంది కాదని అందుకే ఈ బోట్లను అడ్డుకునేందుకు ఈ కొత్త చట్టమని స్పష్టంచేశారు.

## ఎపి జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ, మార్చి8, ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ జడ్జి( జ్యూడిషియల్ సర్వీసెస్) పోస్టుల కోసం ఎదురు చూస్తున్న న్యాయవాద విద్యర్హతలు కలిగిన అభ్యర్థులకు చక్కని అవకాశం లభించింది. ఇందుకు సంబంధించిన భర్తీ ఉత్తర్వు లు జారీ అయ్యాయి. రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసుల్లో 30 జూనియర్ సివిల్ జడ్జి(జెసీజే) పోస్టుల భర్తీకి హైకోర్టు నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇందులో 24 పోస్టులను ప్రత్యక్ష విధానంలో భర్తీ చేస్తారు. ఆరు పోస్టులను రిక్రూటమెంట్ బైట్రాన్స్‌ఫర్ ద్వారా భర్తీ చేస్తారు.ఈ నెల 17 నుంచి ఏప్రిల్ ఆరో తేది వరకు హైకోర్టు వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించేందుకు గడువు ఇచ్చారు.ఏప్రిల్ 24న కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష నిర్వహి స్తారు. ఈ పరీక్షల్లో 40 అంతకన్నా ఎక్కువ మార్కులు సాధించిన వారిని 1:10 నిష్పత్తిలో రాత పరీక్షకు అనుమతినిస్తారు.ఓసీ 15,ఈడబ్ల్యుఎస్-3, బీసీ-ఏ 3,బీసీ-బీ 1,బీసీ-డీ1,బీసీ-ఈ1, ఎస్సీ-4, ఎస్టీ-1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) ఎస్.కమలాకరరెడ్డి విడుదలచేసారు. జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి సంబంధించిన అన్ని వివరాలు సంబంధింత వెబ్‌సైట్ ద్వారా లభిస్తాయి. అభ్యర్థులను దరఖా స్తులు చేసుకున్న తరువాత కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.







ఈవెంట్ పిక్స్: హోలీ వేడుకల్లో సినీ సెలబ్రిటీలు

# 'మీటర్' టీజర్ లాంచ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మీటర్... నూతన దర్శకుడు రమేష్ కదూరి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకడు బాబీ మాట్లాడారు.. నిర్మాత చెర్రీగారు చాలా క్లాస్‌గా కన్పిస్తారుగానీ, లోపల మాసన మీటర్ ఉందన్నారు. మా అసోసియేషన్ రమేష్‌పై నమ్మకం ఉంచి ఈసినిమా ఇచ్చిన చెర్రీ, మైత్రీ




మూవీ మేకర్స్ కిరణ్ అబ్బవరంకు ధన్యవాదాలు అన్నారు. ఈసినిమాతో కిరణ్ అబ్బవరంకు మాస్ మీటర్‌ను సెట్ చేస్తుందన్నారు. టీజర్ చూస్తుంటే పక్కా మాస్ కమర్షియల్ మీటర్ అన్పిస్తోంద న్నారు. ఈసినిమా యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చిన్న పుడు ఎలాంటి సినిమాలు చూసి థియేటర్‌లో విజిల్స్ కొట్టి గోఎల చేశానో అలాంటి సబ్జెక్టు ఉన్న సినిమా అన్నారు. ఒక యంగ్ హీరోని నమ్మి ఇంత పెట్టుబడి పెట్టటం చిన్న విషయం కాదన్నారు. నన్ను నమ్మి ఇంత పెట్టుబడి పెట్టిన నిర్మాత చెర్రీగారికి ధన్యవాదాలు అన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తీశారన్నారు..ఈచిత్రం అందరినీ ఆకుట్టకునేలా ఉంటుందన్నారు. నిర్మాత చెర్రి, మైత్రీ మూవీ మేకర్స్ సిఇఒ చిరంజీవి, హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు..

# గౌతమ్ కార్తీక్ 'ఆగస్టు 16, 1947'

దేశ స్వాతంత్ర్యం గురించి ఇప్పటి వరకు ఎవరూ చెప్పని షాకింగ్ కథతో ఏఆర్ మురుగదాస్ ప్రొడక్షన్ ఆగస్టు 16, 1947 సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకువస్తోంది. గౌతమ్ కార్తీక్ హీరోగా వర్పుల్‌బుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏఆర్ రెహమాన్ ప్రొడక్షన్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలపై ఏఆర్ మురుగదాస్, ఓం ప్రకాష్ బట్, నర్సీరామ్‌చౌదరి సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది.. ఏప్రిల్ 7న ఆగస్టు 16, 1947 చిత్రాన్ని ప్రేక్షకులముందుకు ఈచిత్రాన్ని తీసుకువస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. తమిళంతోపాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు భాషల్లో ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ప్రేక్షకులను స్వాతంత్ర్యం



వచ్చిన సమయానికి ఈసినిమా తీసుకువెళ్తుందని, యూనిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని నిర్మాతలు తెలిపారు.పోన్‌కుమార్ దర్శకత్వం వహించారు.. గౌతమ్ కార్తీక్ సరసన రేవతి నటించారు.. హీరోయిన్‌గా ఆమెకిది తొలి చిత్రం.. ఈసందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోని ఒక పల్లెటూరిలో జరిగే కథతో రూపొందించిన హిస్టారికల్ సినిమా అని

# పాట విజయం సంతోషాన్నిచ్చింది

ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ పలానా అబ్బాయి పలానా అమ్మాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. నాగశౌర్య, మాళవిక నాయర్ జంటగా నటిస్తున్నారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందిస్తున్నారు. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ మీడియాతో మాట్లాడారు.



ఆయన మాటల్లోనే.. చెక్ సినిమా తర్వాత కోవిడ్ కారణంగా కాస్త విరామం వచ్చింది.. కానీ 2022 ద్వితీయార్థం నుంచి జీవింలో ఎపుడూ లేనంత సంతోషంగా ఉన్నాను.. పలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి మార్చి 17న విడుదల కానుంది.. దాని తర్వాత ఇంటింటి రామాయఙణం, విద్యావాసుల అహం రానున్నా యి. వీటితోపాటు మరో రెండు వెబ్‌సిరీస్‌లు చేస్తున్నాను.. ప్రస్తుతం వర్క్‌పరంగా సంతృప్తిగా ఉన్నాను. ఇటీవల విడుదలైన కనుల చాటు మేఘమా పాటకు వస్తున్న స్పందన నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది.. ప్రేమలు చాలా రకాలుగా ఉంటాయి. ఇది మోహం లేని మధురమైన ప్రేమ.. ఇటువంటి సంద్భంలో వచ్చినప్రేమ పాటను నేను ఇప్పటి వరకు చేయలేదు.. శ్రీనివాస్‌గారి అభిరుచికి తగ్గట్టుగా స్వరపరచటం జరిగింది.. కేవలం ట్యూన్ మాత్రమే కాదు.. లక్ష్మీభూపాల్ రాసిన లిరిక్స్, అభాస్ జోషి గాత్రం ఎంతో నచ్చాయి. ఈ పాట హిట్ అవ్వటంతో వాళ్ల ప్రమేయం చాలా ఉంది. రూపుదిద్దుకుంటున్నపుడే ఈ పాట హిట్ అవుతుందని నాకు తెలుసు.. అందుకు ముందు నుంచే ఆ పాట పట్ల ప్రేమ పెంచుకుంటూ వచ్చాను.. దానికి తగ్గట్టుగానే విడుదలవ్వగానే అందరికీ నచ్చటం సంతోషాన్నిచ్చింది. కాగా నిజానికి ఈ సినిమాకు మందుగా వివేక్‌సాగర్ సంగీత దర్శ కుడు. ఐదుపాటల్లో ఆయనొక పాట స్వరపరిచారు. ఈసినిమా 2019లోనే మొదలైంది.. కానీ కోవిడ్ కారణంగా దాదాపు రెండేళ్ల గ్యాప్ వచ్చింది.. ఆ తర్వాత వివేక్‌గారు, శ్రీనివాస్‌గారు అడగటంతో నేను ఈ ప్రాజెక్టులోని వచ్చాను. వివేక్ సాగర్ స్వరపరిచిన పాట అప్పటికే షూటింగ్ అయిపోవటంతో మిగతా నాలుగు పాటలు, నేపథ్య సంగీతం నేను అందించాను. అవకాశమొస్తే కమర్షియల్ సినిమాలు కచ్చితంగా చేస్తాను.. అధినాయకుడు, బాస్ సినిమాలు చేశాను.. కానీ ఆశించినస్థాయిలో ఆడలేదు. అవి సూపర్‌హిట్ అయ్యుంటే వరుస అవకాశాలు వచ్చేవి అనుకుం టున్నాను.. సంగీతం విషయంలో అధిక భాగం దర్శకులదే పాత్ర ఉంటుంది.. దర్శకుడి అభిరుచిని బట్టే సినిమా, సంగీతం ఉంటాయి.. మనం చేసే పనిలో మన స్వభావం కన్పిస్తుంది.. నా సంగీతం బాగుందంటే అందులో చాలా వరకు నా దర్శకులకే క్రెడిట్ ఇస్తాను.




స్వీటీ బ్యూటీ అనుష్క శెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యూవీ క్రియేషన్స్ బ్యార్‌పై రూపొందుతోంది. ఈచిత్రానికి మహేష్ కుమార్ దర్శకుడు. తాజాగా ఈచిత్రం నుంచి మహిళా దినోత్సవం సందర్భంగా అనుష్క శెట్టి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో అనుష్క చాలా అందంగా కన్పిస్తోంది. విదేశీ లొకేషన్‌లో ఓ బిజీ రోడ్ తనదైన శైలిలో నవ్వుతూ రోడ్ దాటుతున్నట్టుగా ఉంది.. తన లుక్ కూడ చాలా హాట్‌గా ఉంది.. తెలుగుతోపాటు, తమిళ, మలయాళ, కన్నడ భాషలోప్ల విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌తో అంచనాలు పెరిగాయి.. ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేయబోతున్నారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు..

# 'గీత సాక్షిగా' రిలీజ్ డేట్ ఫిక్స్

నిజఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్‌డ్రామా గీత సాక్షిగా.. ఆదర్శ్, చిత్రా శుక్లా జంటగా నటించారు. ఈచిత్రం ప్రకటించినప్పటి నుంచి అందరిలో తెలియని ఆసక్తిని క్రియేట్ చేసింది. అంతేకాకుండా ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది...



ఇటీవల విడుదలైన మూవీ ఫస్ట్‌లుక్, టీజర్, సాంగ్‌తో సినిమాపై మంచి వైబ్ క్రియేట్ అయ్యిం ది.. హోలీ సందర్భంగా తాజాగా మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈసినిమాను మార్చి 22న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్టు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రం తెలుగుతో పాటు హిందీలోనూ రిలీజ్ కానుంది.. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎప్పటికీ ఆదరిస్తారని గీతసాక్షిగా మరోసారి ప్రూవ్ చేసింది.. నిజజీవిత ఘటనల ఆధారంగా మంచి కంటెంట్ ఓరియెంటెడ్ కథను అందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. ఈ చిత్రంలో చరిష్మా కీరోల్ పోషించింది. ఆమె చుట్టూనే కథాంశం తిరుగుతుందని మేకర్స్ తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, రూపేష్ శెట్టి, చరిష్మా, భరణిశంకర్ తదితరులు నటిస్తున్నారు. చేతన్‌రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై చేతన్ రాజ్ ఈసినిమాను నిర్మించటమే కాకుండా స్టోరీ కూడ రాశారు.

# ఎంటర్‌టైనర్‌గా సిఎస్ఐ సనాతన్

చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీమతి సునిత సమర్పణలో అజయ్ శ్రీనివాస్ నిర్మించిన చిత్రం సిఎస్ఐ సనాతన్.. ఆది సాయికుమార్, మిషా నారంగ్, నందినీరాయ్, వాసంతి, తారక్ పొన్నప్ప, ఆలీ రజా, ఖయ్యూమ్ నటిస్తున్నారు. ఈ శుక్రవారం ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత డిఎస్‌రావు మాట్లాడారు. ఇలాంటి సినిమాలు ప్రేక్షకులకు బాగా నచ్చుతాయన్నారు. శాంతయ్యగారు కథలను నమ్మే వ్యక్తి అన్నారు. నేను



నిర్మించిన సినిమాలకు కథల విషయంలో సలహాలు ఇచ్చేవారన్నారు. ఇపుడుప్రేక్షకుల ట్రెండ్ మారిందని,హీరోలను బట్టి కాక కంటెంట్‌కే ఓటు వేస్తున్నారన్నారు. ఆ కంటెంట్ ట్రైలర్‌లోనే చూపించగలిగితే కచ్చితంగా థియేటర్ వరకూ వస్తారన్నారు.. నిర్మాత అజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆది అన్నకు ఈ కథచెప్పగానే ఆయన చాలా ఎగ్జయిట్ అయ్యారన్నారు. ఈ సినిమాపై నమ్మకంతో థియేటర్‌కు వచ్చే ఆడియెన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ డిజప్పాయింట్ కారని కచ్చితంగా చెప్పగలను అన్నారు. కార్యక్రమంలో నటుడు ఆది సాయికుమార్, నటి వాసంతి, యాంకర్ కమ్ యాక్టర్ రోజా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కుమార్, శివ కార్తిక్, నటుడు నాగేశ్వరరావు, దర్శకుడు శివశంకర్ దేవ్ మాట్లాడారు,.

# 'దసరా' నుంచి మూడో పాట

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ఒకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, మొదటి రెండు పాటలకు అన్ని భాషల్లో అద్భుతమైన స్పందన వచ్చిది. సంతోష్ నారాయణ్ విభిన్న ట్రాక్‌లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. మూడవ సింగిల్ చమ్కీల అంగి లేసి పాట ఇపుడు విడుదలైంది.. ఈ పాట ప్రతి పెళ్లిళ్ల సీజన్‌కి సెట్ అయ్యేలా మెలోడీ, సంతోష్ నారాయణ్



డీప్ రూటెడ్ సాంగ్‌ని స్కోర్ చేశారు. ఈ పాటలో నాని దసరా బుల్లోడులా కన్పించారు. కీర్తి సురేష్ చీరలో అందంగా కన్పించింది.. భార్యాభర్తలకు ఒకరిపై మరొకరు ఉండే అభిప్రా యాలను కాసర్ల శ్యామ్ తనసాహిత్యంతో అందంగా ఆవిష్కరించారు.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానంపై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్న ఈచిత్రంలో దీక్షిత్ శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30 తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'యాంగర్ టేల్స్'కు రిలేట్ అవుతారు

సుహాస్, తరుణ్‌భాస్కర్, బిందుమాధవి, మడోన్నా సెబాస్టియన్ తదితరులు నటిం చిన వెబ్‌సిరీసన యాంగర్ టేల్స్.. ఫ్యాన్‌మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నాలుగు భిన్నమైన కథలతో రూపొందిన ఈఅంథాలజీ డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్‌లో ఈనెల 9 నుంచి స్ట్రీమ్ కాబోతోంది.. నితిన్ ప్రభల తిలక్ డైరెక్టు చేసిన ఈసిరీస్‌కు సంబం ధించిన నాలుగు కథలను నలుగురు సినిమాటో గ్రాఫ ర్లు పనిచేయటం విశేషం.. ఈసందర్భంగా ఈసిరీస్‌కు సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్




జరిగింది.. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు.. దర్శకుడు నితిన్ ఈ కథ చెప్పిన పుడు బాగా నచ్చిందన్నారు. ఈసిరీస్ నిర్మాణంలో ఆర్టిస్టుతోపాటు టెక్నీషియన్లు అంతా బాగా కోఆపరేట్ చేశారని అన్నారు. షూటింగ్ అంతా చాలా కూల్‌గా జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కథలతో వస్తామన్నారు. కార్యక్రమంలో రచయిత, ఎగ్జిక్యూటివ్: ప్రొడ్యూసర్ కార్తికేయ, సంగీత దర్శకుడు స్మరణ్ సాయి, యాంగర్ టేల్స్ సిరీస్‌తో నటుడిగా పరిచయం అవుతున్న ఫణి ఆచార్య, దర్శకుడు నుంచి నటుడిగా మారిన వెంకటేష్ మహా, రాధ పాత్రలో నటించిన బిందుమాధవి, ప్రముఖ దర్శకుడు సందీప్ రాజ్, ప్రముఖ నిర్మాత శరత్, సుహాస్, ప్రభల నితిన్ తికల్, షణ్ముఖ్ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# రామబాణం .. భైరవిగా డింపుల్ హాయతి



గోపీచంద్, దర్శకుడు శ్రీవాసన కలిసి రెండు బ్లాక్‌బస్టర్స్ అందించారు. ఇపుడు వారి మూడోచిత్రం రామబాణం..తో హ్యాట్రిక్ పూర్తి చేయనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచొభొట్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గోపీచంద్‌కు జోడీగా డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది. హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా ఈసినిమా నుంచి డింపుల్ హాయతి పాత్రను పరిచయం చేయశారు.. ఎత్నిక్ వేర్‌లో అద్భుతంగా కన్పించిన డింపుల్. భైరవిగా స్టైల్‌గా ఎంట్రీ ఇచ్చింది.. మిక్కీ జే మేయర్ ఈ వీడియోకు అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌చేశారు.. ఈచిత్రంలో జగపతి బాబు, ఖుష్బూ, గోపీచంద్ అన్నా వదినల పాత్రలు పోషించారు.. సోషల్ మెసేజ్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవించిన బలమైన కథాంశంతో రూపొందిన చిత్రం రామబాణం.. గోపీచంద్ పూర్తిభిన్నమైన పాత్రలోకన్పించనున్నారు. సమ్మర్ కానుకగా ఈచిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'సత్తిగాని రెండెకరాలు' టీజర్

తెలుగు ఓటిటి మాధ్యమం ఆహా సరికొత్త కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. ఇపుడు సత్తిగాని రెండు ఎకరాలు.సినిమా స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. ఆహా. మైత్రీ మూవీ మేకర్స్ కలిసి నిర్మించిన చిత్రమిది.. అభినవ్ దండా దర్శకుడు ఈసినిమా మార్చి 17 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది.. ఇటీవల ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ఈసినిమాలో పుష్పఫేం కేశవ్ హీరోగా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, రాజ్ తిరందాసు, అనీషా దామా ఇతర కీలకపాత్రల్లో టిస్తున్నారు.. గ్రామీణ ప్రాంతాల జీవితాలకు అద్దంపట్టేలా కన్పిస్తోంది టీజర్...



జగదీష్ ప్రతాప్ ఇప్పటి వరకు చేయని ఓ డిఫరెంట్ రోల్‌లో కన్పించనున్నారు.. కూతురు కోసం సర్వస్వం త్యాగం చేయాలనుకునే తండ్రి పాత్రలో ఓ బలమైన ఎమోషన్ సినిమాలో రన్ అవుతుంది అర్థమవుతుంది.. అలాగే ఆద్యంతం నవ్వులతో , ఆనూహ్యామైన మలుపులతో అలరిస్తుందని తెలుస్తోంది.. నిర్మాత మైత్రీ మూవీమేకర్స్ వై.రవిశంకర్ మాట్లాడుతూ, ఎంతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌ను మిక్స్‌చేసి సత్తిగాని రెండెకరాలు స్క్రిప్టు చేశామన్నారు. ప్రేక్షకులకు ఎపుడూ ఏదో కొత్తగా చెప్పాలని వారిని వినోదింపజేయాలని ఫిల్మ్‌మేకర్‌గా నా ఆలోచన అందులో భాగంగానే ఆహాతో కలిసి ఈసినిమాను నిర్మించామన్నారు. మార్చి 17న విడుదల చేస్తామన్నారు..



# మహిళలు నడుపుతున్న థియేటర్..



**ఆ జిల్లా వాసుల ముప్పై ఏళ్ల కల అది. దానిని నిజం చేశారు. అక్కడి మహిళలు! పైసా పైసా కూడబెట్టి పొదుపు చేసిన సొమ్ముతో వాళ్లు నడుపుతున్న బెలూన్ థియేటర్.. కుమురం భీం జిల్లా వాసుల రంగుల కలని ఎలా నిజం చేసిందో తెలుసుకోవాలంటే ఈ మహిళా విజయం గురించి తెలుసుకోవాల్సిందే..**

కుమురంభీం జిల్లావాసులకు మూడు దశాబ్దాలుగా ఒక్క సినిమా థియేటర్ కూడా లేదు. అందుకే వాళ్లకి వినోదం చాన్నాళ్లుగా అందని ద్రాక్షే అయ్యింది. ఒకవేళ సినిమా చూడాలనుకుంటే పక్కజిల్లాకి వెళ్లాల్సిందే. అలాంటిది అక్కడి ప్రజలు ప్రస్తుతం ఆధునిక సదుపాయాలతో, ఎసి చల్లదనంలో సినిమా చూస్తున్నారంటే అదంతా అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళల గొప్పదనమే. పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ థియేటర్‌ని చూసి దర్శకుడు రాజమౌళి సైతం మురిసిపోయారు. ఇదంతా ఎలా సాధ్యమైదంటే.. 'ఇక్కడ ఏళ్లుగా సినిమా థియేటర్ లేదన్న విషయాన్ని గ్రహించిన పిక్చర్ టైమ్ సంస్థ ఆ లోటు తీర్చాలనుకుంది. మామూలుగా అయితే థియేటర్ నిర్మాణానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలిగ్గా, తక్కువ సమయంలో నిర్మించే బెలూన్ థియేటర్‌ని నిర్మించాలనుకున్నారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఆసాఫాబాద్‌లో థియేటర్‌ని మీరే నిర్వహించాలని అధికారులు చెప్పినప్పుడు మొదట నమ్మలేకపోయాం. తర్వాత కంగారు పడ్డాం. కానీ అధికారులు ఇచ్చిన ధైర్యం మాలో ఉత్సాహాన్ని నింపింది. మేము పొదుపు చేసిన రూ.30 లక్షలతో 2022 జనవరిలో థియేటర్‌కి అంకురార్పణ జరిగింది. పిక్చర్‌టైమ్ సంస్థ రూ.20 లక్షల ఆర్థిక సహకారంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందించింది. మార్చి 8న 'రాధేశ్యామ్' సినిమాతో మా బెలూన్ థియేటర్ ప్రారంభం అయితే ఆర్ఆర్ఆర్ సినిమాతో హౌజ్‌ఫుల్ కలెక్షన్లు వచ్చాయి. అంటారు సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి.

**అన్నీ మేమే అయి...** బెలూన్ థియేటర్.. వినడానికి కొత్తగా ఉంది కదూ! దీనిలో సదుపాయాలు కూడా అలానే ఉంటాయి. చూడ్డానికి గాలితో నిండిన పెద్ద బుడగలా ఉండే థియేటర్ సామర్థ్యం. 120 సీట్లు. హెచ్‌డి ప్రొడక్షన్‌తో పాటు 5.2 డాల్బీ డిజిటల్ సౌండ్, ఎసి, కుషన్ సీట్లూ ఉంటాయి. ప్రమాదాలకు తట్టుకునే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని రూపొందించారు. 'సినిమాని ఎలా డౌన్‌లోడ్ చేయాలో, దానిని ఎలా ప్రదర్శించాలో, అందుకు సంబంధించిన లైసెన్స్‌లు తీసుకోవడం, టిక్కెట్లు ఇవ్వడం వంటి విషయాలపై పిక్చర్ టైమ్ సంస్థ ప్రతినిధులు మాకు వారంరోజుల పాటు శిక్షణ ఇచ్చారు. థియేటర్ ఆవరణలో చిరుతిళ్ల దుకాణాలను మా సభ్యులతోనే ఏర్పాటు చేశాం. లాభాల్లో మాకు 60 శాతం వాటా. పిక్చర్ టైమ్ సంస్థ 40 శాతం తీసుకుంటుంది. ఏడాదిలో అన్ని ఖర్చులు పోను రూ.10 లక్షల ఆదాయం వచ్చింది. అంటే పెట్టుబడిలో 30శాతం వెనక్కి వచ్చేసింది. ఈ డబ్బుని మారుమూల గ్రామాల్లో ఉన్న పేద సంఘాల మహిళలకు స్వయం ఉపాధి రుణాలుగా ఇస్తూ, ఆర్థిక చేయూతనందిస్తున్నామని' అంటున్నారు ఈ థియేటర్‌ని నడుపుతున్న 30 మంది మహిళలూ ముక్తకంఠంతో!



**రాజమౌళి మెచ్చారు..** సినిమా అభిమానులని ఆకట్టుకుంటున్నఈ థియేటర్ గురించి తెలిసి దర్శకుడు రాజమౌళి దంపతులు ఇక్కడకు వచ్చారు. ఆ సదుపాయాలు చూసి మురిసిపోయారు. స్థానిక పంచాయతీ కూడా రూ.కోటి నిధులు కేటాయించడంతో శౌచాలయాలు, ప్రవహరీ తదితర వసతులు అందుబాటులోకి వచ్చాయి. ❑

# ఉద్యోగంలో ఎదగాలా?

**ఉద్యోగం ఆర్థిక వెసులుబాటు కలిగిస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. సంతోషాన్నీ, సంతృప్తినీ ఇస్తుంది. గుర్తింపు తెచ్చిపెడుతుంది. ఇన్ని లాభాలు చేకూర్చే ఉద్యోగంలో ఉన్న స్థితిలోనే ఉండిపోలేం కదా! మరింత ఉన్నతి సాధించే క్రమంలో ఈ సూత్రాలు పాటించమంటున్నారు కెరియర్ కౌన్సెలర్లు...**



- తోటి ఉద్యోగులు మీలాగే ఉండాలని ఆశించొద్దు. ఒకరికి సలహాలివ్వాలని చూడొద్దు. మంచికి పోయినా పెడార్థాలు తీసేవారు ఉంటారని గుర్తుంచుకోండి. మీ వరకూ మీరు ఎంత నాణ్యమైన ఉత్పాదకతను ఇవ్వగలరో ఆలోచించి ప్రణాళికతో, నిబద్ధతతో పనిచేయండి.
- ఏ రంగంలోనయినా ప్రోత్సహించి సాయం అందించేవారితోబాటు నిరుత్సాహపరుస్తూ అవరోధాలు కలిగించేవారూ ఉంటారు. అలాంటివారి మీద కోపతాపాలు వద్దు. అప్రమత్తంగా ఉంటూ లక్ష్యం దిశగా సాగండి.
- ఉద్యోగం ఇష్టంగా కాకుండా భారంగా అనిపించిందంటే ఎదుగుదల మీద ధ్యాస తగ్గుతుంది. శారీరక, మానసిక ఆరోగ్యమూ దెబ్బతినే ప్రమాదముంది. కనుక చేసే పనుల్లో ఎప్పటికప్పుడు సులవైన మార్గాలు కనిపెట్టండి.
- సహోద్యోగులు లేదా పై అధికారుల విషయంలో మీకేదైనా అసంతృప్తి ఉన్నా.. ఆ విషయాలు చర్చకు పెట్టొద్దు. అవి చిలవలు పలవలై మీమీద సదభిప్రాయాన్ని పోగొడతాయి.
- ఎంత సమర్థంగా చేస్తున్నా ఒక్కోసారి ఆశించిన ఫలితం రాకపోవచ్చు. అడ్డంకులు ఎదురవ్వొచ్చు. మన నడిచే దారిలో మూళ్లూ రాళ్లూ ఎదురైనంతలో డీలాపడి వెనక్కెళ్లం కదా! ఉద్యోగమైనా అంతే. తెలివిగా దాటుకుంటూ ముందుకెళ్లాలి.
- ముందుగా లక్ష్యాలను నిర్దేశించుకుంటే వాటిని ఎలా చేరాలో స్పష్టత వస్తుంది. సునాయాసంగా గమ్యం చేరిపోతామని ఊహాల్లో తేలిపోవద్దు. ఏవైనా ఆటంకాలూ ఎదురైనంతలో నిరాశచెందక పట్టుదలగా ప్రయత్నించాలి.
- పనిలో మూసవిధానానికి స్వస్తి చెప్పండి. లేదంటే ఎదుగుదల ఉండదు. ఎప్పటికప్పుడు ఇంకా కొత్తగా ఏం చేయొచ్చో ఆలోచించండి.
- తోటి ఉద్యోగులతో విభేదాలు వస్తే ఆ విషయాన్ని వారితోనే చర్చించండి. విషయం తేటతెల్లమవుతుంది. అంతే తప్ప తొందరపడి ఉద్యోగం మానేయొద్దు. అశాంతిని కొనితెచ్చుకోవద్దు. ❑

# అందమైన నర్తించే నగలు !









ఈ కాలపు అమ్మాయిల అభిరుచుల్ని ఆకళింపు చేసుకొని విభిన్న రకాలైన నగలు/యమాక్సెసరీస్‌ని రూపొందిస్తున్నారు డిజైనర్లు. ఇలా ప్రత్యేకమైన థీమ్స్‌తో రూపొందించిన ఆయా నగలు కూడా అతివల మనసు దోచుకుంటున్నాయి. ఈ క్రమంలోనే డ్యాన్సింగ్ థీమ్‌తో రూపొందించిన ఆభరణాలూ మగువల్ని నలుగురిలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించేలా చేస్తున్నాయి. బుట్టబొమ్మలా డ్యాన్స్ చేస్తున్నట్లుగా రూపొందించిన చెవిదిద్దులు, పెండెంట్స్, బ్రూచ్ పిన్స్, ఉంగరాలు, బ్రేస్‌లెట్ బ్యాంగిల్స్.. వంటివెన్నో ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు డిజైనర్లు. వీటిలోనూ రోజ్‌గోల్డ్‌తో పూత పూసినవి, రంగురంగుల రాళ్లు/ముత్యాలు/నవరత్నాలు.. వంటివి పొదిగినవి, క్లాత్ జ్యుయలరీ తరహావి.. ఇలా విభిన్న డిజైన్లలో రూపొందించిన ఈ నగలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అటు సంప్రదాయ దుస్తుల పైనే కాదు.. ఇటు ట్రెండీ అవుట్‌ఫిట్స్‌పైనా ఇట్టే నప్పుతోన్న ఈ నగల్ని ఇష్టపడని అమ్మాయి ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి కొన్ని స్టైలిష్ డ్యాన్సింగ్ జ్యుయలరీ పీసెస్‌పై మీరూ ఓ లుక్కేసేయండి ! ❑













# చేతిలో చెయ్యేసి..

**జీవిత సగభాగమైన వారి హృదయంలో పూర్తి స్థానాన్ని పొందాలంటే భాగస్వామికి నూరేళ్లపాటు కలిసి నడుస్తానన్న భరోసానివ్వాలని చెబుతున్నారు నిపుణులు. జీవితమంతా తోడుగా నిలుస్తామని చేతిలో చేయ్యేసి చెప్పే ప్రయాణంతో అవతలివారి మనసును కొల్లగొట్టొచ్చంటున్నారు. ఒకరికొకరు మనసిచ్చి పుచ్చుకోవడంలో చేసుకొనే బాసలు, చెప్పుకొనే ఊసులు శాశ్వతం కావాలి. అప్పుడే ఆ ప్రేమ వందేళ్లైనా సజీవంగా ఉంటుంది. అలా జరగాలంటే ఇరువురి ప్రేమలోనూ నిజాయితీ ఉండాలి.**

**ఆ ఇరువురూ..** ఎదుటివారికిచ్చిన మాటను తప్పకూడదు. జీవితభాగస్వామి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. అంతేకాదు, వారిపట్ల ఉండే ప్రేమలో అంకితభావం నిండి ఉండాలి. ప్రతి అనుభవం, అనుభూతినీ కలిసి పంచుకుందామనుకొని ఒట్టేసుకుంటే చాలు. ఆ బంధం శాశ్వతమవుతుంది.

**కలిసి..** సంతోషంలో మాత్రమే భాగస్వామ్యాన్ని కోరుకోకూడదు. కష్టాలు, సమస్యలెదురయ్యే సందర్భాల్లోనూ ఒకరికొకరు తోడుగా నిలబడి పోరాడదామనుకోవాలి. అప్పుడే అవి వచ్చినంత వేగంగా దూదిపింజల్లా మాయమవుతాయి. అసలైన ప్రేమలో గౌరవం నిండి ఉంటుంది. మనసంతా నింపుకొన్నామని అనుకుంటే సరిపోదు. వారికిచ్చే గౌరవమర్యాదలోనే ఎంత ప్రేమను పంచుతున్నామో అర్థమవుతుంది. క్లిష్టమైన సందర్భాల్లో చేతిలో



చేయివేసుకొని ఒకరికొకరు ఎదుటివారి మనసుకు దగ్గరగా జరిగి, తోడుగా నిలిస్తే చాలు. ఆ ఇరువురినీ ఒంటరితనం బాధించదు. ఎటువంటి సమస్యనైనా కలిసి ఛేదించగల ధైర్యం వస్తుంది. కష్టాలు రావడా నికి కూడా భయపడతాయి.

**ఇరువురూ...** అనారోగ్యాలు, ఆందోళన, ఒత్తిడి వంటివి దరిచేరకుండా ఇరువురూ కలిసి పోరాడదామనే లక్ష్యాన్ని ఒట్టుగా వేసుకోవాలి. వాటి కోసం జాగ్రత్తలను పాటించడానికి ఇద్దరూ సిద్ధపడాలి. ఆరోగ్యపరిరక్షణను సవాల్‌గా తీసుకోవడానికి భాగస్వామితో కలిసి అడుగులేయాలి. కలిసి ప్రయత్నిస్తే దేన్నైనా సాధించొచ్చని తెలుసుకోవాలి. ఒకరి చేయి మరొకరు వీడకుండా ఉంటూ.. నిండైన ఆరోగ్యం మన సొంతం అనుకొంటే, ఏ అనారోగ్యం దరికి రాదు. కలిసి వేసే ప్రతి అడుగూ సంతోషంతో నిండుతుంది. జీవిత భాగస్వామికి ఎప్పటికప్పుడు తాజాగా తీయని ప్రేమను అందించగలిగితే. ఆ ఇరువురి జీవితం నందనమవనమవుతుంది. ఆ జంట అనుబంధం మాటలకందని భావమవుతుంది. ❑

## చెలి చిట్కా


బాదంపప్పు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే.. వాటిని నిల్వ చేసే డబ్బాలో రెండు మూడు చెంచాల పంచదార వేయండి.



## సూపీ నూడుల్స్

కప్పు, క్యాబేజి తురుము - అరకప్పు, క్యారెట్ - ఒకటి, ఉల్లిపాయ - ఒకటి క్యాప్సికమ్ - ఒకటి, పచ్చి బఠాణీలు-రెండు చెంచాలు, నీల్లు - లీటరు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకులు - చెంచా, ఉప్పు - చెంచా, మిరియాలపొడి - చెంచా, మొక్కజొన్నపిండి - చెంచా, తరిగిన ఉల్లిపొరక - చెంచా.

**తయారీ విధానం :** పిచ్చి బఠాణీలు, ఉల్లిపొరక తప్పించి మిగతా కాయగూరలు, వెల్లుల్లి పలుకులని కుక్కర్‌లో రెండు విజల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకోవాల. కుక్కర్ మూత తీసి కాయగూర ముక్కలని వడకట్టి పక్కన పెట్టకోవాలి. కాయగూరలు ఉడికించిన నీటిలోనే పచ్చి బఠానీలు, నూడుల్స్, ఉప్పు, మిరియాలపొడి వేసుకుని ఉడికించుకోవాలి. కొద్దిగా నీల్లు తీసుకుని అందులో మొక్క జొన్నపిండి వేసి కలిపి ఉడుకు తున్న నూడుల్స్‌లో వేసు కోవాలి. కొద్దిగా చిక్కగా మార గానే కాయగూర ముక్కలు, ఉల్లిపొరక వేసుకుంటే సూపీ నూడుల్స్ సిద్ధం. ❑



# చదువులో లోపాలను సరిదిద్దండి

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి చదువంటే భయపడిపోతున్నది. కళ్ళు పెద్దవి కడుపు చిన్నది అన్నట్టు ప్రవర్తిస్తోంది. అంటే ఐఐటిలో సీటు సాధించి గొప్ప ఇంజనీర్ కావాలని లక్ష్యం పెట్టుకున్నది. అయితే ఇంటర్ మొదటి సంవత్సరం పాస్ కావడమే కష్టం అన్నట్టు ఉంది. కాలేజీలో చెప్పేది అర్థం కావడం లేదని ఏడుస్తున్నది. మ్యాథ్స్, ఫిజిక్సు, కెమిస్ట్రీ మూడు కష్టంగా ఉన్నాయని అంటున్నది. పోనీ అలా అయితే గ్రూపు మార్చి ఆర్ట్సు సబ్జెక్టులు చదవమంటే ససేమిరా అంటున్నది. ఎలాగైనా ఐఐటిలో సీటు సాధించాలి అంటున్నది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రెండు కాలేజీలు మార్చిము. అయినా ఆమెలో మార్పు రావడం లేదు. రోజు కాలేజీ నుంచి ఇంటికి రాగానే ఏడుస్తోంది. ఇంట్లో అందరిపైన కోపం ప్రదర్శిస్తోంది. సరిగా అన్నం తినడం లేదు. రోజు రోజుకు చిక్కిపోతున్నది. చేతులు, కాళ్ళు, శరీరం చమటతో తడిచిపోయిచల్లబడుతున్నది. బరువు కూడ బాగా తగ్గి 38 కిలోలు ఉన్నది. ఇప్పుడు మరొక పేరున్న కాలేజీలో చేర్పించమని మొండికేస్తున్నది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా దేవుని ఫోటోలు కనిపించినా, గుడి ముందు వెళ్లినా నోటితో గొనుగుతుంటుంది దేవుళ్లను తిడుతుంది. అది తప్పని చెపితే వారి వల్లనే కదా తనకు చదువు రావడం లేదని విమర్శలు చేస్తుంది. మాకు ఒకతే అమ్మాయి మేము వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాము. నేను, మావారు డిగ్రీ వరకు చదువుకున్నాము. అయితే ఉద్యోగాలు దొరకనందున ఉన్న పొలం చూసుకుంటూ, పది ఆవులు పెంచుకుంటున్నాము. మేము బాగా చదవకపోవడంవల్ల ఉద్యోగాలు రాలేదని ఆమెను చక్కగా చదివిస్తే మంచి ఉద్యోగం వస్తుందని భావించాము. అందుకని చిన్నప్పటి నుంచి ఆమెకు మంచి లక్ష్యాలు ఎంచుకోమని చెప్పేవాళ్లము మేము ఆమెను డాక్టరు చేయాలని తలపోశాము. అయితే ఆమె ఇంజనీరు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నది. దీంతో ఐఐటి లేదా ఎన్ఐఐటిలో సీటు సాంధించాలని లక్ష్యంగా పెట్టుకోమని చెప్పాము. అయితే ఇప్పుడు ఆమె ఆ లక్ష్యం సాధించలేనన్న భయం పెంచుకుని బాధపడుతున్నది. సానుకూలంగా ఆలోచించమని, ఓటమే విజయానికి పునాది అని ప్రేరణ కల్పించినప్పటికీ ఆమెలో మార్పు రావడం లేదు. ఆత్మవిశ్వాసం కృషి పట్టుదల లక్ష్యసాధనకు మూలమని చెప్పినప్పటికీ ఆమె ఆత్మన్యూనతతో కొట్టుమిట్టాడుతున్నది. ఇటీవల ప్రముఖ రచయితలు రాసిన పుస్తకాలు తెచ్చి ఇచ్చాము. అవి చదివి ధైర్యంగా ముందుకు వెళ్లమని చెప్పినప్పటికి ప్రయోజనం లేకపోతున్నది. రోజు రోజుకు చిక్కిపోతున్నందున ఆకలి వేయడానికి బరువు పెరగడానికి మంచి మందులు ఇమ్మని డాక్టరును కలిశాము. ఆయన అన్ని విని సైకాలజిస్టుకు చూపమని సలహా ఇచ్చారు. మానసిక ఒత్తిడివల్ల ఆకలి క్షీణించిందని చెప్పారు. అయితే ఏదో మందులు ఇచ్చి క్రమం తప్పకుండా వాడమన్నారు. చదువు రాకపోతే సైకాలజిస్టు ఏమి చేస్తారో నాకు అర్థం కావడం లేదు. ఈ దశలో మా అమ్మాయికి ధైర్యం రావాలంటే ఏమి చేయాలో సూచించండి. - ఒక సోదరి, రాయచోటి

**జవాబు:** అమ్మా మీ అమ్మాయి లక్ష్యం మంచిదే. మీ ప్రోత్సాహం కూడ మంచిదే. మీరే కాదు ప్రతి తల్లి, తండ్రి కూడ తమ పిల్లలను బాగా చదివించి గొప్పవారిని చేయాలని కలలు కంటారు. అయితే పిల్లలు శక్తి సామర్థ్యాలు, తెలివితేటలను సరిగా అంచనా వేయడంలో కొందరు విఫలమవుతుంటారు. సమాజాన్ని, తెలిసిన వారిని చూసి ఏలాని, చదువు లేదా వృత్తి, ఉద్యోగాలు గొప్పవనుకుంటారు. వాటిని పిల్లలపై రుద్దడానికి ప్రయత్నిస్తారు. పిల్లలు కూడా తమ స్థాయి తెలుసు కోకుండా లక్ష్యాలు నిర్దేశించుకుంటారు. ఇక కాలేజీలు, చదువు చెప్పే లెక్చరర్లు, టీచర్లు కొందరు గుడ్డిగా పాఠాలు చెప్పడానికి పరిమితం అవుతున్నారు. పాఠాలను అర్థమయ్యేలా చెప్పడం కంటే బట్టీ పట్టించడానికే ఎక్కువ శ్రమ పడుతుంటారు. దీనివల్ల చదువులో మూల సూత్రాలు అర్థం కాక చదివిన పాఠాలను అర్థం చేసుకోలేక పలువురు విద్యార్థులు ఇబ్బంది పడుతుంటారు. కొంతమందికి బట్టీపట్టడం సులభంగా ఉంటుంది. అయితే అలాంటి వారు కూడ ఉన్నత చదువులు చదివేటప్పుడు ఇబ్బందులు పడు తుంటారు. అయితే కొందరు మాత్రం తమ లోపాలను గుర్తించి, మూల సూత్రాలను తిరిగి నేర్చుకుని చదువులో రాణిస్తుంటారు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమెలో ఉన్నత మైన లక్ష్యం ఉంది. అయితే ఆమెకు పాఠాలు సరిగా అర్థం కావడం లేదని తెలుస్తున్నది. దీనివల్ల ఆమెలో విసుగు, భయం, ఆందోళన, ఒత్తిడి పెరిగి పోతున్నది. ఒత్తిడివల్ల ఆకలి మందగించడం, నిద్రపట్టక పోవడం, ఏడవడం జరుగుతున్నది. అలాగే ఆమె దేవుళ్ళను చూసి గొనగడాన్ని బట్టి చూస్తే ఆమెలో అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ కూడ ఉన్నట్టు భావించాలి. కాబట్టి ముందు ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. అదే సమాయంలో మంచి లెక్చరర్ల ద్వారా చదువులో సమస్యలను తొలగించండి. చదువులో మెళుకువలను నేర్పించండి. దీంతో పాటు రోజు కొద్దిసేపు శారీరక వ్యాయామాలు చేయించడం మంచిది. సమతుల ఆహారం, సరిపడ నిద్ర, ఒత్తిళ్ళ నిర్వహణ కూడ అవసరమని గుర్తించండి. పాఠాలు అర్థమైతే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని గుర్తించండి. తరువాత లక్ష్యసాధన సులవు అవుతుంది. ❑



# కాకా పురాణిక్

**ఆధ్యాత్మికం**



**సాయిబాబా** షిరిడీ గ్రామాన్ని విడిచి (దగ్గరనున్న ఒకటి, రెండు గ్రామాలకుతప్ప) ఎక్కడకూ పోయినట్లు దాఖలాలులేవు. కానీ, ఇతర ప్రదేశాలలో జరిగే సంగతులు ఆయనకు తెలుసును. ఇతర సద్గురువులను గూర్చి కూడా తెలుసు. తెలియచేయటమేకాదు, భౌతిక రూపాలు మాత్రమే వేరు అని సాయి తెలియచేస్తారు. ధోపేశ్వర్‌లో కాక పురాణిక్ అనే మహనీయుడు ఉండేవాడు. డాక్టర్ పండిత్ ఆయన భక్తుడు. పండిత్ ఒకసారి షిరిడీకి వచ్చి సాయి బాబాకు త్రిపుంఢ్ర రేఖలు దిద్ది, కంఠానికి చందనం పూసాడు. సాయికి అంతకు ముందు ఎప్పుడూ అలా చేయలేదు. అలా చేయనివ్వటానికి కారణాన్ని దాదా కేల్కర్ అడగగా 'నేను (పండిత్) బ్రాహ్మణుడను, బాబా ముసల్మాన్ కదా ఎలా పూజించటం అని సంకోచించకుండా, తన గురవైన కాక (పురాణిక్)గా భావించి పూజించాడు. అని సాయి చెప్పాడు. హరి వినాయక్ సాఠే పూనాలో ఉన్నత ప్రభుత్వోద్యోగిగా ఉన్నాడు. ఆ సమయంలో కాకా పురాణిక్ పూనాకు వచ్చి, దేవ్ అనే భక్తుని ఇంట్లో ఉన్నాడు. సాఠే, కాకా పురాణిక్‌ను తన గృహానికి విచ్చేయమని కోరాడు. తీరుబడి లేనందువల్ల రాలేనని సున్నితంగా చెప్పారు కాక పురాణిక్. సాఠే ఆఫీసుకు వెళ్ళాడు. వెంటనే కబురు వచ్చింది కాకా పురాణిక్ నుండి సాఠేకు. ఆ కబురు విన్న వెంటనే కాకా పురాణిక్ తన గృహానికి వచ్చేందుకు రవాణా సౌకర్యాన్ని కలుగచేశాడు. సాఠే గృహానికి చేరాడు. కాకా పురాణిక్ కేడా వేంచేశారు. సాఠే ముక్కుసూటి మనిషి, అందరితోను సూటిగా మాట్లాడతాడు. 'హమహారాజ్, ఉదయం అడిగితే నేను రాలేనని చెప్పారు గదా! ఇంతలో మనసు మార్చుకుని వచ్చారు. కారణం ఏమిటి? అడిగాడు సాఠే కాకా పురాణిక్‌ను. సాఠే ఇంట్లో తగిలించి ఉన్న సాయిబాబా ఫొటోను చూపిస్తూ, కాకా పురాణిక్ 'నేను మీ ఇంటికి వచ్చి, నిన్ను చూసేదాక, మీరు (సాయిబాబా) నన్ను నిలువనీయలేదు' అన్నారు. కాక పురాణిక్ మాఘ శుద్ధ త్రయోదశినాడు (ఫిబ్రవరి చివరిలో) శరీరాన్ని విడిచారు. ఆ సద్గురువులను స్మరించి, తరించెదము గాక!

- యం.పి.సాయినాథ్

# సిరీస్ కోసం రెండు జట్లు

# అమీ తుమీ



## నేడు అమ్మదాబాద్‌లో బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్ట్

**అమ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టుకు భారత్ సిద్ధం అవుతోంది. ఆసీస్ కూడా సిరీస్‌ను సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సిరీస్‌ను కైవసంచేసుకోవాలంటే టీమిండియా విధిగా గెలవాలి లేదా డ్రాగా ముగియాలి. అదేసమయంలో ఆస్ట్రేలియాకు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి. ఇక ఈ మ్యాచ్ అమ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఈమ్యాచ్‌కోసం భారత్ రెండు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. బ్యాట్‌తో విఫలం అవుతున్న వికెట్ కీపర్ శ్రీకర్‌భరత్, శ్రేయస్ అయ్యర్‌లను పక్కటనపెట్టి వారిస్థానాల్లో సూర్యకుమార్‌యాదవ్ ఇషాన్‌కిషన్‌లను తుదిజట్టులోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. ఇక పిచ్‌లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలిమూడు టెస్టులు స్పిన్‌ట్రాక్‌పై జరగ్గా నాలుగో టెస్టుకోసం ఆల్‌రౌండ్ వికెట్‌ను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. తొలిరెండురోజులపాటు బౌన్స్ ఉండటంతో చివరిరెండురోజులు స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్‌ను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. ఇక ఈమ్యాచ్‌కోసం రెండు పిచ్‌లను సిద్ధంచేసారు. పేస్‌ట్రాక్‌ను రెడీచేస్తేమాత్రం భారత్‌ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగుతుంది. ఆసందర్భంగా శ్రేయస్ అయ్యర్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే భారత్ విధిగా చివరి టెస్టులో గెలిచి తీరాలి. డ్రాచేసుకున్నా ఓడినా భారత్ ఫైనల్‌కు చేరే అంశం.

న్యూజిలాండ్, శ్రీలంక జట్లమధ్య జరిగే సిరీస్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. మూడో టెస్టులో నెగ్గిన ఆసీస్ ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తుదిపోరుకు అర్హత సాధించింది. నాలుగో టెస్టులోభారత్ ఒకవేళ ఓడితే అప్పుడు కివీస్‌చేతిలో శ్రీలంక టెస్టుసిరీస్‌ను ఓడాలిస ఉంటుంది. ఇక టీమిండియా తుదిజట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పూజారా, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, ఉమేశ్‌యాదవ్,సిరాజ్‌లున్నారు.

# సిరీస్ డ్రాగా ముగిసినా మేం బేఫికర్

## ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్




**మోతేరా:** భారత గడ్డపై జరుగుతున్న నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని డ్రాచేసుకున్నా చాలని ఆస్ట్రేలియా టీమ్ తాత్కాలిక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పేర్కొన్నాడు. గురువారంనుంచి గుజరాత్‌లోని మోతేరా స్టేడియంలో నాలుగోటెస్టు ప్రారంభం నేపథ్యంలోస్టీవ్‌స్మిత్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. తొలిరెండు టెస్టుల్లోభారత్, మూడో టెస్టులో ఆసీస్ విజయం సాధించాయి. ప్రస్తుతం 1:2తో సిరీస్‌లో వెనకబడిన ఆసీస్‌టీమ్ చివరిటెస్టులో గెలిస్తేనే సిరీస్ డ్రా అవుతుంది. తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆసీస్ కెప్టెన్ కమిన్స్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీనితోనాలుగోటెస్టులోను కెప్టెన్‌గా టీమ్‌ను స్మిత్‌నడిపిస్తున్నాడు. భారత్‌గడ్డపై టీమిండియాతో రెండు టెస్టుల్లో గెలవడం ఏ జట్టుకైనా చాలా పెద్దరికార్డు అని, కానీ సిరీస్ ప్రారంభంలో మేం గెలిచే అవకాశాలు సృష్టించుకోలేకపోయామన్నారు. వాస్తవానికి ఆసీస్‌కంటే భారత్‌కే ఇపుడు చివరిటెస్టులో గెలుపు అవసరమని, సిరీస్‌లో 2:1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా ఆహ్మదాబాద్ టెస్టులో గెలిస్తే ఐసిసి వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్‌ని ఖరారుచేసుకుంటుంది. ఒకవేళ ఓడితేమాత్రం న్యూజిలాండ్, శ్రీలంక మధ్యజరిగే రెండు టెస్టుల సిరీస్‌పలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసీస్‌జట్టు ఫైనల్ బెర్తును ఖరారుచేసుకుంది. అందువల్లనే చివరిటెస్టులో ఆసీస్ చెలరేగిపోయే అవకాశం కూడా లేకపోలేదు.

# పీలే ఆస్తుల్లో 70% పిల్లలకే!






**బ్రాసిలియా:** బ్రెజిల్ లెజండరీ ఫుట్‌బాల్ ఆటగాడు పీలే గత ఏడాది డిసెంబరులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తాజాగా పీలేకు సంబంధించిన ఆస్తుల పంపకాలు లాయర్ల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు. పీలే కోరికమేరకు వీలునామాలో ఆస్తిలో 30శాతం ఆతని భార్యకు చెందితే మిగిలిన 70శాతం వాటా ఆయన పిల్లలకు పంచాడని తేలింది. పీలే మొత్తం మూడు వివాహాలుచేసుకోగా ఇద్దరితో విడిపోయాడు. చివరిగా 2010నుంచి మార్సియా సిబెలే హోకితో సంబంధం కొనసాగించాడు.

2016లో ఆమెను పెళ్లిచేసుకున్నాడు. పీలే తుదిశ్వాసవరకూ మార్సియా ఆతని పక్కనే ఉండి సపర్యలుచేసింది. అందుకు మరణానంతరం తన ఆస్తిలో 30శాతం వాటా ఇవ్వాలని వీలునామారాసాడు. పీలే చివరిరోజుల్లో గడిపిన గౌరోజాలోని మాన్షన్ హౌస్ విల్లా మార్సియాకు వెళ్లింది. సావోపోలోలోని రిసార్టుకూడా ఆమెకే దక్కుతుంది. మిగిలిన 70శాతం ఆస్తులు పీలే పిల్లలు పంచుకుంటున్నారు. పీలేకు ఏడుగురు పిల్లలు ఉన్నారు. ప్రపంచానికి పరియంలేని మరో కుమార్తెకూడా వీరితో సమానంగా ఆస్తిని పంచుకుంటున్నది. 70శాతం ఆస్తులను ఎనిమిది మంది సమానంగా పంచుకోవాలని రాసాడు. ఆప్రకారమే ఆస్తుల పంపకాలు జరుగుతాయని లాయర్లు తెలిపారు.

# బుమ్రాకు న్యూజిలాండ్‌లో సర్జరీ పూర్తి



**న్యూఢిల్లీ:** టీమిండియా అగ్ర శ్రేణి ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు న్యూజిలాండ్ లోశస్త్రచికిత్స పూర్తి అయింది. 2019 నుంచి వెన్నుగాయంతో బాధపడుతున్న బుమ్రా గడచిన ఆరునెలలుగా క్రికెట్‌కి దూరంగా ఉంటున్నా డు. దాంతో వెన్నుగాయం సమస్య పూర్తిగా తొలగిపోవాలంటే సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించడంతో ఇటీవల న్యూజిలాండ్‌కువెళ్లిన బుమ్రా సర్జరీ చేయించుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్టుప్లేయర్ కావడంతో ఈస ర్జరీ ఖర్చుమొత్తం బిసిసిఐ భరిస్తోంది. న్యూజి లాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కౌటె న్ పర్యవేక్షణలో బుమ్రాకి సర్జరీ విజయవం తంగాపూర్తి అయినట్లు బిసిసిఐ ప్రకటించిం ది. బుమ్రా కనీసం ఒక ఆరునెలలు క్రికెట్‌కి దూరంగా ఉండాలి. మార్చి 31నుంచి ప్రారం బం అయ్యే ఐపిఎల్ 2023తోపాటు పాక్‌గ డ్డపై జరగాల్సి ఉన్న ఆసియాకప్ 2023కి కూడా బుమ్రా దూరంఅవడం ఖాయమని తెలుస్తోంది.భారత్ వేదికగా ఈఏడాది అక్టోబరునవంబరులో వన్డేప్ర పంచకప్ జరగనుంది. ఈ టోర్నీ టూమ్‌కి బుమ్రా ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉంది. బిసిసిఐ టార్గెట్‌కూడా బుమ్రాని వరల్డ్‌కప్‌టైమ్‌కి ఫిట్‌గా ఉంచాలని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆసియా కప్ 2022, టి20 వరల్డ్‌కప్2022లో బుమ్రా లేకపోవడంతో భారత్ జట్టు బౌలింగ్‌లో బలహీనంగా కనిపించింది.



# నేనుకూడా ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు వెళతా!

## బాలీవుడ్‌నటి సైయామి ఖైర్

**ముంబయి:** మహిళా క్రికెట్ ఫీవర్ ప్రతి ఒక్కరికీ పాకింది. తొలిసారిగా బిసిసిఐ ఆధ్వర్యంలో మహిళల ప్రీమియర్‌లీగ్ జరుగుతుంఓది. కొత్తతరం చిన్నారులు క్రికెట్‌ను కెరీర్‌గా మలుచుకోడానికి ఈ లీగ్ అక్కరకొస్తుందని క్రీడా విశ్లేషకులు చెపుతున్నారు. సంపాదనతోపాటు క్రేజ్‌ను కూడా దక్కించుకున్నారు. తాజాగా ఒక బాలివుడ్ క్వీన్ కూడా వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కు వెళతానని వెల్లడించింది. అంతేకాకుండా తానుప్రాక్టీస్‌చేస్తున్న విడియోను తన సోషల్‌మీడియా ఖాతాలో షేర్‌చేసింది. బాలివుడ్‌నటి సైయామి ఖేర్ తెలుగులో సాయిధరమ్‌తేజ్ తొలిసినిమా రేయ్ హీరోయిన్. నాగార్జునతో వైల్డ్‌డాగ్‌చిత్రంలోనూ నటించింది. హిందీ మరాఠి భాషల్లోను సినిమాలుచేసింది. తాజాగా తన స్నేహితులతోకలిసి క్రికెట్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియోను సోషల్‌మీడియాలో పోష్టుచేసింది. ఇపుడు 11 మందిని జట్టుగా కట్టి ఆడుతున్నానని, మహిళల ప్రీమియర్‌లీగ్‌చూడటం ఆనందంగా ఉంది. నా చిన్ననాటికలను నిజంచేసుకోడానికి ఎలాంటి షూటింగ్‌లు లేకపోతే వచ్చే ఏడాది వుమన్‌ప్రీమియర్‌లీగ్ సెలక్షన్‌కోసం వెళ్తానని ప్రకటించింది

# పదోన్నతుల్లో గూగుల్ సెన్సేషన్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉద్యోగుల విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగు వేస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా యుఎస్ టెక్ దిగ్గజం గూగుల్ ఇటీవలి కాలంలో అనేకమంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా ప్రమోషన్ల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ యేడాది తక్కువ మందిని సీనియర్ స్థానాలకు ప్రమోట్ చేయనున్నట్లు ఇప్పటికే ఉద్యోగులకు వెల్లడించినట్లు సమాచారం. ప్రమోషన్ ప్రక్రియ మేనేజర్ నేతృత్వంలో ఉండనుంది. గత సంవత్సరం ప్రక్రియకు సమానం ఉంటుంది. నియామకాలు నెమ్మదిగా ఉన్నందున ఎల్6, అంతకంటే ఎక్కువ స్థాయిలో తక్కువ ప్రమోషన్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. గూగుల్ తీసుకొచ్చిన కొత్త పనితీరు సమీక్ష వ్యవస్థ గ్రేడ్‌ని అమలు చేస్తున్నందున ఈ పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ వృద్ధికి అనుగుణంలో సీనియర్, నాయకత్వ పాత్రల్లో సరిపడా సంఖ్యలో గూగుల్లను ఉండేలా చూడడమే కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇ-మెయిల్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం. కంపెనీలో మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయిలో ఉద్యోగుల పనితీరు, ఉత్పత్తులను సమర్థవంతంగా తీసుకురాగల సామర్థ్యం గురించి ఆందోళనల నేపథ్యంలో ప్రమోషన్ల విధానంలో మార్పులకు కంపెనీ దిగిందని తెలుస్తోంది. అయితే కంపెనీ గత యేడాది దీనికి సంబంధించి ఒక అంతర్గత సర్వేను కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పదోన్నతి పొందాలనుకునే టెక్నికల్ ఉద్యోగుల 6-8 మధ్య తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవచ్చని గూగుల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొంది. ఆర్థిక సంక్షోభం కారణంగా టెక్ దిగ్గజం భారీగా ఆదాయ కోతలను ఎదుర్కొంది. ఈ క్రమంలో జనవరిలో ప్రపంచవ్యాప్తంగా 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. అయితే తొలగించిన ఉద్యోగులకు స్థానిక చట్టాలకు అనుగుణంగా పరిహారాలను అందిస్తున్నట్లు అప్పట్లో వెల్లడించారు.




# వాణిజ్యం

# ఫెడ్ రిజర్వ్ హెచ్చరికలతో మార్కెట్లకు బ్రేక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆర్థిక అస్థిరతలకు కారణమైన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ చేస్తున్న చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఇకపై వడ్డీరేటు కూడా వేగంగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా ఫెడ్ ఛైర్మన్ రేట్ల పుంపు గురించి సంచలన ప్రకటన చేయడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. సెంట్రల్ బ్యాంకు పాలసీ రూపకర్తలు ఊహించిన దానికంటే వడ్డీరేట్ల పెంపు ఎక్కువగా ఉండే అవకాశంఉందని ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ఈ ప్రకటనతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్పకూలాయి. దీనికి తోడు డాలర్ భారీగా బలపడింది.



తాజా ఎకనమిక్ డేటా ప్రకారం రానున్న కాలంలో వడ్డీరేట్ల పెంపు గతంలో ఊహించినదాని కంటే ఎక్కువగా ఉండనుందని పావెల్ హెచ్చరించారు. ఎకనమిక్ డేటా వేగవంతమైన పాలసీ టైటనింగ్ అవసరమని సూచించినట్లయితే, దానికి అనుగునంగా రెట్ల పెంపు వేగాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పావెల్ తెలిపారు. గత డిసెంబరులో ఫెడ్ అధికారులు టర్మినల్ రేటును 5.1శాతంగా నిర్ణయించారు. అయితే తాజాగా పావెల్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఇది రానున్న రోజుల్లో 5.5శాతం-575శాతం మధ్యకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే అంతిమంగా రేట్లు ఎంత వరకు పెరుగుతాయనే విషయాన్ని మాత్రం పావెల్ ప్రకటించలేదు. ద్రవ్యోల్బణం విషయంలో అమెరికా సెంట్రల్ బ్యాంకు తీసుకునే నిర్ణయాలను భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల సెంట్రల్ బ్యాంకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటాయి. అయితే ఈసారి పావెల్ ప్రకటన చూస్తుంటే రేట్ల పెంపు 50 బేసిస్ పాయింట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది.

## ఈవీలు పెరుగుతున్న కొద్దీ చైనాపై ఆధారపడాల్సిందే: జిటిఆర్ఐ

**న్యూఢిల్లీ, మార్చి 8:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ మద్దతుతో పాటు ప్రజలు కూడా పర్యావరణహితమైన వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెరుగుతున్నా కొద్దీ చైనాపై ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుందని ప్రముఖ ఎకనామిక్ థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. ముఖనంయగా భారత్ ముడి సరుకులతో పాటు బ్యాటరీ, మినరల్స్ ప్రాసెసింగ్ కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని జిటిఆర్ఐ నివేదిక తెలిపింది. అంతేకాకుండా ఈవీల వల్ల బ్యాటరీ తయారీ, వినియోగం, రీసైక్లింగ్ పెరగడంతో కాలుష్యం కూడా అధికంగా పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఉత్పత్తి అవుతున్న లిథియంలో 60శాతం చైనాలోనే ప్రాసెస్ అవుతోంది. ఇదికాకుండా 65శాతం కోబాల్ట్, 93శాతం మాంగనీస్‌లను ఆ దేశం ప్రాసెస్ చేస్తోంది. లిథియం అయాన్ సేల్స్‌లో వాడే కేథోడ్, యానోడ్స్‌ను చైనాకు చెందిన కంపెనీలు తయారు చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా ఈవీల ఉత్పత్తి ఊపందుకుంటే ముడి సరుకుల కోసం చైనాపై ఆధారపడాల్సి ఉంటుందని నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో ఈవీల వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై ప్రభావం ఉంటుందని, దిగుమతులు, విద్యుత్ వినియోగం పెరగడం, ప్రభుత్వ రవాణా నెమ్మదించడం, లిథియం లభ్యత వంటి అంశాల్లో సవాళ్లను పరిష్కరించే చర్యలు ఉండాలని జిటిఆర్ఐ సహ-వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. ముఖ్యంగా ఈవీల్లో వాడే లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్ వంటి ఖనిజాల వాడకం వల్ల వాటి వెలికితీత, ప్రాసెస్, రవాణా, నీటి కాలుష్యం వంటి అంశాలను మరువకూడదని అజయ్ పేర్కొన్నారు.



## మార్కెట్ వాటాలో మారుతి వెనుకంజ!

**చెన్నై, మార్చి 8:** ఈ యేడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి రిటైల్ వాహన అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి నమోదైన విషయం విదితమే. అందులో ప్రధాన వాహన తయారీ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుండాయ్‌లు మార్కెట్ వాటా కోల్పోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) ప్రకటనలో తెలిపింది. టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా కంపెనీలు తమ వాటాను పెంచుకు న్నాయి. తాజా ఫాడా రిటైల్ డేటా ప్రకారం గత నెల మారుతి సుజుకి మార్కెట్ వాటా 42.36 శాతం నుంచి 41.40 శాతానికి, హుండాయ్ వాటా 14.95 శాతం నుంచి 13.62 శాతానికి తగ్గాయి. ఇదే సమయంలో టాటా మోటార్స్ తన వాటాను 13.16శాతం నుంచి 13.57శాతానికి, మహీంద్రా గతేడాది 7.06శాతం నుంచి ఏకంగా 10.22 శాతంతో రెండంకెల వృద్ధిని, కియా ఇండియా 5.27 శాతం నుంచి 6.81శాతానికి మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. వీటితో పాటు టయోటా కిర్లోస్కర్ మోటార్, స్కోడా ఆటో కూడా తమ వాటాలో గణనీయంగా వృద్ధిని పాధించాయి. హోండా, ఎంజీ మోటార్స్, నిస్సాన్, రెనాల్ట్ కంపెనీల వాటా తగ్గిందని ఫాడా పేర్కొంది.

## హాట్‌స్టార్‌లో హెచ్‌బిఒ కంటెంట్ క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 8:** ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫాం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యూజర్లకు బ్యాడ్ న్యూస్. ఇప్పటికే ఐపిఎల్ ప్రసారాలు దూరం కాగా, ఇప్పుడు హాలీవుడ్ సినిమాలు అందించే హెచ్‌బిఒ కంటెంట్ కూడా కనుమరుగు కానుంది. మార్చి 31 నుంచి ఈ ప్రసారాలు నిలిచిపోనున్నాయి. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ విషయాన్ని ధృవీకరించింది. హెచ్‌బిఒ కంటెంట్ ఇక హాట్‌స్టార్‌లో ఉండబోదని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇప్పటికే 10 భాషల్లో లక్ష గంటలకుపైగా అందుబాటులో ఉన్న టివిషోలు, సినిమాలు, ప్రధాన స్పోర్ట్స్ ఈవెంట్లను ఆనందించొచ్చని ట్వీట్‌లో పేర్కొంది. హెచ్‌బిఏ ఒరిజినల్ షోలను డిస్నీస్టార్ 2016 నుంచి ప్రసారం చేస్తోంది. ఇందుకోసం హెచ్‌బిఒతో 2015 డిసెంబర్‌లో ఒప్పందం చేసుకుంది. హాట్‌స్టార్ కాస్త 2020లో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌గా మారిన తర్వాత కూడా ఈ ఒప్పందం కొనసాగింది. ముఖ్యంగా హెచ్‌బిఒలో ప్రసారం అయ్యే గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు భారత్‌లో చాలా మందే అభిమానులు ఉన్నారు. అమెరికాలో ప్రసారం అయ్యే రోజే హాట్‌స్టార్‌లనూ అందుబాటులోకి వచ్చేది. వీటితో పాటు హెచ్‌బిఒలో అందుబాటులో ఉండే హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లను వీక్షించేవారు. ఇకపై హాట్‌స్టార్‌లో ఆ కంటెంట్ లభించదు.

## చివరి నిమిషంలో స్టాక్ సూచీలకు లాభాలు

**ముంబై, మార్చి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, చివరి నిమిషంలో లాభాల్లోకి మళ్లాయి. వడ్డీరేట్ల పెంపుపై ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మన సూచీలు మాత్రం సానుకూలంగా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 59,916.10 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 123.63 పాయింట్లు పెరిగి 60,348.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్లు లాభపడి 17,754.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెండేళ్ల తర్జనభర్జనల తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్లయిన కపిల్ వాద్వాన్, ధీరజ్ వాద్వాన్‌లను ఐడిబిఐ బ్యాంకు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. బుధవారం ఐడిబిఐ బ్యాంకు షేరు 0.51 శాతం నష్టపోయి రూ.48.95 వద్ద ముగిసింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వరుసగా ఆరో రోజూరాణించాయి. రుణాల ముందస్తు చెల్లింపు, జీక్యూజీ పార్ట్‌నర్స్ మరిన్ని వాటాలను కొనుగోలు చేయనుందన్న సమాచారం నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి.




## ఎయిర్ ఇండియాలోనే మహిళా పైలట్లు ఎక్కువ

**న్యూఢిల్లీ, మార్చి 8:** టాటా గ్రూప్ యాజమాన్యంలోని విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తన 1,825 మంది పైలట్లలో 15శాతం మంది మహిళా పైలట్లు ఉన్నారని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లను కలిగిన ఏకైక విమానయాన సంస్థగా తాము అవతరించామని తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థలోని ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని 90 కంటే ఎక్కువ విమానాలను మొతనంత మహిళలతోనే షెడ్యూల్ చేశామని, ఈ విమానాలను దేశీయ, అంతర్జాతీయ రూట్లలో నడుపుతున్నట్లు సంస్థ పేర్కొంది. పూర్తిగా మహిళలలో నడుస్తున్న ఈ 90కిపైగా విమానాల్లో ఎయిర్ ఇండియా నుంచి 40, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గల్ఫ్ రూట్లో 10 అంతర్జాతీయ ఫ్లైట్లు, ఎయిర్ ఏసియా ఇండియాలోని 40కిపైగా విమానాలు దేశీయంగా ప్రయాణిస్తున్నాయి. అంతేకాకుండా ఎయిర్ ఇండియాలోనే మొత్తం సిబ్బందిలో 40 శాతానికిపైగా మహిళలు ఉన్నారని, 1825 మంది పైలట్లలో 275 మంది అంటే 15శాతం మహిళా పైలట్లతో ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు దేశంలో ఉన్నారని ఎయిర్ ఇండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాలలోని మొత్తం సిబ్బందిలో మూడింట ఒక వంతు మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.